75 రోజుల విరామం తర్వాత పాపికొండల బోటింగ్.. భారీగా పర్యాటకుల తాకిడి




www.trinetnews.com

# తెలంగాణ ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి 01 సంచిక 72 ఎడిటర్ :వెంకటేశ్వర్లు రాపోలు బుధవారం అక్టోబర్ 14, 2026 పేజీలు:12 వెల.10/-

## ఉపాధి హామీ ఉద్యోగులకు రేవంత్ సర్కార్ శుభవార్త..

### గ్రాట్యుటీ మంజూరు, రూ.10 లక్షల లబ్ధి

- 3,800 మంది ఉద్యోగులకు లబ్ధి
- కనీసం రూ.4 లక్షల గ్రాట్యుటీ
- పదేళ్ల సర్వీసుకు రూ.10 లక్షల వరకు అవకాశం
- రెండేళ్ల కాదు.. రెండు దశాబ్దాల పోరాటానికి ఫలితం
- మంత్రి సీతక్క చొరవతో సమస్య పరిష్కారం




తెలంగాణలో ఉపాధి హామీ ఉద్యోగులకు గ్రాట్యుటీ ప్రయోజనం కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. దాదాపు 2 దశాబ్దాలుగా ఉద్యోగులు చేస్తున్న ప్రయత్నాలకు ఈ నిర్ణయం ఫలితాన్నిచ్చింది. అర్హులైన వారికి సర్వీసు నిబంధనలను బట్టి సుమారు రూ.10 లక్షల వరకు ప్రయోజనం లభించే అవకాశం ఉంది. మంత్రి సీతక్క చొరవతో సమస్య పరిష్కారమైందని ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

తెలంగాణలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫిక్స్‌డ్ టెన్యూర్ ఎంప్లాయిస్ (ఎఫ్‌టీఈ)కు రేవంత్ రెడ్డి ప్రభుత్వం శుభవార్త అందించింది. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న గ్రాట్యుటీ సమస్యకు పరిష్కారం చూపింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో సుమారు 3,800 మంది ఉద్యోగులకు ఈ ప్రయోజనం కలగనుంది. దీనికి సంబంధించి ప్రభుత్వం తాజాగా జీవో జారీ చేసింది. దసరా పండుగకు ముందు తీసుకున్న ఈ నిర్ణయం ఉద్యోగుల్లో ఆనందాన్ని నింపింది. దీర్ఘకాలంగా సేవలందించిన సిబ్బందికి పదవీ విరమణ సమయంలో ఆర్థిక భరోసా కల్పించడంలో ఇది కీలక ముందడుగుగా నిలవనుంది.

దాదాపు రెండు దశాబ్దాలుగా ఎఫ్‌టీఈ ఉద్యోగులు గ్రాట్యుటీ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. మంత్రి సీతక్క చొరవతో ఈ సమస్య పరిష్కార దిశగా అడుగులు పడటంపై ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు సంబంధిత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అర్హులైన ఎఫ్‌టీఈ ఉద్యోగులకు పదవీ విరమణ సమయంలో కనీసం రూ.4 లక్షల గ్రాట్యుటీ ప్రయోజనం లభించనుంది. 10 ఏళ్ల సర్వీసు పూర్తి చేసిన ఉద్యోగులకు సుమారు రూ.10 లక్షల వరకు ప్రయోజనం అందే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి.

అయితే.. ఉద్యోగికి అందే గ్రాట్యుటీ మొత్తం వారి సర్వీసు కాలం, వర్తించే నిబంధనలు, ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లోని అర్హత ప్రమాణాలపై ఆధారపడి ఉంటుంది. అందువల్ల ప్రతి ఉద్యోగికీ ఒకే మొత్తంలో గ్రాట్యుటీ వస్తుందని భావించకూడదు. కచ్చితమైన మొత్తాలు, చెల్లింపు విధానం, అర్హతలకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారిక జీవోలో స్పష్టం కానున్నాయి. ఉపాధి హామీ పథకం అమలులో క్షేత్రస్థాయిలో పనిచేసే ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పథకం అమలు, ఉపాధి పనుల నిర్వహణ, సంబంధిత పరిపాలనా

## సింగరేణి కార్మికులకు 34% బోనస్



హైదరాబాద్:
సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం బోనస్ ప్రకటించింది. గతేడాది మాదిరిగానే 34 శాతం బోనస్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఒక్కో సింగరేణి ఉద్యోగికి రూ.1,53,912 వస్తుందని వివరించారు. ఒప్పంద కార్మికులకు ఒక్కొక్కరికి రూ.5,500 చొప్పున ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. సింగరేణికి రూ.1,754 కోట్ల మేర లాభాలు వచ్చినట్లు వెల్లడించారు.

- ఒక్కో ఉద్యోగికి రూ.1,53,912 బోనస్
- ఒప్పంద కార్మికులకు రూ.5,500
- రూ.1,754 కోట్ల లాభాలు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటన




### స్టార్‌లింక్‌కు అనుమతులు నిలిపేయండి: కేంద్రానికి RSS అనుబంధ సంస్థ విజ్ఞప్తి

దిల్లీ:
దేశంలో స్టార్‌లింక్ బ్రాడ్‌బ్యాండ్ సేవలను ప్రారంభించేందుకు అవసరమైన అనుమతులను నిలిపివేయాలని ఆరెస్సెస్ అనుబంధ సంస్థ స్వదేశీ జాగరణ్ మంచ్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. అనుమతుల జాప్యం విషయంలో భారత ప్రభుత్వంపై, వ్యాపారులపై స్టార్‌లింక్ అధిపతి ఎలాన్ మస్క్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించింది.

## ప్రజాస్వామ్య పునరుద్ధరణకు ఐక్య పోరు: రాహుల్

- ప్రజాస్వామ్యం కోసం ఐక్య పోరాటం
- ఓట్ల చోరీకి పాల్పడిన వారిని వదిలిపెట్టం
- విజయం సాధించే వరకు ప్రజా పోరాటం
- రాజ్యాంగాన్ని దెబ్బతీస్తే తప్పించుకోలేరు
- విపక్షాలు, పౌర సంఘాలన్నీ ఏకతాటిపైకి: రాహుల్



దేశంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణకు ఐక్యంగా పోరాడతామని విపక్ష 'ఇండియా' కూటమి, పౌరసంఘాలు ప్రతిజ్ఞ చేశాయి. ఈ విషయంలో రాజకీయ, ప్రజా ప్రతిఘటన కొనసాగుతుందని.. కచ్చితంగా విజయం సాధిస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ధీమా వ్యక్తం చేశారు. దిల్లీలోని తన నివాసంలో 'ఇండియా' కూటమి నేతలు, విద్యార్థి, పౌర సంఘాల సభ్యులతో సమావేశమైన రాహుల్..




## ఇది ముమ్మాటికీ ప్రభుత్వం తెచ్చిన కరువే.. హరీష్ రావు

- రైతులను ఆదుకోకుంటే పోరాటం ఉధృతం
- కృష్ణా జలాలపై రేవంత్ విఫలం
- పీఎంయూ టెండర్లు రద్దు చేయాలి
- స్థానిక వ్యాపారులకే సరఫరా బాధ్యతలు
- బ్లాక్‌లిస్ట్ సంస్థకు టెండర్లపై విమర్శలు

## ఈసీ, సీజేఐ కాంగ్రెస్‌ను గెలిపించాలా?

- రాహుల్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారు
- రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేసేలా కాంగ్రెస్ తీరు
- సీజేఐని బెదిరిస్తున్నారంటూ విమర్శలు
- భారత్ సోనియా కుటుంబ ప్రైవేట్ ఆస్తి కాదు: కిషన్‌రెడ్డి




## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో భారీగా హైడ్రోపోనిక్ గంజాయి స్వాధీనం

హైదరాబాద్:
శంషాబాద్ ఎయిర్‌పోర్టులో భారీగా హైడ్రోపోనిక్ గంజాయిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకాక్ నుంచి వచ్చిన ఓ ప్రయాణికుడి వద్ద గంజాయి ఉన్నట్లు సమాచారం తెలుసుకున్న అధికారులు.. సోదాలు నిర్వహించి మొత్తం 7.750 కిలోల హైగ్రేడ్ గంజాయిని గుర్తించారు. సదరు ప్రయాణికుడు ఎలక్ట్రిక్ గీజర్‌లో 73 ప్యాకెట్లలో గంజాయిని దాచినట్లు అధికారులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.2.71 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా



## 'నాలుగోసారి ఓటమికి సిద్ధంగా ఉండండి'.. రాహుల్‌పై అమిత్‌షా మండిపాటు

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలంటూ ప్రతిపక్షాలు నిరసనలు చేస్తున్న వేళ.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై కేంద్ర మంత్రి అమిత్ షా తీవ్ర విమర్శలు గుప్పించారు. చొరబాటుదారులను ఓటర్లుగా నమోదు చేయించే ఆయన ప్లాన్‌ల గురించి దేశ ప్రజలందరికీ తెలుసన్నారు.










## ఆమ్రపాలి పిటిషన్‌పై తీర్పు రిజర్వ్

- ఆమ్రపాలి పిటిషన్‌పై హైకోర్టు నిర్ణయం
- వాదనలు విన్న ధర్మాసనం.. తీర్పు రిజర్వ్
- తెలంగాణకు బదిలీని సమర్థించిన క్యాట్
- క్యాట్ తీర్పుపై గతంలో హైకోర్టు స్టే

హైదరాబాద్:
ఐఏఎస్ అధికారిణి ఆమ్రపాలి దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది.

## మీ సేవ సర్టిఫికెట్లకు కొత్త సెక్యూరిటీ పేపర్




ప్రభుత్వ ధృవపత్రాలను మరింత భద్రంగా, ఎక్కువ కాలం వినియోగించుకునేలా తెలంగాణ ప్రభుత్వం కొత్త విధానాన్ని అందుబాటులోకి తెచ్చింది. మీ సేవ కేంద్రాల ద్వారా జారీ చేసే సర్టిఫికెట్ల కోసం అత్యాధునిక భద్రతా ప్రమాణాలతో రూపొందించిన ప్రత్యేక పేపర్‌ను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మంగళవారం ప్రజాభవన్‌లో ప్రారంభించారు.

» నకిలీలకు చెక్.. 15 భద్రతా ఫీచర్లు
» చిరగకుండా, నీటితో పాడవకుండా ప్రత్యేక రూపకల్పన
» జనన, మరణ ధ్రువపత్రాలకు అదనపు భద్రత
» లామినేషన్ అవసరం తగ్గే అవకాశం
» కొత్త పేపర్‌ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు

## ఎల్‌నినో దెబ్బ.. రూ.20 వేల కోట్ల పంట నష్టం!

ప్రొఫెసర్

జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం అందించిన నివేదిక ప్రకారం.. ప్రస్తుత వానాకాలం సీజన్‌లో తెలంగాణ రాష్ట్రం అక్షరాలా రూ.20వేల కోట్ల భారీ పంట నష్టాన్ని ఎదుర్కొనే ప్రమాదంలో ఉంది. ముఖ్యంగా ఎల్ నినో ప్రభావం, సరైన సమయంలో వర్షాలు కురవకపోవడం, దీర్ఘకాలిక వర్షాభావ పరిస్థితులు అన్నదాతల కష్టాన్ని కళ్లముందే ఆవిరి చేస్తున్నాయి. రాష్ట్రంలో ప్రధాన పంటలైన వరి, పత్తి సాగు తీవ్రంగా దెబ్బతిన్నట్లు విశ్వవిద్యాలయం తన స్పష్టం చేసింది. సాధారణ స్థాయితో పోలిస్తే ఈ సీజన్‌లో సాగు విస్తీర్ణం ఏకంగా 25 శాతం నుంచి 30 శాతం వరకు పడిపోవడం వ్యవసాయ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టింది. క్యాలిక్యులేటర్లువాడండి

- తెలంగాణలో 17% లోటు వర్షపాతం
- 25--30% తగ్గిన సాగు విస్తీర్ణం
- 67 లక్షల నుంచి 56 లక్షల ఎకరాలకు పడిపోయిన వరి సాగు
- రబీకి సాగునీటి కొరత ముప్పు
- ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని వ్యవసాయ వర్సిటీ సూచన

సాధారణంగా

తెలంగాణ వ్యాప్తంగా వానాకాలం సీజన్‌లో సుమారు కోటి 45 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగవుతుంటాయి.

# ఎల్‌నినో దెబ్బ.. రూ.20 వేల కోట్ల పంట నష్టం!

మొదటి పేజీ తరువాయి
కానీ ఈ ఏడాది వర్షాలు సకాలంలో కురవకపోవడంతో పరిస్థితి తలకిందులైంది. జూన్ 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు రాష్ట్రంలో సాధారణంగా కురవాల్సిన 740.6 మి.మీ వర్షపాతానికి బదులుగా కేవలం 615.5 మి.మీ వర్షపాతం మాత్రమే నమోదైంది. అంటే 17 శాతం లోటు వర్షపాతం నమోదైంది.

ఈ తీవ్ర వర్షాభావ ప్రభావం పంటల ఎదుగుదలకు అత్యంత కీలకమైన దశల్లో పడింది. నేలలో తేమ శాతం అడుగంటడంతో మొక్కలు ఎండిపోయాయి. ఒక్క వరి సాగు విషయానికొస్తే.. రాష్ట్రంలో సాగు విస్తీర్ణం67 లక్షల ఎకరాల నుంచి 56 లక్షల ఎకరాలకు పడిపోయింది. అంటే ఒక్క వరి పంటలోనే సుమారు 11 లక్షల ఎకరాల విస్తీర్ణం తగ్గిపోయింది. మరోవైపు పత్తి పంట కూడా తీవ్రంగా దెబ్బతింది. విత్తనాలు వేశాక తగినంత తడి అందక, వర్షాల ఎక్కువ గ్యాప్ రావటంతో పత్తి మొక్కలు ఎదుగుదల ఆగిపోయి ఎండిపోయాయి.

రబీ సీజన్‌కు ముప్పు..
సాధారణంగా ఎల్‌నినో పరిస్థితులు ఏర్పడిన ప్రతీసారీ కచ్చితంగా కరువు వస్తుందని చెప్పలేమని.. గతంలో 2023లో కూడా ఎల్‌నినో ఉన్నప్పటికీ సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురిశాయని నిపుణులు గుర్తు చేస్తున్నారు. కానీ ఈసారి తెలంగాణలో నమోదైన వర్షపాత లోటు, నెలల వారీగా వర్షాల అసమతుల్యత పంటలకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. రిజర్వాయర్లు, చెరువులు, కుంటల్లో నీటి మట్టాలు క్రమంగా పడిపోతుండటం రాబోయే కాలంలో సాగునీటి కొరతను మరింత తీవ్రతరం చేసే ప్రమాదం ఉందని తెలుస్తోంది.

ఈ పరిస్థితుల ప్రభావం యాసంగి సీజన్ మీద కూడా పడే అవకాశం ఉంది. సాధారణంగా రబీలో కోటి ఎకరాలకు పైగా సాగయ్యే భూమి.. ప్రస్తుత నీటి లభ్యత ఆధారంగా గణనీయంగా తగ్గే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొనేందుకు, రైతులను నష్టాల నుంచి గట్టెక్కించేందుకు విశ్వవిద్యాలయం ప్రభుత్వానికి ప్రభుత్వం కీలక సిఫార్సులు చేసింది. నీటి లభ్యత అనిశ్చితంగా ఉన్న ప్రాంతాలలో రైతులు నీటిని ఎక్కువగా అవసరం అయ్యే వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని సూచించింది.

పెసర, మినుము, శనగ, కంది వంటి పప్పుధాన్యాలు.. పొద్దుతిరుగుడు, నువ్వులు, కుసుమ, వేరుశెనగ వంటి నూనె గింజలు.. జొన్నలు, సజ్జలు వంటి చిరుధాన్యాలను సాగు చేయడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించవచ్చని రైతులకు వెల్లడించింది. అలాగే భూగర్భ జలాలను కాపాడుకోవడానికి, నీటి ఎద్దడిని తట్టుకునే తక్కువ కాల వ్యవధి గల పంటలను ఎంచుకోవడం ద్వారా రైతులు ఆర్థిక నష్టాల నుంచి రక్షణ పొందవచ్చని విశ్వవిద్యాలయం పేర్కొంది.

# మీ సేవ సర్టిఫికెట్లకు కొత్త సెక్యూరిటీ పేపర్

మొదటి పేజీ తరువాయి
ఈ కొత్త పేపర్‌తో సర్టిఫికెట్లు త్వరగా పాడవకుండా కాపాడుకోవడంతో పాటు నకిలీ పత్రాల తయారీని అడ్డుకునేందుకు అవకాశం కలగనుంది.

**●15 భద్రతా ఫీచర్లతో కొత్త పేపర్**
మీ సేవ సర్టిఫికెట్ల కోసం రూపొందించిన కొత్త పేపర్‌లో మొత్తం 15 అత్యాధునిక భద్రతా ఫీచర్లను పొందుపరిచారు. ప్రభుత్వ ధ్రువపత్రాలను నకిలీ చేయడం, అనధికారికంగా కాపీలు తయారు చేయడం వంటి అక్రమాలను నిరోధించడమే లక్ష్యంగా ఈ సాంకేతికతను వినియోగించారు. భద్రతా కారణాలతో ఈ ఫీచర్లకు సంబంధించిన పూర్తి వివరాలను అధికారులు వెల్లడించలేదు.

కొత్త పేపర్ ప్రత్యేకత ఏమిటంటే.. సాధారణ కాగితాల మాదిరిగా సులభంగా చిరిగిపోకపోవడం, నీళ్లు పడినప్పుడు త్వరగా దెబ్బతినకపోవడం. మడతలు పడటం, సాధారణ వినియోగం వల్ల పత్రాలు పాడయ్యే అవకాశాలను కూడా తగ్గించేలా దీనిని రూపొందించారు. దీంతో సర్టిఫికెట్లను ఎక్కువ కాలం భద్రపరచుకోవచ్చు. వాటి రక్షణ కోసం ప్రత్యేకంగా లామినేషన్ చేయించుకోవాల్సిన అవసరం కూడా తగ్గనుంది.

**●జనన, మరణ ధ్రువపత్రాలకు అదనపు భద్రత**
జనన, మరణ ధ్రువపత్రాలతో పాటు విద్యా, ఉద్యోగ, ఇతర అధికారిక అవసరాలకు ఉపయోగించే సర్టిఫికెట్లు ప్రజలకు అత్యంత కీలకమైనవి. కొన్ని ధ్రువపత్రాలను జీవితాంతం భద్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఉంటుంది. ఈ నేపథ్యంలో వాటి మన్నికను పెంచడం, అసలైన పత్రాలను గుర్తించే భద్రతా ప్రమాణాలను బలోపేతం చేయడం ప్రభుత్వానికి ముఖ్యమైన అంశంగా మారింది. కొత్త సెక్యూరిటీ పేపర్ అందుబాటులోకి రావడంతో సర్టిఫికెట్లను దీర్ఘకాలం మంచి స్థితిలో ఉంచుకోవడానికి వీలవుతుంది. అదే సమయంలో నకిలీ పత్రాలపై నియంత్రణకు కూడా ఈ విధానం దోహదపడనుంది.

**●ప్రజలకు నాణ్యమైన సేవలే లక్ష్యం: శ్రీధర్‌బాబు**
ప్రభుత్వం అందించే సేవల్లో నాణ్యత, భద్రత, సౌలభ్యాన్ని పెంచేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ప్రజలు పొందే ధ్రువపత్రాలు ఎక్కువ కాలం మన్నికగా ఉండటంతో పాటు వాటిపై విశ్వసనీయత కొనసాగడం అవసరమని వివరించారు. కొత్త పేపర్ ద్వారా ఈ రెండు లక్ష్యాలను సాధించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

**●2011 నుంచి కొనసాగుతున్న సెక్యూరిటీ పేపర్ విధానం**
తెలంగాణలో మీ సేవ కేంద్రాల ద్వారా ప్రజలకు వివిధ ప్రభుత్వ సేవలు అందుతున్నాయి. 2011 నుంచి మీ సేవ సర్టిఫికెట్ల ముద్రణకు ప్రత్యేక సెక్యూరిటీ పేపర్‌ను వినియోగిస్తున్నారు. ప్రస్తుతం ఆ పేపర్ స్థానంలో మరింత నాణ్యత, భద్రత, మన్నిక కలిగిన కొత్త పేపర్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ప్రజాభవన్‌లో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు రాజ్ ఠాకూర్, విజయ రమణారావుతో పాటు ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ కమిషనర్ టి. రవికిరణ్, ప్రభుత్వ అధికారులు, ప్రింటింగ్ ఏజెన్సీలు, సేవా

# ఉపాధి హామీ ఉద్యోగులకు రేవంత్ సర్కార్ శుభవార్త..

మొదటి పేజీ తరువాయి
అయినప్పటికీ తమకు వర్తించాల్సిన గ్రాట్యుటీ ప్రయోజనాల కోసం సుదీర్ఘకాలంగా ఎదురుచూడాల్సి వచ్చిందని ఉద్యోగ సంఘాలు చెబుతున్నాయి.

తాజా నిర్ణయంతో తమ దీర్ఘకాల డిమాండ్‌కు గుర్తింపు లభించిందని ఉపాధి హామీ ఉద్యోగులు భావిస్తున్నారు. పదవీ విరమణ తర్వాత వచ్చే ఆర్థిక అవసరాలను ఎదుర్కొనేందుకు గ్రాట్యుటీ ఉపయోగపడుతుందని ఆశిస్తున్నారు. ముఖ్యంగా కుటుంబ ఖర్చులు, వైద్య అవసరాలు, ఇతర జీవన వ్యయాల విషయంలో ఈ మొత్తం కొంత భరోసా కల్పించనుంది.

గ్రాట్యుటీ సమస్య పరిష్కారానికి మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ తీసుకున్నారని ఉపాధి హామీ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న తమ డిమాండ్‌ను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించి నిర్ణయం తీసుకోవడంపై సంతోషం వ్యక్తం చేశారు. తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసినందుకు మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహకారంతోనే ఈ నిర్ణయం సాధ్యమైందని ఉద్యోగులు పేర్కొంటూ వారికి ధన్యవాదాలు తెలిపారు. అధికారిక ఉత్తర్వుల అమలు ద్వారా అర్హులైన ప్రతి ఉద్యోగికి ప్రయోజనం అందాలని కోరుతున్నారు.

ఉద్యోగుల హక్కులు, ఆత్మగౌరవానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. దీర్ఘకాలం కష్టపడి పనిచేసిన ఉద్యోగులు పదవీ విరమణ తర్వాత ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకూడదన్నదే తమ ప్రభుత్వ ఉద్దేశమని ఆమె వివరించారు. ఏళ్లుగా పరిష్కారం కాని సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎఫ్‌టీఈ ఉద్యోగులకు గ్రాట్యుటీ ప్రయోజనం కల్పించే నిర్ణయం అమలులోకి రావడంతో అర్హులైన సిబ్బందికి ఆర్థిక భద్రత పెరుగుతుందని ఉద్యోగ సంఘాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. అయితే, జీవోలో పేర్కొన్న నిబంధనలు, చెల్లింపుల షెడ్యూల్, అర్హతలపై స్పష్టత వచ్చిన తర్వాతే ప్రతి ఉద్యోగికి వర్తించే ప్రయోజనాలపై ఒక క్లారిటీ రానుంది.

మొత్తంగా.. తెలంగాణ ఉపాధి హామీ పథకంలోని ఫిక్స్‌డ్ టెన్యూర్ ఉద్యోగులకు గ్రాట్యుటీ కల్పించాలన్న నిర్ణయం దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డిమాండ్‌కు సంబంధించిన ముఖ్యమైన పరిణామంగా నిలిచింది. ప్రభుత్వం వెలువరించిన ఉత్తర్వుల ప్రకారం.. అర్హతలను నిర్ధారించి ప్రయోజనాలను అందిస్తే, పదవీ విరమణ దశలో ఉద్యోగులకు, వారి కుటుంబాలకు ఆర్థికంగా తోడ్పాటు లభించనుంది.
ఉపాధి హామీ ఉద్యోగులకు గ్రాట్యుటీ మంజూరు చేసిన రేవంత్ సర్కార్ నిర్ణయంపై మీ అభిప్రాయాన్ని కామెంట్ బాక్స్‌లో పంచుకోండి. దీర్ఘకాలిక పెండింగ్ సమస్య పరిష్కారం మీకు ఎలా అనిపిస్తోంది?

# 75 రోజుల విరామం తర్వాత పాపికొండల బోటింగ్.. భారీగా పర్యాటకుల తాకిడి

మొదటి పేజీ తరువాయి
తూర్పు కనుమల నడుమ ప్రకృతి అందాలకు నిలయంగా నిలిచే పాపికొండల ప్రయాణం పర్యాటకులకు అనిర్వచనీయమైన అనుభూతిని అందిస్తుంది. ఆకాశాన్ని తాకేలా కనిపించే పచ్చని కొండలు.. వాటి మధ్య నుంచి వయ్యారంగా సాగిపోయే గోదావరి నది.. నది ఒడ్డున కనిపించే పల్లె అందాలు.. వెరసి పాపికొండల విహారయాత్ర ప్రతి ఒక్కరికీ మరిచిపోలేని జ్ఞాపకాలను అందిస్తుంది. ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ గోదావరి నదిపై బోటు ప్రయాణం చేయడం పర్యాటకులకు ప్రత్యేకమైన అనుభూతిని కలిగిస్తుంది.
పాపికొండల అందాలను వీక్షించాలనుకునే పర్యాటకులకు దారి పొడవునా ఎన్నో ప్రకృతి దృశ్యాలు కనువిందు చేస్తాయి. రాజమహేంద్రవరం నుంచి సుమారు 35 కిలోమీటర్ల ప్రయాణం అనంతరం గండిపోచమ్మ బోటు పాయింట్‌కు చేరుకోవచ్చు. అక్కడి నుంచి గోదావరి నదిపై బోటు ప్రయాణం మొదలవుతుంది.



పచ్చని కొండలు, నదీ తీరంలోని గ్రామాలు, ప్రకృతి అందాల మధ్య సాగే ఈ ప్రయాణం పర్యాటకులను మంత్రముగ్ధులను చేస్తుంది. కొండల మధ్య నుంచి గోదావరి నది వంపులు తిరుగుతూ ప్రవహించే దృశ్యాలు చూపరులను కట్టిపడేస్తాయి. నిత్యం రద్దీగా ఉండే పట్టణ జీవితానికి దూరంగా.. ప్రశాంతమైన ప్రకృతి ఒడిలో కొంత సమయం గడపాలనుకునే వారికి పాపికొండల యాత్ర చక్కటి అనుభూతిని అందిస్తుంది.
దాదాపు 75 రోజుల విరామం తర్వాత పాపికొండల బోటు ప్రయాణాలు తిరిగి ప్రారంభం కావడంతో పర్యాటక ప్రాంతం మళ్లీ సందడిగా మారింది. తొలి విడతలో రెండు బోట్లలో సుమారు 130 మంది పర్యాటకులు విహారయాత్రకు బయలుదేరారు. దసరా సెలవులు ప్రారంభం కావడంతో కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ప్రకృతి అందాలను ఆస్వాదించేందుకు పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. బోటు ప్రయాణం ప్రారంభం కావడంతో పాపికొండలను సందర్శించాలనే పర్యాటకుల ఎదురుచూపులకు తెరపడింది. గోదావరి అలలపై సాగే ప్రయాణం, చల్లని గాలులు, పచ్చని కొండల అందాలు యాత్రికులకు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి.
పాపికొండల ప్రాంతంలో పర్యాటకులను ఆకట్టుకునే ప్రదేశాలు ఎన్నో ఉన్నాయి. దేవీపట్నం పరిసర ప్రాంతాల నుంచి కనిపించే ప్రకృతి దృశ్యాలు ఒకప్పుడు అనేక చిత్రాల షూటింగ్‌లకు వేదికగా నిలిచాయి. పాపికొండలతో పాటు పేరంటాలపల్లి ప్రాంతం కూడా పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోంది. ప్రకృతి అందాలు, గోదావరి నది పరవళ్లు, కొండల మధ్య కనిపించే పచ్చదనం ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయి. పాపికొండలు, పేరంటాలపల్లిని సందర్శించాలని చాలాకాలంగా ఎదురుచూస్తున్న పర్యాటకులు.. బోటు సర్వీసులు పునఃప్రారంభం కావడంతో తమ విహారయాత్రలకు సిద్ధమవుతున్నారు.
ప్రత్యేకంగా దసరా సెలవుల నేపథ్యంలో పర్యాటకుల రాక మరింత పెరిగే అవకాశం ఉంది. ప్రకృతి ప్రేమికులు, ఫొటోగ్రఫీపై ఆసక్తి ఉన్నవారు, కుటుంబ సమేతంగా విహారయాత్రకు వెళ్లాలనుకునే వారికి పాపికొండలు ఆకర్షణీయమైన గమ్యస్థానంగా నిలుస్తున్నాయి. గోదావరి నదిపై బోటు ప్రయాణం నుంచి కొండల అందాల వరకు ప్రతి మలుపులోనూ కొత్త దృశ్యం పలకరిస్తుంది. అందుకే పాపికొండల యాత్ర కేవలం ఒక ప్రయాణం మాత్రమే కాదు.. ప్రకృతిని దగ్గరగా చూసే అవకాశం, జీవితాంతం గుర్తుండిపోయే మధురానుభూతి.

# ఇది ముమ్మాటికీ ప్రభుత్వం తెచ్చిన కరువే.. హరీష్ రావు

మొదటి పేజీ తరువాయి
రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటం ఉద్ధృతం చేస్తామని మాజీ మంత్రి హరీష్ రావు ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు.ఇది ప్రకృతి తెచ్చిన కరువు కాదని ముమ్మాటికీ కాంగ్రెస్ తెచ్చిన కరువేనన్నారు. ఈ రోజు మంగళవారం సాక్షితో ప్రత్యేకంగా మాట్లాడారు. ఎల్‌నినో ప్రభావం ఉందని తెలిసినా ప్రభుత్వం మేల్కోలేదని కృష్ణా జలాలను ఒడిసి పట్టుకోవడంలో సీఎం రేవంత్ విఫలమయ్యారని హరీష్ రావు ఆరోపించారు.
అదే విధంగా అవినీతిమయమైన పీఎంయూ కేంద్రీకృత టెండర్లను వెంటనే రద్దు చేసి, పాత పద్ధతిలోనే స్థానిక వెండర్ల ద్వారా ప్రభుత్వ హాస్టళ్లకు సరుకులు సరఫరా చేయాలని మాజీ మంత్రి హరీష్ రావు అ?న్నారు. గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో సరుకుల సరఫరా కోసం తెచ్చిన కేంద్రీకృత పీఎంయూ టెండర్లను ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.
హరీష్ రావు "గతంలో మాదిరిగానే పాఠశాలను ఒక యూనిట్‌గా తీసుకుని, డిస్ట్రిక్ట్ పర్చేస్ కమిటీ ద్వారా స్థానిక వెండర్లకే నిత్యావసర సరుకుల సరఫరా బాధ్యతలు అప్పగించాలి.పాత విధానాన్ని కొనసాగించడం ద్వారా జీవనోపాధి కోల్పోతున్న వేలమంది చిరు వ్యాపార కుటుంబాల భవిష్యత్తును కాపాడటంతో పాటు, విద్యార్థులకు నాణ్యమైన, తాజా సరుకులు అందుతాయి.ప్రభుత్వ పెద్దల కమీషన్ల కోసం బ్లాక్‌లిస్ట్ సంస్థకు టెండర్ కట్టబెట్టడం దుర్మార్గమన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశపెట్టి మూడు నెలల్లోనే విఫలమై రద్దయిన విధానాన్ని.. ఎవరి స్వలాభం కోసం తెలంగాణలో రుద్దుతున్నారని ప్రశ్నించారు.

# ఆమ్రపాలి పిటిషన్‌పై హైకోర్టులో తీర్పు రిజర్వ్

మొదటి పేజీ తరువాయి
ఆమ్రపాలిని తెలంగాణకు బదిలీ చేయడాన్ని కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్ (క్యాట్) సమర్థించింది. ఈ తీర్పుపై హైకోర్టు స్టే విధించింది. ఉన్నత న్యాయస్థానం తీర్పును.. అదే కోర్టులో ఆమ్రపాలి సవాల్ చేశారు. తాజాగా వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది.రాష్ట్ర విభజన నేపథ్యంలో ఆమ్రపాలిని ఏపీ క్యాడర్‌కు కేటాయించగా.. ఆమెను తెలంగాణ క్యాడర్‌కు కేటాయించాలంటూ రెండు రాష్ట్రాల ప్రభుత్వాలకు కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. కేంద్రం జారీ చేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ ఆమ్రపాలి క్యాట్‌లో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై క్యాట్ విచారణ చేపట్టి తీర్పు వెలువరించింది. ఆమ్రపాలిని ఏపీకి కేటాయిస్తూ కేంద్రం జారీ చేసిన ప్రొసీడింగ్స్‌ను రద్దు చేస్తూ ఆమెను తెలంగాణకు కేటాయించాలని ఆదేశాలు జారీ చేసింది. దీనిపై గతంలో హైకోర్టు స్టే విధించింది.

# కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిన బాధ్యత ఈసీ, సీజేఐదా..?: కిషన్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి
ప్రతిపక్ష నేత బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని రాహుల్‌గాంధీపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. అధికారం కోసం రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేసేలా రాహుల్ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఢిల్లీలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు.

"పార్లమెంట్‌లో విపక్షాలు నవ్వులపాలవ్వడం దేశ ప్రజలు చూశారు. ఇప్పుడు మోదీ, అమిత్‌షా, మోహన్ భాగవత్, అజిత్ ధోబాల్ దేశానికి ద్రోహం చేస్తున్నారని కాంగ్రెస్ నేతలు విమర్శలు చేస్తున్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి కూడా గద్దె దిగాలని కోరుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ఓడితే.. ఈసీ, సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌ది బాధ్యతా?. ఆ పార్టీని గెలిపించాల్సిన బాధ్యత ఈసీ, సీజేఐదా..? మీకు అనుకూలంగా ఆదేశాలు ఇవ్వలేదని సీజేఐని బెదిరిస్తున్నారు. భారత్ ఏమైనా సోనియా కుటుంబ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాపర్టీనా?. భారత్‌లో కాంగ్రెస్ మార్కు, నియంతృత్వపు రాజకీయం నడవదు" అని కిషన్‌రెడ్డి హెచ్చరించారు.ు

# ప్రజాస్వామ్య పునరుద్ధరణకు ఐక్య పోరు: రాహుల్

మొదటి పేజీ తరువాయి
వారికి తేనీటి విందు ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఓటు చోరీకి పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెడతామన్నారు.
"సుప్రీంకోర్టు, సీజేఐ, న్యాయ వ్యవస్థపై మాకు అత్యంత గౌరవం ఉంది. తమవంతు బాధ్యతను నిర్వర్తిస్తాయని ఆశిస్తున్నాం. విజయం సాధించేవరకు రాజకీయ, ప్రజాపోరాటం కొనసాగుతుంది. రాజ్యాంగాన్ని దెబ్బతీసి ఎవరూ తప్పించుకోలేరు. ఓట్ల చోరీకి పాల్పడిన వారిని విడిచిపెట్టబోం. ప్రధాని మోదీ, అమిత్ షా, జ్ఞానేశ్ కుమార్ తదితరుల చుట్టూ ఉచ్చు బిగుసుకుంటోంది. సోమవారం సుప్రీంకోర్టుకు నిర్వహించిన ర్యాలీలో కనిపించిన దృశ్యం కేవలం పార్టీల ప్రదర్శన కాదు. అది దేశ ప్రజల గొంతుక. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించే ఈ పోరాటంలో వేర్వేరు నిరసనలంటూ ఏమీ లేవు. అంతా ఏకతాటిపై ఉన్నాం" అని రాహుల్ పేర్కొన్నారు.

# స్టార్‌లింక్‌కు అనుమతులు నిలిపేయండి: కేంద్రానికి RSS అనుబంధ సంస్థ విజ్ఞప్తి

మొదటి పేజీ తరువాయి
మస్క్ వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని స్వదేశీ జాగరణ్ మంచ్ జాతీయ కో–కన్వీనర్ అశ్వినీ మహాజన్ తప్పుబట్టారు.
దేశ జాతీయ భద్రతకు సంబంధించిన ఆందోళనలను కారణంగా చూపుతూ స్టార్‌లింక్‌ను నిరోధించే హక్కు భారత్‌కు ఉందని మహాజన్ పేర్కొన్నారు. తద్వారా అమెరికా వంటి వాణిజ్య భాగస్వాములకు సైతం ఒక సందేశం పంపొచ్చని అభిప్రాయపడ్డారు. స్టార్‌లింక్ సేవలు కమర్షియల్ సేవల ప్రారంభానికి మస్క్ అనుమతులు మాత్రమే కోరారని, భారత ప్రభుత్వం దాన్ని ఆమోదించడం గానీ, తిరస్కరించడం గానీ చేయలేదని పేర్కొన్నారు. అనుమతుల జాప్యంపై ఆరా తీయాలే తప్ప... భారత ప్రభుత్వం, వ్యాపారులు లక్ష్యంగా విమర్శలు చేయడం తగదని అభిప్రాయపడ్డారు. అవసరమైన అనుమతులు పొందకుండా ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్న ప్రయత్నం కనిపిస్తోందన్నారు.
ఉక్రెయిన్, ఇరాన్, రష్యా, చైనా, తైవాన్..తదితర దేశాల్లో స్టార్‌లింక్ విషయంలో భద్రతాపరమైన ఆందోళనలు ఉన్నాయని మహాజన్ పేర్కొన్నారు. జాతీయ భద్రతా కారణాలు చూపుతూ స్టార్ లింక్‌కు అనుమతులు నిరాకరించడం వల్ల దేశీయంగా అభివృద్ధి చేసిన శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను మారుమూల గ్రామాలకూ అందించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు

# 'నాలుగోసారి ఓటమికి సిద్ధంగా ఉండండి'.. రాహుల్‌పై అమిత్‌షా మండిపాటు

మొదటి పేజీ తరువాయి
2029 సార్వత్రిక ఎన్నికల్లో వరుసగా నాలుగోసారి ఘోర పరాజయాన్ని చవిచూసేందుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉండాలన్నారు.
"కాంగ్రెస్ అనుసరిస్తున్న ప్రతికూల రాజకీయాలు ఆ పార్టీకి ఏమాత్రం ప్రయోజనం చేకూర్చవు. ప్రజల మనోభావాలను అర్థం చేసుకుని వారితో మమేకం కావాల్సిన అవసరం ఉంది. రాహుల్ గాంధీ కి, ఆయన సహచరులకు చెప్పాలనుకుంటున్నది ఒక్కటే. 2029లో మరోసారి ఓటమిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండండి. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లోనూ ఎన్డీయే భారీ మెజారిటీతో విజయం సాధించబోతోంది. కాంగ్రెస్ వరుసగా నాలుగోసారి పరాజయం మూటగట్టుకోనుంది.
కాంగ్రెస్ ప్రధాన నేతగా, ఆ తర్వాత అధ్యక్షుడిగా, ప్రస్తుతం ప్రతిపక్ష నేతగా ఉన్నారు. అప్పటి నుంచి మీ పార్టీ వరుసగా ఎన్నికల్లో ఓడిపోతూనే ఉంది. మీరు ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది. కల్పిత కార్యక్రమాలు, అబద్ధపు ప్రచారాల ద్వారా దేశ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోలేరు. ప్రజలంతా నరేంద్ర మోదీకి, భాజపాకు, ఎన్డీయేకు అండగా ఉన్నారు. ఈ వాస్తవాన్ని మీరు కాదనలేరు" అని రాహుల్‌ను ఉద్దేశించి అమిత్ షా వ్యాఖ్యానించారు.

# సింగరేణి కార్మికులకు, ఉద్యోగులకు దసరా కానుక..

**ఒక్కొక్కరికి రూ.1,53,912 లాభాల వాటా**
**38,737 మంది పర్మినెంట్ ఉద్యోగులకు లబ్ధి.....**
**29,717 మంది కాంట్రాక్టు కార్మికులకు రూ.5,500 బోనస్**
**సింగరేణి కార్మికుల సొంతింటి కలను సాకారం చేస్తాం**
**పెండింగ్ డిపెండెంట్ ఉద్యోగాల సమస్యలకు 15 రోజుల్లో పరిష్కారం**
**కార్మికుల సమస్యల పరిష్కారానికి మానవీయ దృక్పథం**
**సింగరేణి భవిష్యత్తు కోసం కొత్త బొగ్గు బ్లాక్‌లు..**
**ప్రజాభవన్‌లో మీడియాతో ప్రకటించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**
**సింగరేణిని భ్రష్టు పట్టించిన బీఆర్ఎస్.. ఇప్పుడు పోరుబాట హాస్యాస్పదం: మంత్రి శ్రీధర్‌బాబు**
**పదేళ్లు అధికారంలో ఉండి సమస్యలు పరిష్కరించని వారు ఇప్పుడు ఏం సాధిస్తారు??**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 13 :** సింగరేణి బొగ్గు గని కార్మికులకు దసరా పండుగ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అందించింది. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న పర్మినెంట్ ఉద్యోగులకు లాభాల వాటా కింద ఒక్కొక్కరికి సగటున రూ.1,53,912 చెల్లించనున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. ప్రజాభవన్‌లో మంగళవారం మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో డిప్యూటి సిఎం మాట్లాడుతూ మొత్తం 38,737 మంది పర్మినెంట్ ఉద్యోగులు ఈ నిర్ణయంతో ప్రయోజనం పొందనున్నారని, 29717 మంది కాంట్రాక్టు కార్మికులకు ఒక్కొక్కరికి రూ.5,500 చొప్పున దసరా బోనస్ చెల్లించనున్నట్లు తెలిపారు. గతంలో మాదిరిగానే ఈ ఏడాది కూడా సింగరేణి లాభాల్లో 34 శాతాన్ని కార్మికులకు లాభాల వాటాగా అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ ఏడాది సింగరేణి ఆర్జించిన 1754 కోట్ల నికర లాభాల్లో 34 శాతం అంటే 596 కోట్ల రూపాయలను లాభాల వాటాగా కార్మికులకు పంపిణీ చేయనున్నట్లు వివరించారు. పర్మినెంట్ ఉద్యోగులతో పాటు కాంట్రాక్టు కార్మికుల సంక్షేమానికి కూడా ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. గత ఏడాది కాంట్రాక్టు కార్మికులకు రూ.5,500 బోనస్ అందించామని, ఈ ఏడాది కూడా అదే మొత్తాన్ని చెల్లించాలని నిర్ణయించినట్లు వివరించారు.

**సింగరేణి ఉద్యోగ, కార్మికులకు సొంతింటి కల సాకారం**

??"సింగరేణి ఉద్యోగులు, కార్మికుల సొంతింటి కలను సాకారం చేస్తాం. కార్మికుల సంక్షేమం, వారి కుటుంబాల భవిష్యత్తుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తాం. ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కార్మికుల సమస్యలను పరిష్కరించి, వారికి న్యాయం చేస్తాం. సింగరేణి కార్మికులకు సొంత ఇళ్లు నిర్మించుకునే అవకాశం కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నాం. సింగరేణి సంస్థకు చెందిన భూముల్లో ఇప్పటి వరకు మైనింగ్ చేపట్టని ప్రాంతాలను గుర్తించి, అక్కడ ఇళ్ల నిర్మాణానికి అనువైన లేఅవుట్లు సిద్ధం చేయాలి. మిశ్రమ ఆర్థిక విధానాలను ప్రోత్సహించి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రోత్సహించిన భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పేరిట నెహ్రూ హౌసింగ్ కాలనీ ఏర్పాటు చేసే దిశగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించాం. సింగరేణి నుంచి రెవెన్యూ శాఖకు తిరిగి అప్పగించిన 5,774 ఎకరాల భూముల్లో 4,500 ఎకరాలను గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేదలకు పట్టాల రూపంలో అందించారు. మిగిలిన సుమారు 1,250 ఎకరాలకు సంబంధించి జీవో నంబర్ 76 ప్రకారం అర్హులకు ఇళ్ల స్థలాల పట్టాలు అందించే ప్రక్రియను వేగవంతం చేయాలని" సింగరేణి యాజమాన్యాన్ని ఆదేశించామని తెలిపారు. సింగరేణిలో ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న సుమారు 250 నుంచి 300 డిపెండెంట్ ఆర్డర్లు, ఇతర చట్టపరమైన ప్రక్రియలను రాబోయే 15 రోజుల్లో పూర్తి చేసి అర్హులైన అభ్యర్థులకు ఉత్తర్వులు అందజేయాలని ఆదేశించినట్టు తెలిపారు. కార్మికుల పేర్ల మార్పులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న 136 నుంచి గరిష్ఠంగా 170 మంది సమస్యలను మానవీయ కోణంలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించామని, ఇందుకోసం ఏర్పాటు చేసిన సింగరేణి అధికారుల కమిటీ సిఫార్సుల ఆధారంగా తగిన నిర్ణయాలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మెడికల్ ఇన్వాలిడేషన్ కోసం కార్మికులు కొత్తగూడెం వరకు వెళ్లాల్సిన అవసరం లేకుండా సింగరేణి పరిధిలోని అన్ని ఏరియా ఆసుపత్రుల్లో ప్రతి నెలా నిర్ణీత రోజున మెడికల్ బోర్డు సమావేశాలు నిర్వహించాలని ఆదేశించామన్నారు. ఆయా ఆసుపత్రుల్లోనే వైద్య పరీక్షలు నిర్వహించి, వీలైనంత ఎక్కువ మంది కార్మికులకు ప్రయోజనం కలిగేలా మెడికల్ ఇన్వాలిడేషన్ ప్రక్రియను వేగవంతం చేస్తామన్నారు. కరోనా సమయంలో లేదా ఇతర స్థానిక కారణాలతో విధులకు హాజరుకాక ఉద్యోగాలు కోల్పోయిన కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు వన్‌టైమ్ ఆప్షన్ కింద తిరిగి విధుల్లోకి తీసుకునే అంశంపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్మికుల కుటుంబాల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకుని మానవీయంగా వ్యవహరించాలన్నదే మా ప్రభుత్వ ఉద్దేశమని వివరించారు. సింగరేణి కార్మికులకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి సేఫ్టీ కిట్స్ తప్పనిసరిగా పంపిణీ చేయాలని, కార్మికుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావుండకూడదన్నారు. సింగరేణి ఉద్యోగులకు చెల్లిస్తున్న విధంగానే కార్మికుల పెర్క్స్ , అలవెన్స్ లపై ఆదాయపన్నును కూడా సంస్థ తరఫున ప్రభుత్వానికి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్టు వెల్లడించారు.??"సింగరేణి అధికారులు, జిల్లా కలెక్టర్‌తో కూడిన కమిటీ ఆక్రమిత నివాస ప్రాంతాల్లో నివసిస్తున్న వారి ప్రాథమిక జాబితాను సిద్ధం చేస్తుంది. స్థానిక ఎమ్మెల్యేలతో సంప్రదించి, వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని అర్హులైన లబ్ధిదారుల సమగ్ర జాబితాను రూపొందిస్తాం. ఈ ప్రక్రియను నెల రోజుల్లోపు పూర్తి చేయాలని ఆదేశించాం. సింగరేణి పరిధిలోని ఏరియా ఆసుపత్రులను కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా తీర్చిదిద్దుతాం. సామాన్య కార్మికుడు కూడా ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా సింగరేణి ఆసుపత్రుల్లోనే అత్యుత్తమ వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొస్తాం. అవసరమైతే వైద్యుల వేతనాలు, పారితోషికాలను పెంచి నిపుణులైన వైద్యులను నియమిస్తాం. అత్యవసర వైద్యం కోసం కార్డియాక్, క్యాథ్ ల్యాబ్ సేవలను అందుబాటులోకి తీసుకొస్తామని" వెల్లడించారు. బొగ్గు గనులు, ఓవర్‌బర్డెన్ డంప్‌ల దుమ్ము వల్ల ప్రజల ఆరోగ్యంపై ప్రభావం పడుతున్న అంశాన్ని దృష్టిలో ఉంచుకొని సింగరేణి పరిధిలోని పాత జిల్లాల్లో ప్రతి గ్రామానికి వెళ్లి ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తామన్నరు. కార్మికులతోపాటు వారి కుటుంబాలు, స్థానిక ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకుంటాం. అధికారులకు పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే (పీఆర్పీ)ను చెల్లించేలా యాజమాన్యాన్ని ఆదేశించారు. సింగరేణి పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లు, ఆసుపత్రులు, ఇతర ప్రభుత్వ భవనాలపై సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసి సౌర విద్యుత్ వినియోగాన్ని పెంచాలని, ఖరీదైన పట్టణ, వాణిజ్య భూములను సోలార్ ప్లాంట్లకు వినియోగించకుండా, పట్టణాలకు వెలుపల ఉన్న నిరుపయోగ భూములు, ఓవర్‌బర్డెన్ గుట్టలను ఇందుకు ఉపయోగించుకోవాలని సూచించారు. ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాలతోపాటు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఆర్వో వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించాం. వాటి నిర్వహణలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ?భూపాలపల్లి నియోజకవర్గంలో వ్యవసాయ పరిశోధనా కేంద్రం ఏర్పాటుకు సింగరేణి నుంచి స్థలం కేటాయించే అంశాన్ని పరిశీలించాలని, ఇందుకు బదులుగా రెవెన్యూ భూముల్లోని నిరుపయోగ గుట్టల భూములకు సంబంధించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ అమలులో భాగంగా రామగుండంలో సింగరేణి ఆధ్వర్యంలో థర్మల్ విద్యుత్ కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. సత్తుపల్లి, భూపాలపల్లి నియోజకవర్గాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయిస్తామన్నారు. సింగరేణి సంస్థను అభివృద్ధి చేయడంతోపాటు కార్మికుల సంక్షేమం, వారి కుటుంబాల భద్రత, ఆరోగ్యం, గృహవసతి వంటి అంశాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతాం అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.??సింగరేణి లాభాలు తగ్గడానికి కారణాలివే??గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది సింగరేణి లాభాలు తగ్గడానికి పలు కారణాలున్నాయని ఉప ముఖ్యమంత్రి వివరించారు. ముఖ్యంగా గత పదేళ్లలో కొత్త బొగ్గు బ్లాక్‌లను అదనంగా సాధించడంలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన బొగ్గు బ్లాక్‌ల వేలంలో సింగరేణి పాల్గొనకుండా చేయడం వల్ల సంస్థకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆరోపించారు. సుమారు 141 బొగ్గు బ్లాక్‌ల వేలం ప్రక్రియలో సింగరేణి పాల్గొనే అవకాశాన్ని వినియోగించుకోలేదని, దీంతో సంస్థ వ్యాపార విస్తరణకు ఆటంకం ఏర్పడిందని పేర్కొన్నారు. మరోవైపు ఇప్పటికే ఉన్న బొగ్గు బ్లాక్‌లలో కొన్ని మూతపడుతుండటంతో ఉత్పత్తి, ఆదాయంపై ప్రభావం పడుతోందన్నారు. దాదాపు 14 బ్లాక్‌లు మూతపడిన నేపథ్యంలో వాటి స్థానంలో కొత్త బ్లాక్‌లను సమకూర్చుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు.కొత్త బ్లాక్‌ల సాధనకు ప్రజా ప్రభుత్వం చర్యలు??సింగరేణి సంస్థను బలోపేతం చేసేందుకు తమ ప్రభుత్వం కొత్త బొగ్గు బ్లాక్‌ల సాధనపై దృష్టి సారించిందని భట్టి విక్రమార్క తెలిపారు. గత ప్రభుత్వం దిగిపోయిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం కొత్త బ్లాక్‌లను సాధించేందుకు చర్యలు చేపట్టిందన్నారు. తాడిచెర్ల-2, కోయగూడెం బ్లాక్ -3, మణుగూరు పీకే ఓసీ-2 డిప్ సైడ్ బ్లాక్, నైని వంటి బ్లాక్‌లను ప్రస్తావిస్తూ, కొత్త బ్లాక్‌ల సాధనతో పాటు సంస్థ వ్యాపారాన్ని విస్తరించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు.ఏ మైనింగ్ సంస్థ అయినా నిరంతరం కొత్త బ్లాక్‌లను సాధిస్తూ వ్యాపారాన్ని విస్తరించుకుంటేనే దాని ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల భవిష్యత్తు, సంస్థ మనుగడ, బొగ్గు ఉత్పత్తి సామర్థ్యం పెంపు దృష్ట్యా ఈ చర్యలు అత్యంత కీలకమని స్పష్టం చేశారు.?మార్కెట్‌కు అనుగుణంగా బొగ్గు ధరల సర్దుబాటుప్రస్తుతం బొగ్గు మార్కెట్‌లో తీవ్రమైన పోటీ నెలకొందని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. మహానది, కోల్ ఇండియా, వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్స్ వంటి సంస్థల నుంచి బొగ్గు సరఫరా అవుతోందని, ప్రైవేటు సంస్థలు కూడా తక్కువ ధరలకు బొగ్గును అందిస్తున్నాయని వివరించారు. సింగరేణి బొగ్గు ధరలు అధికంగా ఉండటంతో కొన్ని సంస్థలు ఇతర వనరుల నుంచి బొగ్గు కొనుగోలు చేసేందుకు మొగ్గుచూపుతున్నాయని తెలిపారు. ఈ పరిస్థితుల్లో మార్కెట్ ధరలకు అనుగుణంగా సింగరేణి బొగ్గు ధరలను హేతుబద్ధీకరించాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ధరలను సర్దుబాటు చేయకపోతే బొగ్గు కొనుగోలుదారులను కోల్పోయే ప్రమాదం ఉందని, తద్వారా సంస్థ ఆదాయం మరింత తగ్గే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. సింగరేణి ఆర్థిక ప్రయోజనాలను కాపాడుతూనే మార్కెట్‌లో పోటీతత్వాన్ని పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు.

**విద్యుత్ సంస్థల బకాయిలపై స్పందన**

సింగరేణికి విద్యుత్ సంస్థల నుంచి రావాల్సిన బకాయిల అంశాన్ని కూడా భట్టి విక్రమార్క ప్రస్తావించారు. గత పదేళ్లలో సుమారు రూ.29 వేల కోట్ల బకాయిలు పేరుకుపోగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూడేళ్లలో సుమారు రూ.27 వేల కోట్ల బకాయిలు ఉన్నట్లు వివరించారు. జెన్‌కో, ట్రాన్స్‌కో సంస్థల నుంచి సింగరేణికి రావాల్సిన మొత్తాలను క్రమంగా చెల్లించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పేరుకుపోయిన బకాయిలను ఒక్కసారిగా చెల్లించడం సాధ్యం కాకపోయినా, వాటిని దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. బకాయిలు ఎప్పుడు పేరుకుపోయినా, వాటిని చెల్లించాల్సిన బాధ్యత సంబంధిత సంస్థలపై ఉంటుందని స్పష్టం చేశారు.

**కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం**

సింగరేణి కార్మికుల ప్రయోజనాలను పరిరక్షించడంతోపాటు సంస్థను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. కొత్త బొగ్గు బ్లాక్‌ల సాధన, మార్కెట్‌కు అనుగుణంగా ధరల సర్దుబాటు, బకాయిల వసూలు వంటి అంశాలపై సమగ్రంగా దృష్టి సారిస్తున్నామని తెలిపారు. సింగరేణి ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించి సంస్థను మరింత పటిష్ఠంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. దసరా సందర్భంగా కార్మికులకు లాభాల వాటా, కాంట్రాక్టు కార్మికులకు బోనస్ ప్రకటించడం వారి సంక్షేమం పట్ల ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు.

సింగరేణిని భ్రష్టు పట్టించిన బీఆర్ఎస్.. ఇప్పుడు పోరుబాట హాస్యాస్పదం: మంత్రి శ్రీధర్‌బాబు
?పదేళ్లు అధికారంలో ఉండి సమస్యలు పరిష్కరించని వారు ఇప్పుడు ఏం సాధిస్తారు??

సింగరేణి సంస్థను పదేళ్ల పాటు అధికారంలో ఉండి నిర్వీర్యం చేసి, భ్రష్టు పట్టించిన బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు పోరుబాట పేరుతో ఆందోళనలకు పిలుపునివ్వడం హాస్యాస్పదంగా ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఎద్దేవా చేశారు. పదేళ్లపాటు అధికారంలో ఉండి పరిష్కరించలేని సమస్యలను ప్రతిపక్షంలో ఉండి ఎలా పరిష్కరిస్తారో మాజీ మంత్రి హరీశ్‌రావు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పదేళ్లపాటు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి సంస్థకు చేసిన మేలేమిటో, కార్మికుల సమస్యలను ఎందుకు పరిష్కరించలేకపోయిందో ముందుగా పోరుబాటలో వివరించాలని శ్రీధర్‌బాబు సూచించారు. కార్మికుల సమస్యలపై ఇప్పుడు ఆందోళనలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు.. తాము అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు స్పందించలేదో ప్రజలకు చెప్పాలని అన్నారు. మారుపేర్ల సమస్యను పదేళ్ల పాలనలో ఎందుకు పరిష్కరించలేకపోయారని ప్రశ్నించారు.?

**కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం**

సింగరేణి సంస్థను కాపాడటంతోపాటు కార్మికులు, వారి కుటుంబాల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని మంత్రి తెలిపారు. కార్మికుల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని చెప్పారు. మారుపేర్ల సమస్య పరిష్కారానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీసుకున్న సానుకూల నిర్ణయాన్ని తాను స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. సింగరేణిలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. డిస్మిస్డ్ ఉద్యోగుల సమస్యలతోపాటు కార్మికులకు సంబంధించిన పలు సంక్షేమ అంశాలపై నిర్ణయాలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. శాశ్వత ఉద్యోగులతోపాటు కాంట్రాక్టు కార్మికుల ప్రయోజనాలను పరిరక్షించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. సింగరేణి పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలతోపాటు పరిసర ప్రాంతాల్లోని ప్రభుత్వ విద్యాసంస్థలను ఆధునీకీకరించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందని శ్రీధర్‌బాబు చెప్పారు. యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో నైపుణ్య కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులకు అవసరమైన శిక్షణ అందించి ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను స్వాగతించాల్సింది పోయి, వాటిని అడ్డుకునే ప్రయత్నం చేయడం సరికాదని బీఆర్ఎస్ నాయకులకు హితవు పలికారు. సింగరేణి అభివృద్ధి, కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని చెప్పారు. ఈ సమావేశంలో కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు ప్రేం సాగర్ రావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కోరం కనకయ్య, మట్టా రాగమయి, పాయం వెంకటేశ్వర్లు, మాలోతు రాందాస్ నాయక్, గండ్ర సత్యనారాయణ రావు, విజయరామారావు, ఇంధన శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ నవీన్ మిట్టర్, సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. సింగరేణి కార్మికుల సంక్షేమం, లాభాల వాటాను ప్రకటించడం పట్ల ఎమ్మెల్యేలు డిప్యుటి సిఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబులను శాలువా కప్పి సత్కరించారు.

# నౌకాదళంలోకి స్వదేశీ బహుళ ప్రయోజన నౌక 'సమర్థక్'

**అక్టోబర్ 16న కార్వార్‌లో ప్రవేశపెట్టనున్న భారత నౌకాదళం**

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 13:** స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన బహుళ ప్రయోజన యుద్ధనౌక 'సమర్థక్'ను భారత నౌకాదళం అక్టోబర్ 16న కర్ణాటకలోని కార్వార్ నౌకాదళ స్థావరంలో అధికారికంగా సేవల్లోకి ప్రవేశపెట్టనుంది. కేంద్ర ప్రభుత్వ 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమంలో భాగంగా లార్సెన్ అండ్ టూబ్రో సంస్థ నిర్మించిన ఈ నౌక, నౌకాదళంలో చేరనున్న



నాలుగు బహుళ ప్రయోజన నౌకల్లో మొదటిది. రక్షణ రంగంలో స్వావలంబన సాధించే దిశగా 'సమర్థక్' ప్రవేశం మరో కీలక మైలురాయిగా నిలవనుంది. వ్యూహాత్మకంగా ప్రాధాన్యమున్న కార్యకలాపాల్లో వివిధ అవసరాలకు ఉపయోగపడే నౌకగా ఇది సేవలందించనుంది. ప్రధానంగా సముద్ర నిఘా, గస్తీ కోసం రూపొందించిన 'సమర్థక్' తక్కువ తీవ్రత గల సముద్ర కార్యకలాపాలను కూడా నిర్వహించగలదు. లక్ష్యాల మోహరింపు, పరీక్షలకు వేదికగా, మానవరహిత, స్వయంచాలిత వ్యవస్థలకు మాతృనౌకగా పనిచేసే సామర్థ్యం దీనికి ఉంది. మానవతా సహాయం, విపత్తు సహాయక చర్యల్లోనూ ఈ నౌకను వినియోగించవచ్చు. అవసరమైనప్పుడు పరిమిత వైద్య సేవలందించే ఆసుపత్రి నౌకగా మార్చుకునే సౌలభ్యం ఉంది. సముద్రంలో ప్రమాదానికి గురైన నౌకల రక్షణ, వెలికితీత కార్యకలాపాలకు కూడా తోడ్పడనుంది. సవాళ్లతో కూడిన సముద్ర వాతావరణంలో కార్యకలాపాలు నిర్వహించేందుకు అనువుగా స్వదేశీ సెన్సర్లు, ఆయుధాలు, ఎలక్ట్రానిక్ వ్యవస్థలను సమగ్ర పోరాట వ్యవస్థలో అనుసంధానించారు. 'సమర్థక్' చిహ్నంలో అలల నుంచి బయటకు వస్తున్న భారతీయ ఏనుగును చిత్రించారు. ఇది నౌక బలం, తెలివితేటలు, చురుకుదనానికి ప్రతీకగా నిలుస్తోంది.

# చర్మ వ్యాధుల చికిత్సకు ఆయుష్ మార్గదర్శకాలు

**ఆయుర్వేదం, సిద్ధ, యునానీ, హోమియోపతి విధానాలకు ప్రమాణాలు.. యోగాకూ చోటు**

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 13:** చర్మ వ్యాధుల చికిత్సలో ఏకరూపత, నాణ్యత పెంపొందించే లక్ష్యంతో కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ ప్రామాణిక చికిత్స మార్గదర్శకాలను విడుదల చేసింది. ఆయుర్వేదం, సిద్ధ, యునానీ, హోమియోపతి వైద్య విధానాలతోపాటు యోగాను కూడా ఇందులో చేర్చింది. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆరోగ్య సేవల డైరెక్టరేట్ జనరల్ (డీజీహెచ్ఎస్) ఆయుష్ విభాగం ఈ మార్గదర్శకాలను రూపొందించింది.

సోరియాసిస్, డెర్మటైటిస్, బొల్లి, దద్దుర్లు, ఫంగస్ వల్ల వచ్చే చర్మ వ్యాధుల నివారణ, నిర్ధారణ, చికిత్స, తదుపరి పర్యవేక్షణ, పునరావాసంపై ఆయా వైద్య విధానాలకు అనుగుణంగా సూచనలు పొందుపరిచారు. 11వ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా వీటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు.

ఈ మార్గదర్శకాలు జాతీయ ఆరోగ్య వ్యవస్థలో ఆయుష్ వైద్య విధానాల అనుసంధానాన్ని మరింత బలోపేతం చేస్తాయని కేంద్ర ఆయుష్ శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత) ప్రతాప్‌రావు జాధవ్ పేర్కొన్నారు. సంప్రదాయ వైద్య విధానాల ప్రత్యేకతలను ఆధునిక శాస్త్రీయ ఆధారాలతో సమన్వయం చేసి, సాధారణ చర్మ వ్యాధులకు సురక్షితమైన, సమగ్రమైన వైద్య సేవలు అందించేందుకు ఇవి తోడ్పడతాయని తెలిపారు.

ఆయుష్ వైద్య సేవల్లో ప్రమాణీకరణ, నాణ్యత, శాస్త్రీయ ఆధారాలపై ఆధారపడిన చికిత్సను ప్రోత్సహించడంలో ఈ మార్గదర్శకాలు కీలక ముందడుగని ఆయుష్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి వైద్య రాజేశ్ కొటేచా అన్నారు. ప్రతి వైద్య విధానంలోని మౌలిక సూత్రాలను కాపాడుతూ, వైద్యులు చికిత్సపై సముచిత నిర్ణయాలు తీసుకునేలా ఆచరణాత్మక సూచనలు రూపొందించినట్లు వివరించారు. వివిధ వైద్య విభాగాల సమన్వయంతో రోగి అవసరాలకు ప్రాధాన్యమిచ్చే సేవలు అందించేందుకు ఇవి ఉపయోగపడతాయని ఆరోగ్య సేవల డైరెక్టర్ జనరల్ డాక్టర్ లోవ్‌నీష్ జి. కృష్ణ పేర్కొన్నారు. ఆయుష్ పరిశోధనా మండళ్లు, ఆయుర్వేదం, సిద్ధ, యునానీ, హోమియోపతి విద్యా నిపుణులు, యోగా నిపుణులు, ఆధునిక




వైద్య నిపుణులు మార్గదర్శకాల రూపకల్పనలో భాగస్వాములయ్యారు. సంప్రదాయ వైద్య గ్రంథాల సమీక్ష, సమకాలీన శాస్త్రీయ ఆధారాల పరిశీలన, నిపుణుల సంప్రదింపుల అనంతరం వీటికి తుది రూపమిచ్చారు. వాస్తవ వైద్య పరిస్థితుల్లో మార్గదర్శకాల అమలు సాధ్యాసాధ్యాలను కూడా పరిశీలించారు. ఢిల్లీ ప్రభుత్వ ఆయుష్ డైరెక్టరేట్ సహకారంతో ప్రాథమిక, ద్వితీయ స్థాయి ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న వైద్యాధికారుల ద్వారా చికిత్స విధానాలను పరీక్షించారు. వారి సూచనలను తుది మార్గదర్శకాల్లో చేర్చారు.

వైద్యుల సామర్థ్య పెంపు, బోధన, పరిశోధనతోపాటు చికిత్స నిర్ణయాలకు ఈ పత్రాలు ఉపయోగపడతాయని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఆయుష్ వైద్యులు, అధ్యాపకులు, పరిశోధకులు, విధాన రూపకర్తలకు ఇవి ప్రామాణిక సమాచార వనరులుగా నిలుస్తాయని పేర్కొంది.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రీ-సర్వే,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**





**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 13:** భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడంతో పాటు భూముల హద్దులను పక్కాగా నిర్ధారించి, భూ రికార్డులలో పారదర్శకత లక్ష్యంగా ప్రభుత్వం రీ-సర్వే కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూరు మండలం కోనంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన సమగ్ర భూ సర్వే అవగాహన సదస్సుకు మండల తహసిల్దార్ మల్లికార్జున్, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే లో భాగంగా జిల్లాలోని ప్రతి మండలంలో తొలి విడతగా 2 గ్రామాలను ఎంపిక చేసి ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పాత భూ రికార్డులలోని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, భూముల విస్తీర్ణం, హద్దులు, యాజమాన్య వివరాలకు సంబంధించి ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. కొన్ని సందర్భాలలో వాస్తవంగా ఉన్న భూమి కంటే రికార్డులలో ఎక్కువ విస్తీర్ణం నమోదవడం, భూమి ఎక్కువగా ఉన్నప్పటికీ రికార్డులలో తక్కువగా నమోదవడం, భూ ఆక్రమణలు, హద్దుల వివాదాలు, గ్రామాల సరిహద్దులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని. రీ-సర్వే ద్వారా ప్రతి భూమిని క్షేత్రస్థాయిలో కొలిచి, హద్దులను సాంకేతిక పరికరాల సహాయంతో వాస్తవ విస్తీర్ణాన్ని నిర్ధారించి సంబంధిత రికార్డులు, మ్యాపులను సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల సరిహద్దులలో ప్రభుత్వ భూములు, ఇతర భూముల ఆక్రమణలకు సంబంధించిన సమస్యలను రీ-సర్వే ద్వారా గుర్తించి, నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రీ-సర్వే నిర్వహించే తేదీకి సంబంధించి భూయజమానులకు ముందుగానే నోటీసులు అందజేయడం జరుగుతుందని, భూముల కొలతలు నిర్వహించే తేదీకి కనీసం వారం రోజుల ముందే సమాచారం అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నోటీసులో పేర్కొన్న తేదీన భూయజమానులు తప్పనిసరిగా తమ భూముల వద్ద అందుబాటులో ఉండాలని, వాస్తవ హద్దులను సర్వే సిబ్బందికి చూపించి, రికార్డులలో నమోదైన విస్తీర్ణం, క్షేత్రస్థాయిలో ఉన్న విస్తీర్ణాన్ని పరిశీలించుకోవాలని తెలిపారు. రీ-సర్వే పూర్తయిన అనంతరం ప్రతి భూమికి సంబంధించిన హద్దులు, విస్తీర్ణం, యాజమాన్య వివరాలతో మ్యాపులు రూపొందిస్తామని, భవిష్యత్తులో భూముల క్రయవిక్రయాలు జరిగినప్పుడు సంబంధిత రికార్డులు, మ్యాపుల ఆధారంగా భూమి బదిలీ వివరాలను నమోదు చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. తద్వారా భూముల హద్దుల విషయంలో తలెత్తే వివాదాలను తగ్గించడంతో పాటు, భూముల యాజమాన్య వివరాలను స్పష్టంగా నిర్వహించేందుకు వీలు కలుగుతుందని తెలిపారు. భూముల రికార్డుల నిర్వహణ మరింత పారదర్శకంగా మారుతుందని తెలిపారు. భూయజమానుల సహకారం ఉంటే నిర్ణీత సమయంలో సర్వే పూర్తి చేసి, సంబంధిత మ్యాపులను సిద్ధం చేయడంతో పాటు, నిబంధనల ప్రకారం కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల జారీకి చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. జిల్లాలోని నెన్నెల మండలంలోని 2 గ్రామాలలో, తాండూరు మండలంలోని రాంపూర్ గ్రామంలో రీ-సర్వే నిర్వహించగా, సుమారు 95 శాతం వరకు సమస్యలు పరిష్కారమయ్యాయని, వారసత్వంగా వచ్చిన భూముల పంపకం, కుటుంబ సభ్యుల మధ్య భూముల వాటాల విషయంలో ఒప్పందాలు లేకపోవడం వంటి కొన్ని సమస్యలు మినహా, అనేక భూ వివాదాలను పరిష్కరించేందుకు రీ-సర్వే దోహదపడిందని తెలిపారు.

అంతకుముందు మండల కేంద్రంలో కొనసాగుతున్న వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహ నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను పరిశీలించి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. గోదావరి పుష్కర ఘాట్ పనులను మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ తో కలిసి పరిశీలించి పనులు వేగవంతం చేయాలని తెలిపారు. చెన్నూర్ మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అమృత్ 2.0 పథకం పనులను పరిశీలించి పనులను వేగవంతం చేసి ప్రతి ఇంటికి నిరంతరం త్రాగునీరు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండలంలోని సోమనపల్లి లో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్--2026 ప్రక్రియను వేగవంతం చేయాలి,

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**





**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 13:** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ 2026 లో భాగంగా మ్యాపింగ్ కాని, అనమలిస్ ఓటర్ల నుండి ధ్రువపత్రాల స్వీకరణ, పరిశీలన ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని కాసిపేట మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఎస్. ఐ. ఆర్, ప్రక్రియ నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ ఎస్. ఐ. ఆర్, 2026 హియరింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, ఎన్నికల సంబంధిత పనులలో ఎలాంటి జాప్యం జరగకుండా బూత్ స్థాయి అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్దేశిత లక్ష్యాలను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని తెలిపారు. మండలంలోని దేవాపూర్ గ్రామపంచాయతీని సందర్శించి గ్రామంలో పారిశుధ్య నిర్వహణ, పంచాయతీ రికార్డులు, ఇతర పరిపాలనా అంశాలను పరిశీలించారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచడంతో పాటు, గ్రామపంచాయతీ పరిధిలోని రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎస్ఐఆర్ - 2026 ప్రక్రియలో భాగంగా బిఎల్ఓలు సేకరించిన ఎస్ఐఆర్ ఫారాలను క్షుణ్ణంగా ధ్రువీకరించి, సంబంధిత వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఫారాల పరిశీలన, ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను వేగవంతం చేసి, నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. విధులలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని, అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని తెలిపారు. ఈ-పంచాయతీ పోర్టల్ ద్వారా నిరుద్యోగ యువత నమోదు కోసం అందిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం ధ్రువీకరించి, అర్హులైన వారికి సంబంధిత సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పన్నుల వసూళ్లను లక్ష్యాలకు అనుగుణంగా చేపట్టాలని, పంచాయతీ ఆదాయ వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ, గ్రామ అభివృద్ధి పనులకు అవసరమైన నిధుల సమీకరణపై దృష్టి సారించాలని తెలిపారు. పశు వైద్యశాల సందర్శించి అందిస్తున్న సేవలను పరిశీలించారు. పశుపోషకులకు అవసరమైన పశువైద్య సేవలు సకాలంలో అందేలా చూడాలని సిబ్బందికి సూచించారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న వి.ఓ. నూతన భవనాలను పరిశీలించి, నిర్మాణ పనులలో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులను పూర్తి చేయాలని తెలిపారు. ఈ పర్యటనలో మండల తహసిల్దార్ సునీల్ పాండే, దేవాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ సిడాం రాందాస్, గ్రామ పంచాయతీ అధికారులు, బూత్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి అనుగ్రహం చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలి

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 13:** చందుర్తి మండలం రామన్నపేట తిమ్మాపూర్ ఆశిరెడ్డిపల్లి ఏర్పాటు చేసిన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన చల్మెడ లక్ష్మీనరసింహారావు

దేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం రామన్నపేట తిమ్మాపూర్ ఆశిరెడ్డిపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆయన భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు చేసి ప్రజలందరిపై దుర్గామాత కరుణాకటాక్షాలు ఉండాలని ప్రార్థించారు ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని రైతులు పాడిపంటలతో సుభిక్షంగా



ఉండాలని ఆకాంక్షించారు

దేవి నవరాత్రి ఉత్సవాలు భక్తి ఆధ్యాత్మికతకు ప్రతీకలని ఇలాంటి పండుగలు ప్రజల మధ్య ఐక్యతను సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు అమ్మవారి ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా ఉండాలని ప్రజలందరికీ మంచి జరగాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య సర్పంచ్ లు కాపిల్ల శంకర్ పోతరాజు భారతి నగేష్ సీనియర్ నాయకులు తిప్పని శ్రీనివాస్ కిషన్ రావు దప్పుల అశోక్ చిలకపెంటయ్య రమేష్ గౌడ్ సమీర్ ఆశిరెడ్డిపల్లి నాయకులు బొజ్జ దేవరాజు ఏక్కల దేవి మహేందర్ బత్తుల కమలాకర్ ప్రసాద్ దుమ్ము ఆనంద్ ఇస్మాయిల్ రమేష్ తిరుపతి పటేల్ మల్లయ్య రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.

# దసరా సెలవులలోనూ హెల్త్‌కేర్ విద్యార్థులకు వృత్తి విద్యా శిక్షణ...

**•సమగ్ర శిక్ష అభియాన్‌లో భాగంగా ఆసుపత్రులలో ప్రాక్టికల్ శిక్షణ..**

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 13:** మండల పరిధిలోని బొత్తలపాలెం తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల బొత్తలపాలెంకు చెందిన హెల్త్‌కేర్ విద్యార్థులు దసరా సెలవులలోనూ ఆసుపత్రులలో వృత్తి విద్యా శిక్షణ పొందుతున్నారు,సమగ్ర శిక్ష అభియాన్‌లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలలలో ప్రవేశపెట్టిన వృత్తి విద్యా కోర్సుల ద్వారా విద్యార్థులకు ప్రాయోగిక పరిజ్ఞానాన్ని అందిస్తున్నారు,ఇట్టి శిక్షణలో భాగంగా విద్యార్థులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,నర్సింగ్




హోమ్‌లు,ఆసుపత్రులలో వైద్య సేవలను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ రోగుల సంరక్షణ,వైద్య పరికరాల వినియోగం,ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు,రోగులకు అవసరమైన సేవలు వంటి అంశాలను నేర్చుకుంటున్నారు,తరగతి గదిలో నేర్చుకున్న పాఠాలను ఆచరణలో పెట్టడం ద్వారా తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకుంటున్నారు,ప్రభుత్వం ప్రవేశపెట్టిన వృత్తి విద్యా కోర్సులు విద్యార్థులకు భవిష్యత్తులో ఉపాధి అవకాశాలను కల్పించడంతో పాటు స్వయం ఉపాధి సాధించేందుకు తమ కాళ్లపై తాము నిలబడేందుకు విద్యార్థుల్లో వృత్తి నైపుణ్యాలను పెంపొందించి భవిష్యత్తులో నిరుద్యోగ సమస్యను తగ్గించే లక్ష్యంతో ప్రభుత్వ విద్యాసంస్థల్లో వృత్తి విద్యకు ప్రాధాన్యత ఇస్తుండటంతో ఇట్టి కార్యక్రమాన్ని బొత్తలపాలెం తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ పోతురాజు నరహరి హెల్త్‌కేర్ ట్రైనర్ దుర్గ నిరంతరం పర్యవేక్షిస్తూ విద్యార్థులకు తగిన మార్గదర్శకత్వం అందిస్తున్నారు,విద్యార్థులు ఆసక్తితో శిక్షణలో పాల్గొంటూ భవిష్యత్తులో ఆరోగ్య రంగంలో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని వారు ఆకాంక్షించారు.

# ప్రభుత్వ పాఠశాలలో క్రీడా గ్రౌండ్ కబ్జా

**- నిలదీసిన గ్రామస్తులు**



**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 13:** కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామంలో ప్రభుత్వ హై స్కూల్ పాఠశాల ఆవరణంలో 5.20 ఎకరాల కాంపౌండ్ వాల్ ఉండగా కాంపౌండ్ వాల్ కుల కొట్టి దాదాపు 1000 గజాలు లోపలికి జరిపి కొత్త కాంపౌండ్ వాళ్ళు నిర్మిస్తున్నారు.తర్నికల్ గ్రామస్తులు పూర్వ విద్యార్థులు ఈ సమాచారాన్ని తెలుసుకొని పాఠశాల హెడ్మాస్టర్ ను నిలదీయగా తర్నికల్ సర్పంచ్ చెన్ రెడ్డి వరలక్ష్మి వారి భర్త పవన్ కుమార్ రెడ్డి గోడ కూలగొట్టడం జరిగిందని చెప్పారు మరియు టేకు చెట్లను వేపచెట్లులను కొట్టివేయడం జరిగింది.పూర్వ విద్యార్థులు గ్రామస్తులు పాఠశాలకు సంబంధించిన కాంపౌండ్ వాళ్ళు ఎవ్వరూ కూలగొట్టకూడదు అని హెడ్మాస్టర్ కు వినతి పత్రం అందించారు. ఉపాధ్యాయులు ధర్మేందర్రావుకు అక్రమంగా పారి గోడలు పనులను పట్టడం నిలిపి వేస్తామని చెప్పడం జరిగింది.మళ్లీ పవన్ కుమార్ రెడ్డి. హెడ్మాస్టర్ ధర్మేందర్రావు.వారి అనుచరుల తో గోడపనులను మళ్లీ నిర్మించడానికి పనులు ప్రారంభించారు.మళ్లీ ఎందుకు ప్రారంభిస్తున్నారు అని మల్ల తెల్లారి రోజు గ్రామస్తులు పూర్వ విద్యార్థులు అడగగా నేను అట్లే నిర్మిస్తాను చెట్లను కూడా కొట్టివేస్తాను ఏం చేసుకుంటారో చేసుకోండి నా ఇష్టం వచ్చినట్టు నేను కడతాను నా ఇష్టారాజ్యం నాది అని పవన్ కుమార్ రెడ్డి. ఉప సర్పంచ్ ఎ భాస్కర్ వారి అనుచారు తో మళ్ళి గోడ పనులు ప్రారంభించడం మొదలుపెట్టారు.ఈ సందర్భంగా తర్నికల్ గ్రామ ప్రజలు మా పాఠశాల ఆట స్థలాలను ఎవరు కూడా కుల కుట్టకూడదు చెట్లను కోట్టకూడదు అని కోరుతూ ఎంఈఓ కు ఎంపీడీవోకు ఎమ్మార్వోకు వినతి పత్రం అందించారు. ఎమ్మార్వో ఎంపీడీవో అనుకూలంగా స్పందించి గ్రామస్తులకు అండగా ఉంటామని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల కమిటీ మెంబర్ గొడుగు పరమేష్.గోరేటి చెన్నయ్య.ఎండి రుక్మొద్దీన్.వనం వీరస్వామి.సురేందర్ గౌడ్.టైలర్ సురేష్ గౌడ్.చంద్రయ్య.గొడుగు భానుచందర్.బాచ్చలకూర శ్రీశైలం.కిరణ్ కుమార్ రెడ్డి.బి మాణిక్యరావు.కే అరవింద్.బి ప్రశాంత్ గౌడ్.పేరే కృష్ణ.నబి ం ్ స ా ల ్ . ం ్ వి . అ ి ా ద . ్ య . వెంకటేష్.మహేందర్.హుస్సేన్.రాజు.వెంకటేష్.శ్రీకాంత్ .బాలస్వామి.నవీన్ గౌడ్.శివ కృష్ణ.సురేందర్. దస్తగిరి.రవి.బాలకృష్ణ.భాను గౌడ్.కిరణ్.వీరయ్య.పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దేవత్ పల్లిలో అమ్మవారి బంగారు ముక్కుపుడక టోకెన్ డ్రా



**•రూ.501తో టోకెన్ అక్టోబర్ 22న ముఖ్య అతిథి సమక్షంలో డ్రా**

**•టోకెన్లు పూర్తి వివరాల కోసం నిర్వాహకులను సంప్రదించండి**

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 13:** నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం దేవత్ పల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో యువశక్తి అసోసియేషన్ ఆధ్వర్యంలో అమ్మవారి బంగారు ముక్కుపుడక టోకెన్ డ్రా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.అమ్మవారి ఆశీస్సులతో నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో భాగంగా రూ.501 చెల్లించి టోకెన్ పొందే అవకాశం కల్పిస్తున్నట్లు అసోసియేషన్ నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 22వ తేదీన ముఖ్య అతిథి సమక్షంలో డ్రా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

### రూ.501తో టోకెన్ పొందే అవకాశం

యువశక్తి అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమం గ్రామంలో ఆసక్తిని కలిగిస్తోంది. రూ.501 చెల్లించి టోకెన్ పొందిన వారిలో డ్రా ద్వారా విజేతను ఎంపిక చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ డ్రాలో అమ్మవారి బంగారు ముక్కుపుడకను బహుమతిగా అందించనున్నట్లు పేర్కొన్నారు.టోకెన్ తీసుకోవాలనుకునే ఆసక్తి ఉన్నవారు నిర్వాహకులను సంప్రదించి కార్యక్రమానికి సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకోవాలని సూచించారు.

### అక్టోబర్ 22న ముఖ్య అతిథి సమక్షంలో డ్రా

ఈ నెల 22వ తేదీన ముఖ్య అతిథి సమక్షంలో డ్రా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమానికి సంబంధించిన నిబంధనలు విజేత ఎంపిక విధానం డ్రా నిర్వహించే ప్రదేశం సమయం వంటి వివరాలను ముందుగానే తెలియజేయనున్నట్లు పేర్కొన్నారు.డ్రాలో పాల్గొనే వారు తమ టోకెన్లను భద్రంగా ఉంచుకోవాలని సూచించారు.

### అమ్మవారి ఆశీస్సులతో కార్యక్రమం

గ్రామ ప్రజలందరిపై అమ్మవారి కృపాకటాక్షాలు ఉండాలని ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు.గ్రామంలో ఐక్యత సోదరభావం




పెంపొందించేలా కార్యక్రమాలను నిర్వహించాలనే ఉద్దేశంతో యువశక్తి అసోసియేషన్ ముందుకు వచ్చినట్లు పేర్కొన్నారు.

### బంగారు ముక్కుపుడక వివరాలు తెలుసుకోవాలి

టోకెన్ తీసుకునే ముందు బహుమతిగా అందించే బంగారు ముక్కుపుడక బరువు నాణ్యత బంగారం స్వచ్ఛత విజేత ఎంపిక విధానం డ్రా నిబంధనలు బహుమతి అందజేసే ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలను నిర్వాహకుల వద్ద తెలుసుకోవాలని సూచించారు.అలాగే డ్రా తేదీ సమయం వేదిక వివరాలను నిర్ధారించుకోవాలని తెలిపారు.

### టోకెన్లు పూర్తి వివరాల కోసం సంప్రదించండి

దేవత్‌పల్లి గ్రామంలో యువశక్తి అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న అమ్మవారి బంగారు ముక్కుపుడక టోకెన్ డ్రా కు సంబంధించిన వివరాలు టోకెన్ల లభ్యత ఇతర నిబంధనల గురించి తెలుసుకోవడానికి కింది ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చని నిర్వాహకులు తెలిపారు.

యువశక్తి అసోసియేషన్ నిర్వాహకుల ఫోన్ నంబర్లు
9959630670
8143115112
7207040904
6301039475
పై నంబర్ల ద్వారా టోకెన్ కు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకోవాలని నిర్వాహకులు సూచించారు

# కోర్టుకు డుమ్మా కొట్టిన నిందితుడు అరెస్ట్ 14 రోజుల రిమాండ్

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 13:** కోర్టు విచారణకు వరుసగా గైర్హాజరవుతూ తప్పించుకు తిరుగుతున్న నిందితుడిని దేవరకొండ ఎక్సైజ్ పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారుఎక్సైజ్ ఎస్ హెచ్ ఓ తెలిపిన వివరాల ప్రకారం నల్గొండ జిల్లా, గుండ్లపల్లి మండలం, కుందేల్ బాయి తండాకు చెందిన కత్రావత్ బాలు, తండ్రి హర్య పై 2021లో దేవరకొండ ఎక్సైజ్ స్టేషన్‌లో గుడుంబా కేసు నమోదైంది. ఈ కేసు ప్రస్తుతం తుది తీర్పు దశకు చేరుకుంది.శిక్ష పడుతుందనే భయంతో నిందితుడు ఉద్దేశపూర్వకంగా 10 సార్లు కోర్టు వాయిదాలకు హాజరుకాకుండా పరారయ్యాడు. దీంతో దేవరకొండ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు అతనిపై నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది.కోర్టు ఆదేశాలతో రంగంలోకి దిగిన ఎక్సైజ్ బృందం మంగళవారం నిందితుడిని అదుపులోకి తీసుకుంది తనిఖీల్లో అతని వద్ద గుడుంబా తయారీకి నిల్వ ఉంచిన నల్లబెల్లం స్వాధీనం చేసుకున్నారు.అనంతరం నిందితుడిని కోర్టులో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించారు



# ప్రతికూల వాతావరణంలోనూ సోయాబీన్ అధిక దిగుబడి

**ఎన్‌ఆర్‌సీ 268, ఎన్‌ఆర్‌సీ 270 రకాలతో హెక్టారుకు సుమారు 20 క్వింటాళ్లు**



**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 13:** ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ మెరుగైన సోయాబీన్ రకాలు ఆశాజనక దిగుబడిని కనబరిచాయి. ఇండోర్‌లోని భారత వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఏఆర్)--జాతీయ సోయాబీన్ పరిశోధనా సంస్థ అభివృద్ధి చేసిన ఎన్‌ఆర్‌సీ 268, ఎన్‌ఆర్‌సీ 270 రకాలు హెక్టారుకు సుమారు 20 క్వింటాళ్ల దిగుబడి ఇచ్చే అవకాశమున్నట్లు ప్రాథమిక గణాంకాలు వెల్లడించాయి. అక్టోబర్ 9న సంస్థ నిర్వహించిన సోయాబీన్ పంట కోత దినోత్సవంలో ఈ రెండు రకాల దిగుబడి సామర్థ్యాన్ని పరిశీలించారు. ఒక్కో రకాన్ని సాగు చేసిన ఒక్కో ఎకరం విస్తీర్ణంలో పంట కోసి సేకరించిన వివరాల ఆధారంగా హెక్టారుకు దిగుబడిని అంచనా వేశారు. ప్రస్తుతం దేశంలో సోయాబీన్ సగటు ఉత్పాదకత హెక్టారుకు సుమారు 10--11 క్వింటాళ్లుగా ఉన్న నేపథ్యంలో ఈ ప్రాథమిక ఫలితాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. జాతీయ సోయాబీన్ పరిశోధనా సంస్థ, అఖిల భారత సమన్వయ సోయాబీన్ పరిశోధనా ప్రాజెక్టు ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా చేపట్టిన పరిశోధనలు, ప్రయోగాల ప్రకారం మెరుగైన విత్తన రకాలు, తగిన సాగు సాంకేతికతలను అనుసరిస్తే హెక్టారుకు 15--20 క్వింటాళ్ల దిగుబడి సాధించవచ్చు. అనుకూల పరిస్థితుల్లో ఇది సుమారు 22--25 క్వింటాళ్ల వరకు చేరే అవకాశముంది. ఈ ప్రాథమిక ఫలితాలను వ్యవసాయ పరిశోధన, విద్యా విభాగం (డేర్) కార్యదర్శి, ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎం.ఎల్. జాట్ ప్రశంసించారు. దేశంలో సోయాబీన్ ఉత్పాదకత పెంపునకు మెరుగైన రకాలు, శాస్త్రీయ సాగు పద్ధతులు కీలకమని పేర్కొన్నారు. ఈ ఏడాది ప్రతికూల వాతావరణంలోనూ హెక్టారుకు సుమారు 20 క్వింటాళ్ల దిగుబడి సూచనలు కనిపించడం ప్రోత్సాహకరమన్నారు.

దిగుబడి గణాంకాల శాస్త్రీయ విశ్లేషణ భవిష్యత్ పరిశోధన వ్యూహాలకు దిశానిర్దేశం చేస్తుందని తెలిపారు. పంట కోత సందర్భంగా సేకరించిన వివరాలను ఒకే ఏడాది దిగుబడి అంచనాకు పరిమితం చేయకుండా, దీర్ఘకాలికంగా విశ్లేషించాల్సిన అవసరముందని సంస్థ డైరెక్టర్ పేర్కొన్నారు. అనేక సంవత్సరాల గణాంకాలను క్రమబద్ధంగా సేకరించడం ద్వారా వివిధ ప్రాంతాలు, విత్తన రకాలు, సాగు పరిస్థితుల్లో ఉత్పాదకత మార్పులను అర్థం చేసుకోవచ్చన్నారు. పరిశోధనలు, సాంకేతికత విస్తరణ కార్యక్రమాల ప్రభావాన్ని అంచనా వేయడానికీ ఈ సమాచారం ఉపయోగపడుతుందని వివరించారు. అధిక దిగుబడినిచ్చే రకాలు, శాస్త్రీయ సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించేందుకు సంస్థ ఇటువంటి కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తోంది. తాజా పంట కోత గణాంకాలను మరింత విశ్లేషించి, ఆయా రకాల పనితీరు, సాగు పరిస్థితుల ప్రభావంపై స్పష్టమైన అంచనాలు రూపొందించనున్నట్లు సంస్థ తెలిపింది.

# వికసిత్ భారత్‌కు పటిష్ఠ గణాంక వ్యవస్థ కీలకం

**డేటా నాణ్యతపైనే నిర్ణయాలు, అభివృద్ధి ఫలితాలు ఆధారపడి ఉంటాయి: పి.కె. మిశ్రా**

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 13:** 'వికసిత్ భారత్--2047' లక్ష్యాన్ని సాధించేందుకు విశ్వసనీయమైన, పటిష్ఠమైన గణాంక వ్యవస్థ అవసరమని ప్రధానమంత్రి ముఖ్య కార్యదర్శి డాక్టర్ పి.కె. మిశ్రా పేర్కొన్నారు. గణాంకాలు కేవలం పరిపాలనా అవసరం మాత్రమే కాకుండా దేశానికి వ్యూహాత్మక సంపద అని స్పష్టం చేశారు. కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ (ఎంఓఎస్‌పీఐ) ఆధ్వర్యంలో మంగళవారం న్యూఢిల్లీలో నిర్వహించిన రాష్ట్రాల ప్రణాళిక, ఆర్థిక, ఐటీ శాఖల కార్యదర్శుల సదస్సు ప్రారంభ సమావేశంలో ఆయన కీలకోపన్యాసం చేశారు.

దేశ అభివృద్ధి ప్రయాణంలో గణాంకాలు, డేటా, సాంకేతికత, ప్రణాళిక, పాలన పరస్పరం అనుసంధానమై ఉన్నాయని మిశ్రా తెలిపారు. రాష్ట్రాలు, జిల్లాల్లో అభివృద్ధి పురోగతిని కొలవడం, విధానాల ఫలితాలను అంచనా వేయడం, లోటుపాట్లను గుర్తించడం, ప్రజా వనరులు నిర్దేశిత ఫలితాలను అందిస్తున్నాయో తెలుసుకోవడంలో గణాంక వ్యవస్థ కీలకమన్నారు. సరిగ్గా కొలవలేని అంశాలను సమర్థంగా నిర్వహించడం, సుస్థిర మార్పు సాధించడం కష్టమని పేర్కొన్నారు.

భారత ఆర్థిక వ్యవస్థలో డిజిటలీకరణ, వ్యవస్థీకరణ, పరస్పర అనుసంధానం పెరుగుతున్న నేపథ్యంలో గణాంక పద్ధతులూ మారాలని సూచించారు. 2022--23ను ఆధార సంవత్సరంగా తీసుకున్న కొత్త జాతీయ ఖాతాల శ్రేణి, నవీకరించిన వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ), పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపీ) శ్రేణులు మారుతున్న ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా గణాంకాలను రూపొందించడంలో ముఖ్యమైన అడుగులని తెలిపారు.

దేశ అభివృద్ధిలో రాష్ట్రాల పాత్ర ప్రధానమని, విధానాల అమలు, ఆర్థిక కార్యకలాపాలు, ప్రజలకు అభివృద్ధి ఫలితాలు అందడం రాష్ట్రస్థాయిలోనే జరుగుతాయని మిశ్రా అన్నారు. అధికారిక గణాంకాల నాణ్యత పెంపునకు రాష్ట్ర గణాంక వ్యవస్థల సంస్థాగత సామర్థ్యాన్ని బలోపేతం చేయడంతోపాటు కేంద్ర--రాష్ట్ర సమన్వయాన్ని మరింత మెరుగుపరచాలని పిలుపునిచ్చారు.

కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్, భౌగోళిక సమాచార వ్యవస్థలు, ఉపగ్రహ చిత్రాలు, అధునాతన విశ్లేషణలు గణాంకాల సకాల లభ్యత, కచ్చితత్వం, ఉపయోగాన్ని పెంచగలవని వివరించారు. అయితే అవి నాణ్యమైన గణాంకాలకు ప్రత్యామ్నాయం కాలేవని స్పష్టం చేశారు. వేగం కోసం కచ్చితత్వాన్ని, డేటా వినియోగం కోసం గోప్యతను రాజీపడకూడదన్నారు. సాంకేతికత వినియోగంలో పారదర్శకత, భద్రత, జవాబుదారీతనం పాటించాలని సూచించారు.

గణాంకాలు సహకార సమాఖ్య వ్యవస్థను బలోపేతం చేస్తాయని మిశ్రా పేర్కొన్నారు. కేంద్రం, రాష్ట్రాలు ఫలితాలను పోల్చుకోవడానికి, ఉత్తమ పద్ధతులను గుర్తించడానికి, ప్రాంతీయ వ్యత్యాసాల నుంచి నేర్చుకోవడానికి ఇవి ఉపయోగపడతాయన్నారు. 2047 లక్ష్యం వైపు సాగుతున్నప్పుడు జాతీయ సగటు గణాంకాలతో సరిపెట్టుకోకుండా రాష్ట్ర, జిల్లా, స్థానిక స్థాయిల్లో సమగ్ర వివరాలు సేకరించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

# ఖైరతాబాద్ ఉప ఎన్నికపై జనసేనలో ఆసక్తికర చర్చ..
# పవన్ సన్నిహిత పారిశ్రామికవేత్తకు అవకాశం దక్కేనా

**కూటమితో సంబంధం లేకుండా సొంతంగా పోటీ చేసే యోచనలో జనసేన తెలంగాణలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా వ్యూహరచన!లి**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 13:** తెలంగాణ రాజకీయాల్లో ఖైరతాబాద్ అసెంబ్లీ ఉప ఎన్నిక అంశం ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ ఎన్నికలో జనసేన పార్టీ అనుసరించబోయే వ్యూహం, అభ్యర్థి ఎంపికపై రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు సన్నిహితంగా ఉండే ఓ ప్రముఖ పారిశ్రామికవేత్తను ఖైరతాబాద్ బరిలోకి దింపే అవకాశం ఉందనే ప్రచారం ప్రస్తుతం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే, ఈ ప్రచారంపై పార్టీ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

**సొంతంగా పోటీ చేసే ఆలోచనలో జనసేన**

తెలంగాణలో పార్టీని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో జనసేన అడుగులు వేస్తోందనే చర్చ రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఖైరతాబాద్ ఉప ఎన్నికను పార్టీకి ఒక అవకాశంగా మలుచుకోవాలనే ఆలోచన ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. కూటమి రాజకీయాలకు అతీతంగా సొంతంగా పోటీ చేయడం ద్వారా తెలంగాణలో జనసేనకు ఉన్న ప్రజాదరణను అంచనా వేసుకోవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, పార్టీ నిజంగా స్వతంత్రంగా పోటీ చేయాలని నిర్ణయించుకుందా? అన్నది స్పష్టత రావాల్సిన అంశమే.

**పవన్‌కు సన్నిహిత పారిశ్రామికవేత్తకు ఛాన్స్**

ఖైరతాబాద్ అభ్యర్థిగా పవన్ కళ్యాణ్‌కు సన్నిహితంగా ఉండే, జనసేనలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న ఓ పారిశ్రామికవేత్త పేరు తెరపైకి వస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. సాఫ్ట్‌వేర్, వ్యాపార రంగాల్లో అనుభవం ఉన్న వ్యక్తిని ఎన్నికల బరిలోకి దింపితే పార్టీకి ప్రయోజనం చేకూరుతుందనే చర్చ జరుగుతున్నట్లు తెలుస్తోంది.

వ్యాపార రంగంలో సంపాదించిన అనుభవాన్ని ప్రజాసేవకు వినియోగించగల నాయకుడికి అవకాశం కల్పించడం ద్వారా అభివృద్ధి, ఉపాధి కల్పన, యువతకు అవకాశాలు వంటి అంశాలపై ప్రజల్లోకి వెళ్లవచ్చనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. అయితే, సదరు పారిశ్రామికవేత్త ఎవరు ఆయనకే టికెట్ ఖరారవుతుందా? అనే విషయాలపై ఇప్పటివరకు అధికారిక సమాచారం లేదు.

తెలంగాణలో పార్టీ విస్తరణకు ఉప ఎన్నిక కీలకమా

ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయంగా క్రియాశీలంగా ఉన్న జనసేన తెలంగాణలోనూ తన సంస్థాగత బలాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందనే చర్చ చాలాకాలంగా సాగుతోంది. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, యువతను ఆకర్షించడం, వివిధ సామాజిక వర్గాలకు చేరువ కావడం వంటి అంశాలు ఈ క్రమంలో కీలకంగా మారనున్నాయి.

ఖైరతాబాద్ వంటి రాజకీయ ప్రాధాన్యం ఉన్న నియోజకవర్గంలో పోటీ చేయడం ద్వారా పార్టీకి ప్రజల్లో ఎంతమేర మద్దతు ఉందో తెలుసుకునే అవకాశం ఉంటుందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. అభ్యర్థి ఎంపిక, ప్రచార వ్యూహం, స్థానిక నాయకత్వం సమన్వయం వంటి అంశాలు ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపే అవకాశముంది.

**అధిష్ఠానం నిర్ణయంపైనే ఉత్కంఠ**

ఖైరతాబాద్ ఉప ఎన్నికలో జనసేన పోటీ చేస్తుందా? చేస్తే కూటమి భాగస్వామ్యాల సమన్వయంతో ముందుకెళ్తుందా, లేక సొంతంగా బరిలోకి దిగుతుందా? అన్న ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో ఆసక్తిని పెంచుతున్నాయి. మరోవైపు, పవన్ కళ్యాణ్‌కు సన్నిహితంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతున్న పారిశ్రామికవేత్తకు అవకాశం దక్కుతుందా? అన్న అంశం కూడా చర్చనీయాంశంగా మారింది.

అయితే, అభ్యర్థి ఎంపిక నుంచి పోటీ నిర్ణయం వరకు ఈ అంశాలన్నీ ప్రస్తుతం ప్రచారం, రాజకీయ అంచనాల స్థాయిలోనే ఉన్నాయి. జనసేన అధిష్ఠానం నుంచి అధికారిక ప్రకటన వచ్చిన తర్వాతే పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది. రానున్న రోజుల్లో పార్టీ తీసుకునే నిర్ణయం ఖైరతాబాద్ ఉప ఎన్నికతో పాటు తెలంగాణలో జనసేన రాజకీయ భవిష్యత్తుపైనా ఆసక్తిని పెంచనుంది.

# చినిగిపోని.. తడిసినా చెడిపోని మీ సేవ సర్టిఫికెట్లు

**15 అత్యాధునిక భద్రతా ఫీచర్లతో కొత్త పేపర్**
**ఏళ్ల తరబడి భద్రంగా దాచుకునేలా ప్రత్యేక తయారీ**
**మీసేవలో జారీ చేసే సర్టిఫికెట్లకు ఇక లామినేషన్ పని లేదు**
**ప్రజాభవన్‌లో ప్రారంభించిన ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబులి----**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 13:** ప్రభుత్వ ధ్రువపత్రాల భద్రత, మన్నిక పెంచే దిశగా తెలంగాణ ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. చినిగిపోకుండా, నీళ్లు పడినా దెబ్బతినకుండా ప్రత్యేకంగా రూపొందించిన కొత్త మీ సేవ సర్టిఫికెట్ పేపర్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మంగళవారం ప్రారంభించారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే లు రాజ్ ఠాకూర్, విజయ రమణారావు, ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ (ఈఎస్డీ) కమిషనర్ టి. రవికిరణ్, అధికారులు, ప్రింటింగ్ ఏజెన్సీలు, సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

**15 అత్యాధునిక భద్రతా ఫీచర్లు**

కొత్త మీ సేవ సర్టిఫికెట్ పేపర్‌లో 15 అత్యాధునిక భద్రతా ఫీచర్లను పొందుపరిచారు. నకిలీ సర్టిఫికెట్ల తయారీ, అనధికార నకళ్లను అరికట్టేలా వీటిని రూపొందించారు. భద్రతా కారణాలతో ఈ ఫీచర్ల పూర్తి వివరాలను వెల్లడించడం లేదు. ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేసిన ఈ పేపర్ సులభంగా చినిగిపోదు. నీళ్లు పడినా త్వరగా దెబ్బతినదు. సాధారణ వినియోగం, మడతపెట్టడం, ఎక్కువ కాలం భద్రపరచడం వల్ల కలిగే నష్టాన్ని తగ్గిస్తుంది. దీంతో సర్టిఫికెట్లను ఏళ్ల తరబడి మంచి స్థితిలో దాచుకునే అవకాశం ఉంటుంది. సాధారణ పరిస్థితుల్లో వాటికి లామినేషన్ చేయించాల్సిన అవసరం కూడా తగ్గుతుంది.

**జీవితాంతం అవసరమయ్యే పత్రాలకు మరింత రక్షణలి**

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ జనన, మరణ ధ్రువపత్రాలతో పాటు విద్య, ఉద్యోగ, ఇతర అధికారిక అవసరాలకు ఉపయోగించే సర్టిఫికెట్లు ప్రజల జీవితంలో ఎంతో ముఖ్యమైనవని పేర్కొన్నారు. కొన్ని పత్రాలను జీవితాంతం భద్రంగా ఉంచుకోవాల్సి ఉంటుందన్నారు. అలాంటి ధ్రువపత్రాలు త్వరగా పాడవకుండా చూడటంతో పాటు వాటి విశ్వసనీయతను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రజలకు అందించే ప్రభుత్వ సేవల్లో నాణ్యత, భద్రత, సౌలభ్యాన్ని మరింత పెంచే దిశగా ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నామని మంత్రి వివరించారు. కొత్త సెక్యూరిటీ పేపర్‌తో సర్టిఫికెట్ల మన్నిక పెరగడంతో పాటు నకిలీలను అరికట్టేందుకు వీలవుతుందన్నారు. ప్రభుత్వ ధ్రువపత్రాలపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరుగుతుందని అభిప్రాయపడ్డారు.

**2011 నుంచి మీ సేవ సెక్యూరిటీ పేపర్**

తెలంగాణలో మీ సేవ కేంద్రాల ద్వారా ప్రజలకు అనేక రకాల ప్రభుత్వ సేవలు అందుతున్నాయి. 2011 నుంచి మీ సేవ సర్టిఫికెట్ల ముద్రణకు ప్రత్యేక సెక్యూరిటీ పేపర్‌ను వినియోగిస్తున్నారు. ఇప్పటివరకు ఉన్న పేపర్ స్థానంలో మరింత నాణ్యత, భద్రత, మన్నిక కలిగిన కొత్త పేపర్‌ను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. ముఖ్యంగా జనన, మరణ ధ్రువపత్రాలతో పాటు దీర్ఘకాలం భద్రపరచాల్సిన ఇతర ప్రభుత్వ పత్రాలకు ఇది ఎంతో ఉపయోగపడనుంది.

# ఢిల్లీలో కాలుష్య నియంత్రణకు మరిన్ని చర్యలు

**150 విద్యుత్ బస్సులు ప్రారంభం.. కొత్తగా 13 గాలి నాణ్యత పర్యవేక్షణ కేంద్రాలు**



**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 13:** దేశ రాజధానిలో వాయు కాలుష్య నియంత్రణ చర్యలను కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేందర్ యాదవ్, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా మంగళవారం క్షేత్రస్థాయిలో సమీక్షించారు. అధిక కాలుష్యం నమోదయ్యే ఆనంద్ విహార్ ప్రాంతంలో ఢిల్లీ ప్రభుత్వం చేపడుతున్న నివారణ చర్యలను పరిశీలించారు. అనంతరం శాస్త్రి పార్క్‌లోని ఢిల్లీ కాలుష్య నియంత్రణ కమిటీ (డీపీసీసీ) ఆధ్వర్యంలో పనిచేస్తున్న కృత్రిమ మేధ ఆధారిత సమీకృత కమాండ్ అండ్ కంట్రోల్ కేంద్రాన్ని సందర్శించారు.

ఈ సందర్భంగా ఆనంద్ విహార్‌లోని స్వామి వివేకానంద అంతర్రాష్ట్ర బస్ టెర్మినల్ వద్ద 150 కొత్త విద్యుత్ బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ఆనంద్ విహార్ ఐఎస్‌బీటీ, నంద్ నగ్రి డిపో, రోహిణి సెక్టార్--37 డిపో, నాంగ్లోయ్, కేశోపూర్ డిపోల్లో ప్రజల వినియోగానికి ఏర్పాటు చేసిన విద్యుత్ వాహన ఛార్జింగ్ కేంద్రాలను వర్చువల్‌గా ప్రారంభించారు.

ఢిల్లీ వ్యాప్తంగా డీపీసీసీ ఏర్పాటు చేసిన 13 కొత్త నిరంతర పరిసర గాలి నాణ్యత పర్యవేక్షణ కేంద్రాలను కూడా ప్రారంభించారు. ఈ కేంద్రాలను సమీకృత కమాండ్ అండ్ కంట్రోల్ కేంద్రంతో అనుసంధానించడం ద్వారా గాలి నాణ్యత పర్యవేక్షణను మరింత మెరుగుపరచనున్నారు.

విద్యుత్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించడం, ఆనంద్ విహార్‌లో కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టడం, గాలి నాణ్యత పర్యవేక్షణ వ్యవస్థను విస్తరించడంపై ఢిల్లీ ప్రభుత్వాన్ని భూపేందర్ యాదవ్ అభినందించారు.

కార్యక్రమంలో ఢిల్లీ పర్యావరణ, అటవీ, వన్యప్రాణి శాఖ మంత్రి మన్‌జిందర్ సింగ్ సిర్సా, రవాణా శాఖ మంత్రి డాక్టర్ పంకజ్ కుమార్ సింగ్, తూర్పు ఢిల్లీ ఎంపీ, కేంద్ర రోడ్డు రవాణా--రహదారుల శాఖ సహాయ మంత్రి హర్ష్ మల్హోత్రాతోపాటు కేంద్ర, ఢిల్లీ ప్రభుత్వాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పశుసంవర్ధక శాఖ కొత్త వెబ్‌సైట్ ప్రారంభం

**ప్రజలకు సులభంగా, పారదర్శకంగా సేవలు: కేంద్ర మంత్రి లలన్ సింగ్**



**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 13:** డిజిటల్ పాలనను బలోపేతం చేస్తూ కేంద్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ శాఖ (డీఏహెచ్‌డీ) పునరుద్ధరించిన వెబ్‌సైట్‌ను కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ అలియాస్ లలన్ సింగ్ మంగళవారం ప్రారంభించారు. కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ రూపొందించిన డిజిటల్ బ్రాండ్ ఐడెంటిటీ మాన్యువల్ (డీబీఐఎం) వెర్షన్ 3.0 ప్రమాణాలకు అనుగుణంగా ఈ వెబ్‌సైట్‌ను అభివృద్ధి చేశారు.

ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సులభంగా, పారదర్శకంగా అందించేందుకు ఈ వెబ్‌సైట్ కీలక ముందడుగని మంత్రి పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ 'డిజిటల్ ఇండియా', 'కనిష్ఠ ప్రభుత్వం--గరిష్ఠ పాలన' దృక్పథానికి అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. వెబ్‌సైట్ రూపకల్పనలో కృషి చేసిన శాఖ ఐటీ బృందం, జాతీయ సమాచార కేంద్రం (ఎన్ఐసీ)ను అభినందించారు. పశువుల ఆరోగ్యం, పశుసంవర్ధక పథకాలు, పాడి పరిశ్రమ అభివృద్ధి, పశు నిర్వహణతోపాటు శాఖ కార్యక్రమాలు, సేవల సమాచారాన్ని తెలుసుకునేందుకు కొత్త వెబ్‌సైట్‌ను వినియోగించుకోవాలని సంబంధిత వర్గాలకు మంత్రి సూచించారు. వినియోగదారులు సమాచారాన్ని సులభంగా వెతికేందుకు అధునాతన శోధన సదుపాయం కల్పించారు. 'భాషిణి' ద్వారా బహుభాషా సేవలు, వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా విభాగాలను చేరుకునే సౌలభ్యం, కేంద్రీకృత సమాచార నిర్వహణ వంటి ప్రత్యేకతలను అందుబాటులోకి తీసుకొచ్చారు. పశుసంవర్ధక మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి, రాష్ట్రీయ గోకుల్ మిషన్, జాతీయ పశుసంపద మిషన్, పశువుల ఆరోగ్యం--వ్యాధి నియంత్రణ కార్యక్రమం తదితర ప్రధాన పథకాల సమాచారాన్ని ఒకేచోట పొందేలా వెబ్‌సైట్‌ను రూపొందించారు. పథకాల వివరాలు, మార్గదర్శకాలు, సంబంధిత వనరులు, డిజిటల్ వేదికలను సులభంగా చేరుకునేందుకు ఇది ఉపయోగపడనుంది.

# భారత్--చెక్ రక్షణ పారిశ్రామిక సహకారం విస్తరణ

**రాజ్‌నాథ్ సింగ్‌తో చెక్ ఉప ప్రధాని కారెల్ హవ్లిచెక్ భేటీ**



**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 13:** భారత్, చెక్ రిపబ్లిక్ మధ్య రక్షణ పారిశ్రామిక సహకారాన్ని మరింత విస్తరించాలని ఇరు దేశాలు అంగీకరించాయి. కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మంగళవారం న్యూఢిల్లీలో చెక్ రిపబ్లిక్ మొదటి ఉప ప్రధాని, పరిశ్రమలు--వాణిజ్య శాఖ మంత్రి కారెల్ హవ్లిచెక్‌తో ద్వైపాక్షిక చర్చలు నిర్వహించారు.

ఈ సందర్భంగా రెండు దేశాల మధ్య రక్షణ పారిశ్రామిక సహకారానికి సంబంధించిన వివిధ అంశాలను సమీక్షించారు. ప్రస్తుతం కొనసాగుతున్న భాగస్వామ్యాలు, విజయవంతంగా ఏర్పాటైన పలు సంయుక్త సంస్థలపై ఇరువురు నేతలు సంతృప్తి వ్యక్తం చేశారు.

'మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మనిర్భర్ భారత్' కార్యక్రమాలను ప్రోత్సహించేలా భారత్--చెక్ సంయుక్త రక్షణ కమిటీ ఆధ్వర్యంలోనూ సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించారు.

# ప్రధాని జ్ఞాపికల వేలంలో ఉత్తరాఖండ్ ఆధ్యాత్మిక వైభవం

**27 జ్ఞాపికల్లో పుణ్యక్షేత్రాలు, జానపద కళలు.. ఆదాయం నమామి గంగేకు**

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 13:** దేవభూమిగా పేరొందిన ఉత్తరాఖండ్ ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వం ప్రధాని జ్ఞాపికల ఎనిమిదో విడత ఈ--వేలంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ప్రధానమంత్రికి బహుమతులుగా అందించిన వస్తువుల్లో ఉత్తరాఖండ్‌కు సంబంధించిన 27 జ్ఞాపికలు ఈ వేలంలో ఉన్నాయి. చిత్రాలు, ఛాయాచిత్రాలు, ఆలయ నమూనాలు, ఇతర స్మారక వస్తువులు రాష్ట్రంలోని విశ్వాసాలు, కళలు, ప్రాంతీయ ప్రత్యేకతలను ప్రతిబింబిస్తున్నాయి. వేలం ద్వారా సమకూరే ఆదాయాన్ని నమామి గంగే కార్యక్రమానికి వినియోగించనున్నారు.

ఈ సేకరణలో నాలుగు ఆలయ నమూనాలు ఉన్నాయి. శ్రీ కేదార్‌నాథ్ ధామ్‌కు చెందిన రెండు నమూనాలు, ఉఖీమఠ్‌లోని ఓంకారేశ్వర్ ఆలయ నమూనా, ముఖ్బాలోని గంగాజీ మందిర్ చెక్క నమూనా ఉత్తరాఖండ్ పుణ్యక్షేత్రాల ప్రాధాన్యాన్ని



చాటుతున్నాయి.

బద్రీనాథ్, కేదార్‌నాథ్, గంగోత్రి, యమునోత్రితో కూడిన చార్‌ధామ్ ఛాయాచిత్రం కూడా వేలంలో ఉంది. హరిద్వార్‌లోని మానసాదేవి చిత్రం, ఆది కైలాస పర్వత దృశ్యం, మహాసూ దేవత ఆలయ ప్రతిరూపం, ఎల్ఈడీ వెలుగులతో కూడిన కార్తిక్ స్వామి ఆలయ గాజు జ్ఞాపిక ఈ సేకరణకు మరింత ప్రత్యేకతను చేకూరుస్తున్నాయి. నారాయణ ఆశ్రమం, కుమావూ హిమాలయాల దృశ్యాలతో కూడిన చిత్రం అక్కడి ఆధ్యాత్మిక వాతావరణాన్ని ప్రతిబింబిస్తోంది.

ఉత్తరాఖండ్ సంప్రదాయ 'ఐపన్' కళతో రూపొందించిన గోడ గడియారం, దుర్గామాత కళాచిత్రం స్థానిక కళల్లో భక్తి భావానికి ఉన్న స్థానాన్ని తెలియజేస్తున్నాయి. ఏడు ఉత్తరాఖండీ, పహాడీ టోపీలు రాష్ట్ర ప్రాంతీయ గుర్తింపునకు ప్రతీకలుగా నిలుస్తున్నాయి.

ఉత్తరాఖండ్‌కు చెందిన బ్యాడ్మింటన్ క్రీడాకారుడు లక్ష్యసేన్ సంతకం చేసిన రాకెట్ కూడా ఈ వేలంలో ఉంది. ప్రధానంగా ఆధ్యాత్మిక, సాంస్కృతిక అంశాలతో కూడిన ఈ సేకరణలో అది రాష్ట్ర క్రీడా విజయాలకు ప్రాతినిధ్యం వహిస్తోంది.

ముఖ్బాలోని గంగాజీ మందిర్ నమూనా ఉత్తరాఖండ్ ఆధ్యాత్మిక జీవనంలో గంగానదికి ఉన్న ప్రాధాన్యాన్ని గుర్తుచేస్తోంది. ఈ జ్ఞాపికల వేలం ద్వారా వచ్చే ఆదాయం నమామి గంగే కింద గంగానది పునరుజ్జీవనం, పరిరక్షణకు తోడ్పడనుంది.

# సముద్ర నాచు సాగుతో తీరప్రాంతాలకు ఉపాధి

**సాంకేతికత, విలువ జోడింపుపై దృష్టి పెట్టాలి: కేంద్ర మత్స్యశాఖ కార్యదర్శి**

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 13:** సముద్ర నాచు సాగును విస్తరించి తీరప్రాంత ప్రజలకు సుస్థిర జీవనోపాధి అవకాశాలు కల్పించాలని కేంద్ర మత్స్యశాఖ కార్యదర్శి డాక్టర్ అభిలక్ష్ లిఖి సూచించారు. తమిళనాడులోని మండపం క్యాంప్ పరిధిలో ఉన్న మున్నైకాడు సముద్ర నాచు సాగు ప్రాంతాన్ని ఆయన సందర్శించారు. స్వయం సహాయక సంఘాలకు చెందిన సాగుదారులతో మాట్లాడి, సాగు పద్ధతులు, నిర్వహణ, పంట సేకరణ ప్రక్రియలను పరిశీలించారు.దేశంలో సముద్ర నాచు సాగును ప్రోత్సహించడం, తీరప్రాంత జీవనోపాధులను బలోపేతం చేయడం, ఉత్పత్తి నుంచి మార్కెటింగ్ వరకు విలువ గొలుసును అభివృద్ధి చేయడంలో భాగంగా ఈ పర్యటన చేపట్టారు. సాంకేతికత వినియోగం, ఉత్పత్తులకు విలువ



జోడించడం, స్థిరమైన ఉపాధి అవకాశాల కల్పనపై లిఖి దృష్టి సారించారు.

తమిళనాడులో అనుసరిస్తున్న మోనోలైన్ పద్ధతి, తెప్పల ఆధారిత సాగు విధానాలను రైతులు వివరించారు. సాగు, నిర్వహణ, పంట కోత పనులను ప్రదర్శించారు. సముద్ర నాచు సాగు ద్వారా సుస్థిర ఉపాధి అవకాశాలను సృష్టిస్తున్న మహిళా స్వయం సహాయక సంఘాల కృషిని కార్యదర్శి అభినందించారు.

ఉత్పత్తిని పెంచడంతోపాటు మరింత మంది రైతులను సంఘటిత సాగులో భాగస్వాములను చేయాలని సూచించారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన, ప్రధానమంత్రి మత్స్య కిసాన్ సమృద్ధి సహ యోజన తదితర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను వినియోగించుకోవాలని కోరారు.

పర్యటనకు ఒకరోజు ముందు మండపంలోని ఐసీఏఆర్--కేంద్ర సముద్ర మత్స్య పరిశోధనా సంస్థ ప్రాంతీయ కేంద్రంలో సముద్ర నాచు సాగుపై నిర్వహించిన సమావేశానికి లిఖి అధ్యక్షత వహించారు. సాగు కార్యక్రమాల పురోగతిని సమీక్షించి, ఉత్పత్తి విస్తరణ, విలువ జోడింపు, మార్కెట్ అనుసంధానాలను బలోపేతం చేసే చర్యలపై చర్చించారు.

# రంగుల వ్యర్థ జలాల శుద్ధికి పర్యావరణహిత సాంకేతికత

**మెషిన్ లెర్నింగ్ సాయంతో పనిచేసే నానోఫైబర్ ఫిల్టర్ అభివృద్ధి**

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 13:** పరిశ్రమల నుంచి వెలువడే రంగులతో కలుషితమైన వ్యర్థ జలాలను శుద్ధి చేసేందుకు మొహాలీలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నానో సైన్స్ అండ్ టెక్నాలజీ (ఐఎన్‌ఎస్‌టీ) పరిశోధకులు పర్యావరణహిత సాంకేతికతను అభివృద్ధి చేశారు. సహజ వనరులతో తయారు చేసిన జింక్ ఆక్సైడ్ నానోకణాలను, జీవవిఘటనకు అనుకూలమైన పాలీలాక్టిక్ యాసిడ్ (పీఎల్ఏ) నానోఫైబర్లతో అనుసంధానించి బహుళ ప్రయోజన ఫిల్టర్‌ను రూపొందించారు. దీనికి మెషిన్ లెర్నింగ్ సాంకేతికతను తోడుగా వినియోగించారు.

ముఖ్యంగా వస్త్ర పరిశ్రమల నుంచి విడుదలయ్యే కొన్ని సేంద్రీయ రంగులు విషపూరితంగా ఉండటంతోపాటు సహజంగా విచ్ఛిన్నం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. ఇవి పర్యావరణానికి సవాలుగా మారుతున్న నేపథ్యంలో సుస్థిర శుద్ధి విధానాల అవసరాన్ని ఈ పరిశోధన దృష్టిలో పెట్టుకుంది.

ప్రస్తుతం ఉపయోగిస్తున్న అధిశోషణం, అవక్షేపణం, మలినాలను గుంపులుగా చేసి వేరుచేసే పద్ధతులు కాలుష్య పదార్థాలను నీటి నుంచి తొలగించగలిగినా, వాటిని పూర్తిగా విచ్ఛిన్నం చేయకపోవచ్చు. అధిక స్థిరత్వం కలిగిన రంగుల విషయంలో జీవశుద్ధి ప్రక్రియ కూడా నెమ్మదిగా సాగుతుంది. కాంతి శక్తితో కాలుష్య పదార్థాలను విచ్ఛిన్నం చేసే 'ఫొటోక్యాటలిసిస్' దీనికి ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతుంది.

అయితే సంప్రదాయ ఫొటోక్యాటలిటిక్ విధానాల్లో నానోకణాలను తిరిగి సేకరించడం, శుద్ధి చేసిన నీటి నుంచి వేరుచేయడం, తగినంత కాంతి అందుబాటులో ఉండటం వంటి సమస్యలు ఉన్నాయి. వీటిని అధిగమించేందుకు పరిశోధకులు రంధ్రాలతో కూడిన పీఎల్ఏ నానోఫైబర్లలో జింక్ ఆక్సైడ్ కణాలను స్థిరపరిచి, కాంతితోపాటు యాంత్రిక ప్రకంపనలను వినియోగించారు.

ఈ ప్రకంపనల వల్ల ఏర్పడే పైజోఎలక్ట్రిక్ ప్రభావం, కాంతి ద్వారా ఉత్పన్నమయ్యే ఎలక్ట్రాన్లు--హోల్స్ తిరిగి కలిసిపోవడాన్ని తగ్గిస్తుంది. తద్వారా కాలుష్య పదార్థాలను విచ్ఛిన్నం చేయడంలో సహాయపడే క్రియాశీల పదార్థాల ఉత్పత్తి పెరుగుతుంది.

కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ పరిధిలోని స్వయంప్రతిపత్తి సంస్థ అయిన ఐఎన్‌ఎస్‌టీ చేపట్టిన ఈ పరిశోధన వివరాలు 'అడ్వాన్స్‌డ్ ఫంక్షనల్ మెటీరియల్స్' జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. రంగులతో కలుషితమైన వ్యర్థ జలాల శుద్ధికి ఈ సాంకేతికత పర్యావరణహిత మార్గాన్ని అందించే అవకాశముంది.

# రేపు ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరం..

**- ప్రజలు సద్వినియం చేసుకోవాలి : కవిత పృథ్వీరాజ్, అడపా చంద్రమౌళి**

**హైదరాబాద్ అక్టోబర్13 (ట్రైనెట్ న్యూస్):** ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సేవ సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగం గా ఈ నెల 15వ తేదీన ఉచిత వై ద్య శిబిరం, రక్తదాన శిబిరం ని ర్వహించనున్నారు. నలువాల కవిత పృథ్వీరాజ్, మాజీ కార్పొరేటర్ అడపా చంద్రమౌళి సంయుక్త ఆధ్వర్యంలో శ్రీకర హాస్పిటల్స్ సేవా భారతి నేతృత్వంలో ఈనెల 15వ తేదీ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అంబర్ పేట శివంరోడ్డులోని ఏటిఐ క్యాంపస్ లో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మంగళవారం వారు ఒక ప్రకటనలో తెలిపారు. నగ రంలోని నిరు పేదలకు నాణ్యమైన వైద్య సేవల ను అందుబాటులోకి తీసుకురావడమే శిబిరం లక్ష్యమన్నారు.



ఆర్థిక పరిస్థితుల కారణంగా వైద్య సేవలకు దూరమవు తున్న నిరుపేదలకు ఈ శిబిరం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపా రు. వైద్య శిబిరంలో బీపీ, షుగర్ వివిధ వైద్య పరీక్షలు, నిపుణుల సలహా లు, అవసర మైన చికిత్స, మం దుల పంపిణీ వంటి సేవలను ఉచితంగా అందించనున్నట్లు వివరించారు. ఈ మెగా వైద్య శిబిరం కార్యక్రమానికి కేంద్రమం త్రి కిషన్ రెడ్డి సతీమణి కావ్య కిషన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్ గౌతమ్ రావు పలువురు బిజెపి నాయకులు హాజరవనున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశా న్ని సద్వినియోగం చేసుకుని ఉ చిత వైద్య సేవలు పొందాలని, అలాగే ఈ కార్యక్ర మంలో భారతీయ జనతా పార్టీ నాయకు లు, కార్యకర్తలు, స్వచ్ఛంద కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# మహాత్మాగాంధీ జాతీయ శాంతి అవార్డు--2026 అందుకున్న డాక్టర్ కుక్కమూడి ప్రసాద్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలం ముటుకూరు గ్రామానికి చెందిన దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు మరియు పిసిఆర్,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్, పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ అలియాస్ (ప్రసాదరావు)కు మహాత్మా గాంధీ జాతీయ పీస్ అవార్డు (మహాత్మా గాంధీ జాతీయ శాంతి అవార్డు)-2006 వచ్చిందని ఆయన పత్రికా విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం మార్కాపురం జిల్లా ప్రెస్ క్లబ్ నందు గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు

మహాత్మా గాంధీ జాతీయ పీస్ రావడం జరిగిందని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి తెలంగాణా హైకోర్ట్ సీనియర్ సూపరింటెండెంట్ విశ్వ సాహిత్య వేదిక తెలంగాణ మహిళా ఛైర్ పర్సన్ పివిపి అంజనీ కుమారి మరియు గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ ఫౌండర్ గొట్టెముక్కల చెన్నకేశవులు చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోవటం జరిగిందని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనకు తలపాగ, టోపీ పెట్టి శాలువాలతో ఘనంగా సత్కరించి అవార్డు తో పాటు సర్టిఫికెట్, మెమొంటో వారు




అందజేశారని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ.. గత 20 సంవత్సరముల నుండి సామాజిక కార్యకర్తగా, సంఘసంస్కర్తగా,దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా, ప్రస్తుతం పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గా సమాజంలో అట్టడుగు వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేద ప్రజలకు, అనాథలకు స్వచ్ఛందంగా అందిస్తున్న నా సేవలను గుర్తించి

నా సేవలకు గాను నాకు ఈ అవార్డు అందజేసినందుకు పివిపి అంజనీ కుమారి, గొట్టిముక్కల చెన్నకేశవులకు ప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు. మహాత్మా గాంధీ జాతీయ పీస్ అవార్డు రావడం సంతోషంగా ఉందని, సమాజంలో మరింతగా సేవలు అందించటానికి నాలో ఉత్సాహాన్ని కలిగించిందని ప్రసాద్ అన్నారు. ఈ అవార్డు రావడానికి సహకరించిన మిత్రులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. డాక్టర్ ప్రసాద్ కు అవార్డు రావడం పట్ల దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి, శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు గురజాల అప్పారావు, బీసీ నవ చైతన్య వేదిక పల్నాడు జిల్లా అధ్యక్షుడు బొడ్డుపల్లి ఈశ్వరయ్య, సీనియర్ దళిత నాయకులు కడియం అన్నారావు, ఆరుమళ్ళ ఇశ్రాయేలు, ఎం సిపిఐ యు నాయకులు ఎం. నాగేశ్వరావు, కుక్కమూడి మరియదాసు, షేక్ జహీరాభి, కడియం శారమ్మ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# పోస్టుమెట్రిక్ విద్యార్థులకు రూ.204.40 కోట్ల భరోసా

**32,976 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్ నిధుల విడుదల**

**హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ఫీజు బకాయిలకు మరో రూ.14.68 కోట్లు**

**హైదరాబాద్ , ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 13:** రాష్ట్రంలోని ఎస్సీ విద్యార్థుల విద్యాభ్యాసానికి ఆర్థిక ఇబ్బందులు అడ్డంకిగా మారకుండా ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి పోస్టుమెట్రిక్ స్కాలర్‌షిప్‌ల కింద 32,976 మంది విద్యార్థులకు మొత్తం రూ.204.40 కోట్ల నిధులు విడుదలయ్యాయి. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం తన 40 శాతం వాటాగా రూ.101.44 కోట్లు, కేంద్ర ప్రభుత్వం 60 శాతం వాటాగా రూ.102.96 కోట్లు విడుదల చేసినట్లు సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తెలిపారు.

విద్యార్థుల ఉన్నత విద్యకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. కళాశాలల నుంచి అందుతున్న పోస్టుమెట్రిక్ స్కాలర్‌షిప్ దరఖాస్తులను ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, అర్హత ఉన్న విద్యార్థులకు దశలవారీగా స్కాలర్‌షిప్ మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా, స్కాలర్‌షిప్‌ల చెల్లింపులు సకాలంలో జరిగేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి ఆదేశించారు.

**విద్యకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం**

ఆర్థిక పరిస్థితులు కారణంగా ఏ ఒక్క ఎస్సీ విద్యార్థి ఉన్నత విద్యకు దూరం కాకూడదన్న లక్ష్యంతో ప్రభుత్వం సంక్షేమ పథకాలను సమర్థంగా అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని స్కాలర్‌షిప్ ప్రక్రియలో జాప్యాన్ని తగ్గించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అర్హులైన ప్రతి విద్యార్థికి ప్రభుత్వ సహాయం అందేలా వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు.

**హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌కు రూ.14.68 కోట్లు**

ఇదిలా ఉండగా, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిల చెల్లింపుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.14.68 కోట్లను విడుదల చేసింది. విద్యార్థుల విద్యకు సంబంధించిన ఫీజు బకాయిలను పరిష్కరించడంలో ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందని మంత్రి తెలిపారు. విద్యార్థుల విద్య, సంక్షేమానికి అవసరమైన నిధులను సమకూర్చడంతో పాటు, అర్హులైన ప్రతి విద్యార్థికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా తెలంగాణ ప్రభుత్వం నిరంతరం చర్యలు చేపడుతోందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ స్పష్టం చేశారు.

# లఫార్ములా ఈ కార్ రేసు కేసులో కేటీఆర్‌పై ఆది శ్రీనివాస్ విమర్శలు

**డిశ్చార్జ్ పిటిషన్‌పై అభ్యంతరం.. 54.88 కోట్ల చెల్లింపులపై సమాధానం చెప్పాలని డిమాండ్**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 13:** ఫార్ములా ఈ కార్ రేసు కేసు విషయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్ర విమర్శలు చేశారు. కేసును గతంలో తేలికగా తీసుకున్న కేటీఆర్ ఇప్పుడు డిశ్చార్జ్ పిటిషన్ దాఖలు చేసి విచారణ నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. తప్పు చేయకపోతే విచారణను ఎదుర్కొని తన నిజాయితీని నిరూపించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

**54.88 కోట్ల చెల్లింపులపై ప్రశ్నలు**

ఫార్ములా ఈ రేసు నిర్వహణకు సంబంధించి ఫార్ములా ఈ ఆపరేషన్స్ సంస్థకు చేసిన 54.88 కోట్ల చెల్లింపులపై ఆది శ్రీనివాస్ ప్రశ్నలు లేవనెత్తారు. ఈ నిధులను ఎవరి అనుమతితో చెల్లించారో కేటీఆర్ స్పష్టత ఇవ్వాలని కోరారు. ఈ వ్యవహారంలో ఉన్న ఆరోపణలపై న్యాయపరమైన విచారణ ద్వారా వాస్తవాలు వెలుగులోకి రావాల్సి ఉందని పేర్కొన్నారు.

**కోర్టులపై నమ్మకం ఉంది: ఆది శ్రీనివాస్**

కేటీఆర్ గతంలో ఏసీబీ విచారణ సందర్భంగా చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, ఇప్పుడు కోర్టును ఆశ్రయించడంపై ఆది శ్రీనివాస్ విమర్శలు గుప్పించారు. విచారణను ఎదుర్కొని ఆరోపణలకు సమాధానం చెప్పాలని సూచించారు. న్యాయస్థానాల ద్వారా ఈ వ్యవహారంలోని వాస్తవాలు బయటపడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

ఇదిలా ఉండగా, ఫార్ములా ఈ కేసులో తనపై అభియోగాలు కొనసాగించేందుకు తగిన ఆధారాలు లేవని పేర్కొంటూ కేటీఆర్ డిశ్చార్జ్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని ఏసీబీని న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను అక్టోబర్ 30కి వాయిదా వేసింది

# నవంబర్ 1న జాతీయ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష

**అక్టోబర్ 12 నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,** అక్టోబర్ 13: తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించనున్న జాతీయ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (నేషనల్ మీన్స్ -కం -మెరిట్ స్కాలర్షిప్-- ఎన్ఎమ్ఎమ్ఎస్) పరీక్షను నవంబర్ 1, 2026 (ఆదివారం) నిర్వహించనున్నట్లు ప్రభుత్వ పరీక్షల సంచాలకుల కార్యాలయం వెల్లడించింది.

ఈ పరీక్ష ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతుంది. పరీక్షకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అక్టోబర్ 12, 2026 నుంచి తమ హాల్‌టికెట్లను అధికారిక వెబ్‌సైట్ ప్త్రీజూ://ఎంవ్.వశ్రీఖఅస్త్రుఖు.స్త్రశీజ.ఱఅ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించింది. అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే సమయంలో ఉపయోగించిన యూజర్ ఐడీ, పాస్‌వర్డ్ ద్వారా హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని ప్రభుత్వ పరీక్షల సంచాలకుల కార్యాలయం సూచించింది.

త్రినేత్ర న్యూస్ తెలంగాణ
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
బుధవారం అక్టోబర్ 14, 2026
www.trinetnews.com

# కృష్ణా నదిపై ఐకానిక్ బ్రిడ్జి శంకుస్థాపనకు గడ్కరీకి ఆహ్వానం

**రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా అప్‌గ్రేడ్ చేయండి**

**కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి మంత్రులు కోమటిరెడ్డి, జూపల్లి వినతి**



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య రవాణా అనుసంధానాన్ని మరింత బలోపేతం చేయడంతోపాటు, కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో పర్యాటకాభివృద్ధికి ఊతమిచ్చేలా కృష్ణా నదిపై నిర్మించనున్న ఐకానిక్ బ్రిడ్జి శంకుస్థాపన కార్యక్రమానికి రావాలని కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆహ్వానించారు. రాష్ట్రానికి అవసరమైన కీలక రహదారులు, వంతెనలు, ఎలివేటెడ్ కారిడార్లు, రోప్‌వేలు సహా పలు మౌలిక వసతుల ప్రాజెక్టులపై మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు మంగళవారం ఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయ్యారు.

హైబ్రిడ్ బ్రిడ్జితో రెండు రాష్ట్రాల అనుసంధానం బలోపేతం

జాతీయ రహదారి 167కేపై కృష్ణా నదిపై నిర్మించనున్న హైబ్రిడ్ కేబుల్–స్టేయిడ్, సస్పెన్షన్ తరహా ఐకానిక్ వంతెనకు శంకుస్థాపన కార్యక్రమానికి రావాలని కోరగా.. కేంద్ర మంత్రి గడ్కరీ అంగీకారం తెలిపారు.

ఈ వంతెన నిర్మాణంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య అంతర్రాష్ట్ర అనుసంధానం మెరుగుపడటంతోపాటు హైదరాబాద్ నుంచి తిరుపతికి మధ్య 80 కి.మీ ప్రయాణ దూరం తగ్గి, సుమారు 3 గంటల ప్రయాణ సమయం తగ్గుతుందని వివరించారు.

సోమశిల ఆధ్యాత్మిక, ప్రకృతి పర్యాటక శోభ

ఈ ప్రాంతంలో పర్యాటక అభివృద్ధికి, ఆర్థిక కార్యకలాపాల విస్తరణకు ఈ వంతెన నిర్మాణం దోహదపడుతుందని, స్థానికులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన సోమశిల.. ఆధ్యాత్మిక, పర్యాటక హబ్ గా వృద్ధి చెంది, తెలంగాణలో ఒక మైలురాయిగా నిలవనుందని తెలిపారు. కృష్ణా నది, శ్రీశైలం జలాశయ బ్యాక్‌వాటర్స్, నల్లమల అటవీ ప్రాంతం మధ్య ఉన్న సోమశిల.. ప్రకృతి పర్యాటకానికి విశేష అవకాశాలున్న ప్రాంతం. ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణంతో ఈ ప్రాంతానికి రవాణా సౌకర్యాలు మెరుగుపడితే పర్యాటకుల రాక గణనీయంగా పెరుగుతుందని, బోటింగ్, పర్యాటకాన్ని ప్రోత్సహించడంతోపాటు స్థానికంగా హోటళ్లు, రవాణా, ఆతిథ్య రంగాల్లో ఉపాధి అవకాశాలు విస్తరించనున్నాయని, కృష్ణా నదీ పరివాహక ప్రాంతాన్ని సమగ్ర పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు మెరుగైన రహదారి అనుసంధానం కీలకం కానుందని మంత్రులు వివరించారు.

జాతీయ రహదారిగా మార్చండి

రాష్ట్రంలో సుమారు 225 కి.మీ. మేర ప్రతిపాదించిన రహదారి మార్గాన్ని జాతీయ రహదారిగా ప్రకటించి అభివృద్ధి చేయాలని మంత్రులు కోరారు. పుల్లూరు (ఎన్‌హెచ్–44) నుంచి ఆలంపూర్– జటప్రోలు– పెంట్లవెల్లి – కొల్లాపూర్– లింగాల– అచ్చంపేట– డిండి (ఎన్‌హెచ్–765) – దేవరకొండ (ఎన్‌హెచ్–167) – మల్లేపల్లి మీదుగా నల్గొండ (ఎన్‌హెచ్–565) వరకు రాష్ట్ర రహదారులను జాతీయ రహదారిగా అప్‌గ్రేడ్ చేయాలని విజ్ఞప్తి చేయగా.. నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించారు.

ఈ రహదారి అభివృద్ధితో ఇప్పటికే ఉన్న జాతీయ రహదారులతో అనుసంధానం మెరుగుపడటంతోపాటు ప్రయాణ సమయం, రవాణా వ్యయాలు తగ్గుతాయని వారు వివరించారు. వ్యవసాయ ఉత్పత్తుల రవాణా, వాణిజ్య కార్యకలాపాలు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఇది ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. విద్య, వైద్య సేవలను సులభతరం కావడంతోపాటు పర్యాటక ప్రాంతాలకు రాకపోకలు పెరిగేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

శ్రీశైలం మార్గంలో ఎలివేటెడ్ కారిడార్‌కు కొత్త డీపీఆర్

హైదరాబాద్––శ్రీశైలం చీ౯–765పై ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి సంబంధించి చేసిన విజ్ఞప్తిపై నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి కొత్త ఖ్రా= సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

గడ్కరీని కలిసిన వారిలో ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ (వీశీ=౯౯) అధికారులు, రాష్ట్ర అధికారులు ఉన్నారు.

# సైబర్ కేటుగాళ్ల వలలో చిక్కొద్దు.. క్షణిక భయంతో మోసపోవద్దు!

**తాజాగా మూడు కేసుల్లో రూ. 5.35 కోట్ల మోసం వెలుగులోకి**

**డిజిటల్ అరెస్ట్‌కు లొంగిపోవద్దని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ హెచ్చరిక**

హైదరాబాద్ అక్టోబర్ 13



సైబర్ నేరగాళ్ల సరికొత్త ఎత్తుగడలను తిప్పికొడుతూ ప్రజల కష్టార్జితాన్ని రక్షించేందుకు హైదరాబాద్ పోలీస్ యంత్రాంగం నిరంతరం అండగా నిలుస్తోందని, పౌరులు కూడా పూర్తి చైతన్యంతో వ్యవహరించినప్పుడే సైబర్ రహిత నగరాన్ని నిర్మించగలమని నగర పోలీస్ కమిషనర్ శ్రీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ స్పష్టం చేశారు. సోమవారం ఒక్క రోజే ముగ్గురు వ్యక్తులు సైబర్ కేటుగాళ్ల మాయలో పడి ఏకంగా దాదాపు రూ. 5.35 కోట్లు నష్టపోయారని ఆయన తెలిపారు.

ఎవరూ భయాందోళనలకు లేదా అనవసరపు ఆశలకు లోనుకాకుండా కనీస విచక్షణాజ్ఞానంతో వ్యవహరిస్తే సైబర్ నేరాలను సమర్థంగా తిప్పికొట్టవచ్చని, అప్రమత్తతే ప్రజలకు అతిపెద్ద ఆయుధమని భరోసా ఇచ్చారు.

తాజాగా వెలుగుచూసిన మూడు ఘటనలను విశ్లేషిస్తూ పౌరులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఓ సంస్థ అకౌంటెంట్ గుర్తుతెలియని జిప్ ఫైల్‌ను తెరవడం, సీఈఓ డీపీతో వచ్చిన నకిలీ వాట్సాప్ సందేశాలను నేరుగా ధ్రువీకరించుకోకుండా రూ. 2.70 కోట్లు బదిలీ చేశారని తెలిపారు. దాదాపు ఎనిమిది రోజుల పాటు నిధులు మళ్లుతున్నా, బ్యాంకు నుంచి లావాదేవీల సందేశాలు వస్తున్నా సంబంధిత సీఈఓ వాటిని కనీసం పరిశీలించకపోవడం వల్లనే ఈ నష్టం జరిగిందన్నారు.

మరో ఉదంతంలో 72 ఏళ్ల వృద్ధురాలిని మనీ లాండరింగ్ కేసు, సీబీఐ, ఈడీల పేరిట భయపెట్టి 'డిజిటల్ అరెస్ట్' డ్రామాతో 20 రోజుల పాటు కట్టడి చేసి, ఆమె బంగారాన్ని సైతం అమ్మించి రూ. 2.12 కోట్లు కాజేశారని వివరించారు.

అలాగే విదేశాల్లో పనిచేసి నగరానికి వచ్చిన ఓ ఉన్నత విద్యావంతుడైన వైద్యుడు సైతం ఇన్‌స్టాగ్రామ్‌లో రోజుకు 5 నుంచి 20 శాతం లాభాలంటూ వచ్చిన ప్రచారాలను నమ్మి, నకిలీ ట్రేడింగ్ యాప్‌లో రూ. 52.51 లక్షలు పోగొట్టుకున్నారని గుర్తుచేశారు. ఉన్నత విద్యావంతులు సైతం ప్రాథమిక ఆర్థిక విచక్షణను పాటిస్తే ఇలాంటి నష్టాలను సులభంగా నివారించవచ్చని పేర్కొన్నారు.

అసలు మన దేశ చట్టాల్లో ఎక్కడా 'డిజిటల్ అరెస్ట్' అనే మాటే ఉండదని, ఏ అధికారిక దర్యాప్తు సంస్థా ఆన్‌లైన్‌లో నగదు డిమాండ్ చేయదని మీడియా, సోషల్ మీడియా, ప్రెస్ మీట్లు, అడ్వైజరీల ద్వారా పోలీస్ శాఖ నిరంతరం ప్రజలను అప్రమత్తం చేస్తోందని స్పష్టం చేశారు.

గుర్తుతెలియని వ్యక్తుల నుంచి ఉన్నతాధికారుల పేర్లతో ఫోన్లు, సందేశాలు వచ్చినప్పుడు నేరుగా సరిచూసుకోవాలని, కుటుంబ సభ్యులు ఇంట్లోని వృద్ధుల మానసిక పరిస్థితిని గమనిస్తూ వారికి నైతిక స్థైర్యాన్ని అందించాలని సూచించారు.

ఖాతాదారుల ప్రయోజనాలను కాపాడటంలో బ్యాంకులు కూడా మరింత క్రియాశీలక పాత్ర పోషించాలని, విడతలవారీగా కోట్ల రూపాయల అనుమానాస్పద లావాదేవీలు జరుగుతున్నప్పుడు ఖాతాదారులను వెంటనే అప్రమత్తం చేసే వ్యవస్థలను పటిష్ఠం చేసుకోవాలని సూచించారు.

ప్రజల రక్షణ కోసం హైదరాబాద్ పోలీస్ విభాగం చేపట్టిన 'జాగృత్ హైదరాబాద్ – సురక్షిత్ హైదరాబాద్' ప్రత్యేక డ్రైవ్ ద్వారా కేవలం ఏడాది కాలంలోనే రికార్డు స్థాయిలో దాదాపు 11,417 అవగాహన సదస్సులు నిర్వహించి, సుమారు 5.06 లక్షల మందికి నేరుగా అవగాహన కల్పించిందని గుర్తుచేశారు.

నగర పౌరులంతా సైబర్ భద్రతా ప్రమాణాలను నిత్యజీవితంలో పాటిస్తూ తమను తాము కాపాడుకోవాలని, అనుమానాస్పద లింకులు, అపరిచిత ఫైల్స్‌ను ఎట్టిపరిస్థితుల్లోనూ తెరవవద్దని పిలుపునిచ్చారు.

డిజిటల్ అరెస్ట్ అనే అబద్ధపు బెదిరింపులకు ఏమాత్రం భయపడవద్దని, స్టాక్ మార్కెట్ పేరుతో వచ్చే అత్యాశ ప్రకటనలను తిరస్కరించాలని కోరారు. వాణిజ్య సంస్థలు తమ బ్యాంక్

# పోస్టుమెట్రిక్ విద్యార్థులకు రూ.204.40 కోట్ల భరోసా

**32,976 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్ నిధుల విడుదల**

**హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ఫీజు బకాయిలకు మరో రూ.14.68 కోట్లు**

**హైదరాబాద్ : అక్టోబర్ 13**

రాష్ట్రంలోని ఎస్సీ విద్యార్థుల విద్యాభ్యాసానికి ఆర్థిక ఇబ్బందులు అడ్డంకిగా మారకుండా ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా 2026––27 విద్యా సంవత్సరానికి సంబంధించి పోస్టుమెట్రిక్ స్కాలర్‌షిప్‌ల కింద 32,976 మంది విద్యార్థులకు మొత్తం రూ.204.40 కోట్ల నిధులు విడుదలయ్యాయి. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం తన 40 శాతం వాటాగా రూ.101.44 కోట్లు, కేంద్ర ప్రభుత్వం 60 శాతం వాటాగా రూ.102.96 కోట్లు విడుదల చేసినట్లు సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తెలిపారు.

విద్యార్థుల ఉన్నత విద్యకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు.



కళాశాలల నుంచి అందుతున్న పోస్టుమెట్రిక్ స్కాలర్‌షిప్ దరఖాస్తులను ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, అర్హత ఉన్న విద్యార్థులకు దశలవారీగా స్కాలర్‌షిప్ మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా, స్కాలర్‌షిప్‌ల చెల్లింపులు సకాలంలో జరిగేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి ఆదేశించారు.

విద్యకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం

ఆర్థిక పరిస్థితులు కారణంగా ఏ ఒక్క ఎస్సీ విద్యార్థి ఉన్నత విద్యకు దూరం కాకూడదన్న లక్ష్యంతో ప్రభుత్వం సంక్షేమ పథకాలను సమర్థంగా అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని స్కాలర్‌షిప్ ప్రక్రియలో జాప్యాన్ని తగ్గించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అర్హులైన ప్రతి విద్యార్థికి ప్రభుత్వ సహాయం అందేలా వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు.

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌కు రూ.14.68 కోట్లు

ఇదిలా ఉండగా, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిల చెల్లింపుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.14.68 కోట్లను విడుదల చేసింది. విద్యార్థుల విద్యకు సంబంధించిన ఫీజు బకాయిలను పరిష్కరించడంలో ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందని మంత్రి తెలిపారు.

విద్యార్థుల విద్య, సంక్షేమానికి అవసరమైన నిధులను సమకూర్చడంతో పాటు, అర్హులైన ప్రతి విద్యార్థికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా తెలంగాణ ప్రభుత్వం నిరంతరం చర్యలు చేపడుతోందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ నాయకుల 2006 ఎకరాల భూములను జీవో 134 పరిధిలో చేర్చాలి.

**డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బిఆర్ఎస్.**

**హైదరాబాద్ అక్టోబర్ 13**

కాంగ్రెస్ నాయకుల 2006 ఎకరాల భూములను జీవో 134 పరిధిలో చేర్చాలన్నారు జీవో 134 ద్వారా ఏర్పడిన కమిటీ ఆర్టికల్ 14 కు విరుద్ధమైనది.ఛీఫ్ సెక్రటరీ పట్టించుకోకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం అని రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యుల భూములు కూడా 134 జీవో ఆధారంగా విచారించాలన్నారు తెలంగాణలో ప్రజా పాలన కాదు,ప్రతీకార పాలన నడుస్తుంది.కుంభవృష్టి లాగా కుంభకోణాలు,అవినీతి. అనీ నీటి వసతి ఉన్నా, నదులు ఉండే నీళ్లు పంప్ హౌస్ ల ద్వారా ఎత్తిపోయాలని చెప్తే పట్టించుకోకుండా... ఎల్ నినో వస్తుందని చెప్పినా,చెవిన పెట్టకుండా, కేవలం సంపాదించడం పైనే దృష్టి. అని విద్యార్థులకు ఫీజుల రియంబర్స్ మెంట్ ఇవ్వకుండా... 22 ఏ నిషేధిత జాబితాపై... మాట్లాడుతుంటే.. ప్రతీకారంతో వారి పేరు మీద ,వారి కుటుంబ సభ్యుల పేరు మీద ఉన్న భూములపై విచారణ పేరుతో..సెప్టెంబర్ 24,2026 నాడు జీవో 134 తెచ్చారన్నారు శాసనసభలో జరిగిన ఏక పక్ష చర్చలో, 22ఏ నిషేధిత భూములకు సంబంధించిన జాబితా పై చర్చిస్తూ... 13 జిల్లాల్లో విచారణ జరపాలని ఈ జీవో తెచ్చారు. దేవసేన చైర్మెన్ గా కమిటీ. అని కేవలం బిఆర్ఎస్ నేతల భూముల మీదనే ప్రధానంగా ఫోకస్. వీరి భూములు 22 ఏ కింద ఉన్నాయని పేర్కొంటూ.. 134 కింద అనుబంధంగా పెట్టారు. కేసి ఆర్,కేటి ఆర్, హరీష్ రావు, జగదీష్ రెడ్డి ,గంగుల కమలాకర్, పల్లా రాజెశ్వర్ రెడ్డి, ఇతర బిఆర్ఎస్ నాయకుల భూములను ఈ లిస్ట్ లో పెట్టారన్నారు సంబంధంలేని వ్యక్తులను, అండ్ అసోసియేట్స్ అనే పేరుతో ఈ లిస్ట్ పెట్టారుఎల్విన్ స్టీఫెన్సన్ పేరు మీద సికింద్రాబాద్ లో ఉన్న భూములపై కూడా విచారణ. 2017 లో ఇతనికి 50 లక్షల లంచం ఇస్తూ రేవంత్ రెడ్డి పట్టుబడ్డాడు. అని ఆ ఘటనలో చంద్రబాబు నాయుడు వాయిస్ కూడా ఉంది. ఈ కేసును మళ్లీ మొదటి నుండి వినడానికి సుప్రీం కోర్టు ఆదేశాలిచ్చిందన్నారు ఇపుడు స్టీవెన్సన్ ప్రాణానికి ప్రమాదం ఉంది. అతని నోరు మూయించడం కోసం ఆయన భూములను విచారించాలని చూస్తున్నారు.భూములన్నింటిని ఖతం చేస్తానని భయపెట్టడానికి రేవంత్ రెడ్డి బెదిరిస్తున్నారనీ ఆరోపించారు 134 జీవో రాజ్యాంగ వ్యతిరేకం. ఆర్టికల్ 14 కు విరుద్ధం. ఈ జీవోలో కేవలం బి ఆర్ఎస్ నాయకుల భూములే విచారించాలని చూస్తున్నారని,కాంగ్రెస్ నాయకుల భూములను కూడా జీవో 134 పరిధిలోకి తేవాలని డిమాండ్ చేస్తూ, సంజయ్ జాజు ఛీఫ్ సెక్రటరీ గారికి లేఖ. అని రేవంత్ రెడ్డి, గీతారెడ్డి,నైమిష రెడ్డి, సత్యనారాయణ రెడ్డి,తిరుపతి రెడ్డి,కొండల్ రెడ్డి,బొడ్డు వినోద్ కుమార్, బీర్ల ఐలయ్య,చామల కిరణ్ కుమార్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి, వంటి వారి పేరు మీద ఉన్న భూములను కూడా 134 జీవో ఆధారంగా ఏర్పడిన కమిటీ పరిశీలించాలి.16/9/2026 నాడు జరిగిన చర్చ ఏకపక్షం. ముందస్తుగా చర్చించుకొని కుట్రపూరితంగా 7వ తేదీన బి ఆర్ఎస్ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేశారన్నారు రాష్ట్రంలోని సమస్యల గురించి మాట్లాడే అవకాశం లేకుండా చేశారు.కాంగ్రెస్ నాయకుల ఆస్తులు కూడా చేర్చాలని డిమాండ్. జీవో లో ఉన్న అంశాల ప్రకారం కేవలం బిఆర్ఎస్ భూములను చేర్చాలని ఎక్కడా చెప్పలేదు. అయినా కేవలం ఆ జీవో ఆధారంగా ఏర్పడిన కమిటీకి బిఆర్ఎస్ నేతల భూముల వివరాలే ఇచ్చారనీ అన్నారు రంగారెడ్డి,యాదాద్రి భువనగిరి,నాగర్ కర్నూల్,మేడ్చల్ మల్కాజిగిరి,నారాయణపేట, హైదరాబాద్,మహబూబ్



నగర్ జిల్లాల్లో ఉన్న కాంగ్రెస్ నాయకుల భూముల వివరాలను కూడా జీవో 134 పరిధిలోకి తేవాలని డిమాండ్ చేశారనీ రేవంత్ రెడ్డి శేరిలింగం పల్లి 127 సర్వే లో ఉన్న భూములు.సర్వే 646 కింద చౌటుప్పల్ మల్కాపురంలో అనుముల గీతారెడ్డి పేరు మీద ఉన్న 107 ఎకరాలు అని నైమిష రెడ్డి ,సత్యనారాయణ రెడ్డిల పేరు మీద వెల్దండ లోని కొట్రలో ఉన్న 128 ఎకరాలు.తిరుపతి రెడ్డి కోస్గి మండలం నారాయణపేట లో ఉన్న భూములు.నైమిష రెడ్డి ఖుత్బుల్లాపూర్ సర్వే నెం 87 కింద 2 ఎకరాలు ... 70,80 కోట్ల విలువైన భూమి కేవలం 7 కోట్లకు కొనుగోలు. అని పేర్కొన్నారు కొండల్ రెడ్డి పేరు మీద వెల్దండ, వంగూరు లో ఉన్న భూములు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన 613 సర్వే 373 ఎకరాల నాదర్ గుల్ లో హర్షా రెడ్డికి సర్వే నెం 245,259 లో వట్టినాగుల పల్లి లో ఉన్న 27 ఎకరాలు.అల్వాల్ రెడ్డి వెల్దండ కొట్ర గ్రామంలో 48 ఎకరాలు.అన్నం రమేష్ రెడ్డి 58 ఎకరాలు కల్వకుర్తో ఎల్లికల్ గ్రామం.పుప్పాలగూడలో హర్షరెడ్డి పేరు మీద ఉన్న 14 ఎకరాలు.సాస్ ఇన్ ఫ్రా 3 ఎకరాల 17 గుంటలు ఖాజాగూడ లో అక్రమంగా రిజిస్ట్రేషన్. అని తెలిపారు కరీజ్ ఖాతా భూమి ఖానామెట్ లో 26 ఎకరాలు ఆక్రమణ. బొడ్డు వినోద్ కుమార్ కొల్లూర్ 3 ఎకరాలు.36 ఎకరాలు గచ్చిబౌలి లోమహేశ్వరంలో 400 ఎకరాలు అక్రమ రిజిస్ట్రేషన్తుమ్మలూరు లో 25 ఎకరాలు భువన్ ఇన్ ఫ్రా పేరు మీద ఉన్న భూములు.కీసర నాగారం లో 41 ఎకరాలు ఎస్సీల భూముల అక్రమ రిజిస్ట్రేషన్. అని బీర్ల ఐలయ్య 251 ఎకరాలు రాజాపేట,యాదగిరిగుట్ట లో ఉన్న భూములు.మల్లు రవి పేరు మీద శంషాబాద్ లో ఉన్న 86 ఎకరాలు.రాజ్యాంగం ఆర్టికల్ 14 ఆధారంగా అందరూ సమానమే. దీనికి విరుద్ధంగా ఉండే ఏ చట్టం కూడా చెల్లదు.సుప్రీం కోర్టు జడ్జితో కూడా విచారణ జరపవచ్చునని కేటి ఆర్ హరీష్ రావు చెప్పారు. అని తెలిపారు 1968 కండక్ట్ రూల్స్ ప్రకారం పని చేయాలనీ 3(1)ఎ ప్రకారం ఫైల్ రన్ చేయాలి.3(1) బి ప్రకారం వారి నుండి రిప్లై కూడా తీసుకోవాలి. రాజకీయ కక్షతో పని చేస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయని తెలియజేయాలి. సెక్షన్ 3(3) ప్రకారం ఖచ్చితంగా అభ్యంతరాలుంటే నోట్ ఫైల్ లో రాయాలని అడగాలన్నారు చామల కిరణ్ కుమార్ రెడ్డి బుల్లెట్ ప్రూఫ్ బస్ వేసుకొని సిద్దిపేటకు వెళ్లారనీ మీరు ఇబ్రహీం పట్నం లో మల్ రెడ్డి రంగారెడ్డి తో కలిసి ఏం?దందా చేస్తున్నారో.. అబ్దుల్లాపూర్ మెట్ లో సుదర్శన్ రెడ్డి ఎమ్మార్వో గా మీకు తెలియకుండా పని చేశారా? ముఖ్యమంత్రి బంధువు అని చెప్తారని,అర్ధరాత్రి వరకు ఉండి అక్రమ పనులుఎకరాకు 10 నుండి 15 లక్షల మామూళ్లు చేశారని వార్తలు ఉన్నాయనీ ఈ ఎమ్మార్వో అధికారంలో ఉన్న రెండేళ్లలో ఎవరెవరికి మామూళ్లు అందాయో విచారణ జరపాలిభీం రెడ్డి వలే, ఇతన్ని కూడా కస్టడీకి తీసుకొని విచారించాలన్నారు మేరుగు గోపాల్ యాదవ్ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఫ్లెక్సీ ఢిల్లీలో పెట్టారు. కానీ ఈయన ఎస్సీ ఎస్టీ లకు సంబంధించిన సుమారు 200 పైగా ఎకరాల భూమి అక్రమంగా తన పేరు మీదికి మార్చుకున్నారు. ఇది ఎస్సీ ఎస్టీ చట్టం ప్రకారం ఇది విరుద్ధం. అని తెలిపారు ఓట్ చోరీ, ఖేత్ కా చోరీ ఎస్సీ ఖేత్ చోరీ. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజెందర్ రెడ్డి, అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని చింత చెరువు ఫీడర్ ఛానల్ లోని ఎఫ్.టి.ఎల్ పరిధిలో సుమారు 200 ఎకరాల్లో ప్రవీణ్ రెడ్డి అనే వ్యక్తికి చెందిన, సంఘి విల్లాల నిర్మాణం ఆపాలని లేఖలు రాస్తే పట్టించుకోలేదు. శ్రీవాని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అబ్దుల్లాపూర్ మెట్ ఎమ్మార్వో గారికి లేఖ రాసి గూడెం కుంట,ఇంజాపూర్ గ్రామంలో ప్రహరీ గోడ నిర్మాణాన్ని ఆపాలని కోరినా పట్టించుకోలేదన్నారు అంజనేయులు అనే డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అబ్దుల్లాపూర్ మెట్ ఎమ్మార్వోకు 155,156,1601,163 లో అనుమతి లేకుండా, సంఘి విల్లాల పేరుతో నిర్మాణం చేస్తున్నారని లేఖ రాస్తే.. అధికారులు పట్టించుకోలేదు. ఇవన్నీ హైడ్రా కమీషనర్ రంగనాథ్ గారు ఎందుకు పట్టించుకోలేదనీ మండిపడ్డారు కానీ పొట్ట చేత పట్టుకొని హైదరాబాద్ వస్తే వారి ఇల్లు కూల్చారు. ఇది కేవలం మొదటి విడత మాత్రమే. రెండవ విడతలో మరిన్ని వివరాలు ఇస్తాం. అని తెలిపారు 25 మంది వ్యక్తుల భూముల వివరాలు. ప్రజలే మాకు ఈ సమాచారం ఇచ్చారు. మేము వారి లాగా బుల్లెట్ ప్రూఫ్ బస్సులు వేసుకొని వెళ్లం. అని ఛీఫ్ సెక్రటరీ పట్టించుకోకపోతే 226 ప్రకారం హై కోర్టు ను ఆశ్రయిస్తాం. తెలంగాణలో ఫేక్ ఎఫ్ఐఆర్ లు సృష్టించి... బతికున్న వారిని చనిపోయినట్టుగా చూపి కాంగ్రెస్ పార్టీ కుంభకోణాలకు పాల్పడుతోంది.త్వరలో ఆధారాలతో వివరాలతో భయటపెడుతాం. అని పేర్కొన్నారు

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
బిజినెస్
తెలుగు దిన పత్రిక
బుధవారం అక్టోబర్ 14, 2026
www.trinetnews.com

# ఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. పలు అభివృద్ధి ప్రాజెక్టులపై ప్రత్యేక చర్చ

**రాష్ట్రాభివృద్ధికి ఊతమిచ్చే పలు మౌళిక వసతుల ప్రాజెక్టుల పట్ల కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సానుకూల స్పందన**

**తెలంగాణ అభివృద్ధికి కీలక ముందడుగు - మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

**ఎల్బీనగర్--హయత్‌నగర్ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్‌కు ఆమోదం**

**చీఎ-65 హైదరాబాద్ - విజయవాడ - మచిలీపట్నం రహదారి విస్తరణ పనులు జనవరిలో ప్రారంభిస్తామని హామీ**

**కృష్ణా నదిపై సోమశిల వద్ద ఐకానిక్ కేబుల్ బ్రిడ్జి నిర్మాణ శంకుస్థాపనకు అంగీకారం**

**తెలంగాణకు ఐదు రోప్‌వేలు, మూడు ఆర్ఓబీలకు ఆమోదం**

**హైదరాబాద్--శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌పై కొత్త డీపీఆర్‌కు ఆదేశాలు**

**34 రహదారి పనులకు జ=Xఖీ నిధుల కోసం కేంద్ర అధికారులకు ఆదేశాలు**

**హైదరాబాద్--అమరావతి గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్రతిపాదనపై సానుకూల స్పందన**

**హైదరాబాద్ లో జరగనున్న X=జ కి హాజరుకానున్న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ**



**హైదరాబాద్ అక్టోబర్ 13**

తెలంగాణలో రహదారి ప్రయాణాన్ని మరింత సులభతరం చేయడం, ప్రజలకు ప్రయాణ సమయాన్ని తగ్గించడం, మెరుగైన రహదారులు, గ్రామీణ ప్రాంతాల నుంచి నగరాల వరకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో మరో కీలక ముందడుగు పడింది. రాష్ట్రానికి అవసరమైన కీలక రహదారులు, వంతెనలు, ఎలివేటెడ్ కారిడార్లు, రోప్‌వేలు సహా పలు మౌలిక వసతుల ప్రాజెక్టులపై రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంగళవారం ఢిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.
తెలంగాణలో రహదారి కనెక్టివిటీని మెరుగుపరిచి, ప్రజల ప్రయాణ కష్టాలను తగ్గించడంతో పాటు రాష్ట్ర ఆర్థిక, పర్యాటక అభివృద్ధికి దోహదపడే పలు ప్రతిపాదనలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వీటిపై నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించి, పలు ప్రాజెక్టులకు ఆమోదం తెలపడంతో పాటు సంబంధిత అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేశారు.

ఎల్బీనగర్--హయత్‌నగర్ ఎలివేటెడ్ కారిడార్ కు ఆమోదం,2027 జనవరిలో చీఎ-65 విస్తరణ ప్రారంభం

హైదరాబాద్‌లో వేగంగా విస్తరిస్తున్న ప్రాంతాల్లో ఒకటైన ఎల్బీనగర్--హయత్‌నగర్ కారిడార్‌లో ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం దిశగా కీలక ముందడుగు పడింది. ఈ మార్గంతో పాటు పరిసర ప్రాంతాల్లోని సుమారు 54 కాలనీల్లో 10 లక్షల మందికి పైగా నివసిస్తున్నారని,ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు నిత్యం ప్రయాణించే ఈ మార్గంలో ట్రాఫిక్ తో పాటు, యాక్సిడెంట్ ఎక్కువగా జరుగుతున్నాయని మంత్రి కోమటి రెడ్డి, నితిన్ గడ్కరికి వివరించారు. ఈ మార్గంలో ప్రమాదాలు, ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామని తెలుపగా, కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించి వార్షిక ప్లాన్ లో చేర్చి,ఎలివేటెడ్ కారిడార్ కు ఆమోదం తెలిపారు. ఈ ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే వేలాది మంది ప్రయాణికులకు ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గడంతో పాటు ప్రయాణ సమయం ఆదా కానుంది.
హైదరాబాద్ - విజయవాడ చీఎ - 65 రహదారి పై నిత్యం జరుగుతున్న ప్రమాదాలపై పలు సందర్భాల్లో కేంద్ర మంత్రి గడ్కరీ దృష్టికి తీసుకెళ్లిన అంశాలను గుర్తు చేశారు. 17 బ్లాక్ స్పాట్స్ గుర్తించి పై ఓవర్లు నిర్మాణం జరుగుతున్నా... ప్రస్తుతం ఉన్న 4 లేన్ రహదారిపై ట్రాఫిక్ లోడ్ విపరీతంగా పెరిగిందని, హైదరాబాద్--విజయవాడ--మచిలీపట్నం చీఎ-65 6o2 లేన్ల విస్తరణ పనులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం జోడించి త్వరగా చేపట్టాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య రవాణా, వాణిజ్య కార్యకలాపాలకు కీలకమైన హైదరాబాద్--విజయవాడ--మచిలీపట్నం చీఎ-65 విస్తరణ పనులకు నవంబర్ లో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి 2027 జనవరిలో పనులు ప్రారంభిస్తామని కేంద్రమంత్రి హామి ఇచ్చారు. పెరుగుతున్న వాహన రద్దీకి అనుగుణంగా రహదారి సామర్థ్యాన్ని పెంచడం ద్వారా ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు ఈ ప్రాజెక్టు దోహదపడనుంది.

సోమశిల వద్ద కృష్ణా నదిపై ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం..ప్రయాణ దూరం,సమయం తగ్గుదల.. పర్యాటకానికి ఊతం

రెండు తెలుగు రాష్ట్రాల మధ్య రోడ్డు అనుసంధానాన్ని మరింత బలోపేతం చేసేలా చీఎ-167ఖపై కృష్ణా నదికి ఐకానిక్ కేబుల్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన శంకుస్థాపన కోసం మంత్రి చేసిన ప్రతిపాదనకు కేంద్ర మంత్రి అంగీకారం తెలిపారు. ఈ వంతెన నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంతంలో సోమశిల నుంచి సంగమేశ్వర వరకు నిర్మించే ఈ బ్రిడ్జి ద్వారా తిరుపతి వెళ్లే వారికి సుమారు 80కి.మీ దూరం తగ్గి, దాదాపుగా 3 గంటల ప్రయాణ సమయం తగ్గుతుందని మంత్రి వివరించారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన సోమశిల ఆలయం వద్ద పర్యాటక రంగం అభివృద్ధి చెంది తెలంగాణలో ఒక మైలురాయిగా నిలవనుందని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి మంత్రి కోమటి రెడ్డి కేంద్ర మంత్రికి వివరించారు.
పర్యాటకం అభివృద్ధి చెందడంతో స్థానికంగా ఉద్యోగ అవకాశాలు మెరుగుపడనున్నాయనీ,ఆర్థిక కార్యకలాపాలకు కొత్త అవకాశాలు ఏర్పడనున్నాయనీ తెలిపారు.

శ్రీశైలం మార్గంలో ఎలివేటెడ్ కారిడార్‌కు కొత్త డీపీఆర్

హైదరాబాద్--శ్రీశైలం చీఎ-765పై ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి సంబంధించి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన విజ్ఞప్తిపై నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి కొత్త ఛూ= సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

పర్యాటక రంగానికి రోప్‌వేలతో కొత్త ఊతం

తెలంగాణలో పర్యాటక అభివృద్ధికి, ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు సులభంగా చేరుకునేందుకు పర్వతమాల పథకం కింద ఐదు రోప్‌వేల ఏర్పాటుకు కేంద్ర మంత్రి ఆమోదం తెలిపారు. దీనివల్ల పర్యాటకులకు ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ఆయా ప్రాంతాల్లో స్థానిక ఉపాధి, ఆర్థిక కార్యకలాపాలకు ప్రోత్సాహం లభించే అవకాశం ఉంది.
హైదరాబాద్--అమరావతి గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్రతిపాదనపైనా కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ ప్రాజెక్టు ముందుకు సాగితే రెండు రాష్ట్రల మధ్య రవాణా మరింత మెరుగుపడనుంది.

రైల్వే క్రాసింగ్‌ల వద్ద ఇబ్బందులకు పరిష్కారం

సేతు బంధన్ పథకం కింద తెలంగాణలో మూడు రైల్వే ఓవర్ బ్రిడ్జిల (=ాదీ) నిర్మాణానికి కేంద్ర మంత్రి ఆమోదం తెలిపారు. రైల్వే గేట్ల వద్ద వాహనదారులు ఎదుర్కొనే నిరీక్షణను తగ్గించి, రహదారి భద్రతను మెరుగుపరచడానికి ఈ వంతెనలు దోహదపడనున్నాయి.

రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులను అభివృద్ధి చేయాలని, 34 రహదారి పనులకు జ=×ఖీ నిధుల కొరకు విజ్ఞప్తి

రాష్ట్రంలో 34 రహదారి పనులకు సీఆర్ఐఎఫ్ (జ=×ఖీ) నుంచి నిధులు మంజూరు చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కేంద్ర మంత్రిని కోరారు. దీనిపై స్పందించిన నితిన్ గడ్కరీ సంబంధిత కేంద్ర అధికారులకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
అదేవిధంగా పుల్లూరు--అలంపూర్--జట్రపోలు--పెంట్లవెల్లి--కొల్లాపూర్--లింగాల--అచ్చంపేట--డిండి--దేవరకొండ--మల్లేపల్లి--నల్గొండ రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా అప్‌గ్రేడ్ చేయాలన్న ప్రతిపాదనను మంత్రి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ ప్రతిపాదనపై కూడా నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించారు.

హైదరాబాద్‌లో X=జ సమావేశాలకు గడ్కరీని ఆహ్వానించిన మంత్రి

నవంబర్ 19 నుంచి 22 వరకు హైదరాబాద్‌లో జరగనున్న ఇండియన్ రోడ్ కాంగ్రెస్ (X=జ) కార్యక్రమానికి హాజరుకావాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని ఆహ్వానించారు. ఈ ఆహ్వానంపై సానుకూలంగా స్పందించిన గడ్కరీ, కార్యక్రమానికి హాజరవుతానని తెలిపారు.

ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలే లక్ష్యం

రహదారులు కేవలం ప్రయాణ సాధనాలు మాత్రమే కాకుండా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే అభివృద్ధి మార్గాలని రాష్ట్ర ప్రభుత్వం నమ్ముతుందని మంత్రి కోమటి రెడ్డి పేర్కొన్నారు.
ఈ లక్ష్యంతోనే తెలంగాణకు అవసరమైన కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులకు కేంద్రం సహకారం పొందేందుకు ముఖ్యమంత్రి నాయకత్వంలో నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ఢిల్లీలో జరిగిన ఈ సమావేశం రాష్ట్ర రహదారి వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు, ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు అందించేందుకు కీలకంగా నిలవనుందని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.
ఈ సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, వీశీ=ు అధికారులు,రాష్ట్ర అధికారులు ఉన్నారు.

# పోస్టుమెట్రిక్ విద్యార్థులకు రూ.204.40 కోట్ల భరోసా

**32,976 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్ నిధుల విడుదల**

**హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ఫీజు బకాయిలకు మరో రూ.14.68 కోట్లు**

**హైదరాబాద్ : అక్టోబర్ 13**

రాష్ట్రంలోని ఎస్సీ విద్యార్థుల విద్యాభ్యాసానికి ఆర్థిక ఇబ్బందులు అడ్డంకిగా మారకుండా ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి పోస్టుమెట్రిక్ స్కాలర్‌షిప్‌ల కింద 32,976 మంది విద్యార్థులకు మొత్తం రూ.204.40 కోట్ల నిధులు విడుదలయ్యాయి. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం తన 40 శాతం వాటాగా రూ.101.44 కోట్లు, కేంద్ర ప్రభుత్వం 60 శాతం వాటాగా రూ.102.96 కోట్లు విడుదల చేసినట్లు సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తెలిపారు.
విద్యార్థుల ఉన్నత విద్యకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు.
కళాశాలల నుంచి అందుతున్న పోస్టుమెట్రిక్ స్కాలర్‌షిప్ దరఖాస్తులను ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, అర్హత ఉన్న విద్యార్థులకు దశలవారీగా స్కాలర్‌షిప్ మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా, స్కాలర్‌షిప్‌ల చెల్లింపులు సకాలంలో జరిగేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి ఆదేశించారు.

విద్యకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం

ఆర్థిక పరిస్థితులు కారణంగా ఏ ఒక్క ఎస్సీ విద్యార్థి ఉన్నత విద్యకు దూరం కాకూడదన్న లక్ష్యంతో ప్రభుత్వం సంక్షేమ పథకాలను సమర్థంగా అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని స్కాలర్‌షిప్ ప్రక్రియలో జాప్యాన్ని తగ్గించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అర్హులైన ప్రతి విద్యార్థికి ప్రభుత్వ సహాయం అందేలా వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు.

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌కు రూ.14.68 కోట్లు

ఇదిలా ఉండగా, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిల చెల్లింపుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.14.68 కోట్లను విడుదల చేసింది. విద్యార్థుల విద్యకు సంబంధించిన ఫీజు బకాయిలను పరిష్కరించడంలో ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందని మంత్రి తెలిపారు.
విద్యార్థుల విద్య, సంక్షేమానికి అవసరమైన నిధులను సమకూర్చడంతో పాటు, అర్హులైన ప్రతి విద్యార్థికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా తెలంగాణ ప్రభుత్వం నిరంతరం చర్యలు చేపడుతోందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ స్పష్టం చేశారు.

# హైదరాబాద్ సెంట్రల్ సర్కిల్ పరిధిలోని సైఫాబాద్ డివిజన్, కవాడిగూడ

**ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా విద్యుత్ లైన్ల నిర్వహణ పనులను పరిశీలించిన ు+ూాణజూ సీఎండీ జితేష్ వి. పాటిల్**




**హైదరాబాద్ అక్టోబర్ 13**

విద్యుత్ భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి -- వదులుగా ఉన్న విద్యుత్ తీగలను సరిచేయాలి, చెట్ల కొమ్మలను తొలగించాలిహైదరాబాద్ సెంట్రల్ సర్కిల్ పరిధిలోని సైఫాబాద్ డివిజన్, కవాడిగూడ సెక్షన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజా బాట కార్యక్రమంలో ు+ూాణజూ సీఎండీ శ్రీ జితేష్ వి. పాటిల్, ×ూూ పాల్గొని విద్యుత్ లైన్ల నిర్వహణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కవాడిగూడ సెక్షన్ పరిధిలో విద్యుత్ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే ట్రీ ప్రూనింగ్ పనులు చేపట్టారు. అలాగే వదులుగా ఉన్న లోటెన్షన్ (ూ) విద్యుత్ లైన్లను క్రమబద్ధీకరించేందుకు బకెట్ లాడర్ వాహనం సహాయంతో ూ స్పేసర్లను ఏర్పాటు చేసే పనులు చేపట్టారు. దీనివల్ల విద్యుత్ తీగలు ఒకదానికొకటి తగిలి ఫేజ్ టు ఫేజ్ షార్ట్ సర్క్యూట్ జరిగే ప్రమాదాన్ని నివారించడంతో పాటు విద్యుత్ సరఫరాలో అంతరాయాలను తగ్గించేందుకు అవకాశం ఉంటుంది.ఈ సందర్భంగా సీఎండీ అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యుత్ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను ఎప్పటికప్పుడు తొలగించాలని, వదులుగా వేలాడుతున్న తీగలను గుర్తించి తక్షణమే సరిచేయాలని ఆదేశించారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.ప్రజల నుంచి విద్యుత్ సమస్యలపై వచ్చే ఫిర్యాదులను గుర్తించి వాటికి సత్వర పరిష్కారం చూపాలని, నిర్వహణ పనుల్లో నిర్లక్ష్యానికి తావివ్వకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సీఎండీ స్పష్టం చేశారు.ప్రజా బాట కార్యక్రమం ద్వారా విద్యుత్ సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, ముందస్తు నిర్వహణ చర్యలు చేపట్టడం, విద్యుత్ భద్రతను మెరుగుపరచడం, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడం ు+ూాణజూ లక్ష్యం.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ఆపరేషన్స్) డాక్టర్ ఎన్. నరసింహులు, మెట్రో జోన్ చీఫ్ ఇంజనీర్ కరుణాకర్ బాబు, సెంట్రల్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ రమేష్, సైఫాబాద్ డివిజన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బకాయి మిల్లర్ల ఆస్తులు జప్తు

**హైదరాబాద్ అక్టోబర్ 13**

బకాయిలు చెల్లించని రైస్ మిల్లర్లలో భయం పుట్టించేలా తెలంగాణ పౌరసరఫరాల శాఖ (సివిల్ సప్లైస్) కఠిన చర్యలకు దిగింది. ప్రభుత్వానికి డబ్బు ఎగ్గొట్టిన వారి ఆస్తులను జప్తు చేయడానికి కఠినమైన రెవెన్యూ రికవరీ (==) చట్టాన్ని వాడుకుంటోంది.
ప్రజల డబ్బును తిరిగి రాబట్టడానికి, రాష్ట్రవ్యాప్తంగా డిపార్ట్‌మెంట్ ఒక స్పెషల్ డ్రైవ్ మొదలుపెట్టింది. ప్రభుత్వానికి ఇవ్వాల్సిన సీఎంఆర్ (జఔ=) బియ్యం లేదా ధాన్యం ఇవ్వకుండా ఆపుకున్న మిల్లర్ల ఆస్తులను అటాచ్ చేసి, వారి మిల్లులోని యంత్రాలను వేలం వేయనున్నారు. ప్రభుత్వం ఇస్తున్న వార్నింగ్ ఒకటే: ధాన్యం అయినా ఇవ్వండి, లేదా తక్షణమే ఆర్థిక చర్యలు ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండండి.పౌరసరఫరాల శాఖ కమిషనర్ మరియు ఎక్స్-అఫీషియో ముఖ్య కార్యదర్శి ఎం. స్టీఫెన్ రవీంద్ర (ఐపీఎస్) ఈరోజు ఫీల్డ్ ఆఫీసర్లకు ఒక ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో దిశానిర్దేశం చేశారు. మూడు బ్యాచ్‌లుగా హాజరైన డిప్యూటీ తహసీల్దార్లకు (ఖఊ) ఆయన స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఎవరికీ భయపడకుండా నిజాయితీగా డ్యూటీ చేయాలని, అందుకు డిపార్ట్‌మెంట్ తరపున వారికి పూర్తి అండ ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ తనిఖీల కోసం కొత్తగా 'ఫిజికల్ వెరిఫికేషన్ (ౡ)' మొబైల్ యాప్‌ను వాడుతున్నారు. తప్పు చేస్తున్న మిల్లర్లను పట్టుకోవడానికి ఫీల్డ్ టీమ్స్ ప్రతి బుధవారం సర్ ప్రైజ్ చెకింగ్స్ చేస్తాయి. దీని ద్వారా కోర్టుల్లో బలమైన కేసులు నమోదు చేస్తారు. చట్టబద్ధమైన చర్యలు తీసుకునేలా పక్కాగా డిజిటల్ ఆధారాలు ఎలా సేకరించాలో ఆఫీసర్లకు ట్రైనింగ్ ఇచ్చారు.ఏ చిన్న అవకాశాన్ని వదలకుండా, ట్రైనింగ్ పూర్తయిన వెంటనే అధికారులకు ప్రాక్టికల్ మాక్ టెస్టులు కూడా నిర్వహించారు. మిల్లర్లకు వెళ్తున్న క్లియర్ మెసేజ్ ఏంటంటే... వాళ్ళు ప్రభుత్వానికి బాకీ ఉన్న ప్రతి పైసాను వదిలిపెట్టకుండా వసూలు చేస్తారు. అది డబ్బు, ధాన్యం లేదా బియ్యం ఏ రూపంలో అయినా సరే.రాబోయే రోజుల్లో ఈ స్పెషల్ ట్రైనింగ్‌ను జిల్లా పౌరసరఫరాల అధికారులు (డిఎస్‌ఓ), జిల్లా మేనేజర్లకు (డిఎం) కూడా ఇవ్వనున్నారు. ప్రజల డబ్బును కాపాడేందుకు పౌరసరఫరాల శాఖ దృఢ నిశ్చయంతో ఉంది. ప్రభుత్వాన్ని మోసం చేయాలని చూసే ఏ మిల్లర్ అయినా సరే, ఆర్ఆర్ (==) చట్టం కింద వేగంగా,

# అరుంధతి కాలనీ సబ్‌స్టేషన్ నుంచి రెండు నూతన 11 కేవీ ఫీడర్ల ప్రారంభం

**హైదరాబాద్ అక్టోబర్ 13**



రూ.70 లక్షల వ్యయంతో ఫీడర్ల విభజన -- విద్యుత్ సరఫరా వ్యవస్థ మరింత పటిష్టం

హైదరాబాద్‌లో విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, విద్యుత్ సరఫరా నాణ్యతను మెరుగుపరచడం, ఫీడర్లపై అధిక భారాన్ని తగ్గించడం లక్ష్యంగా తెలంగాణ దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ (ు+ూాణజూ) కీలక చర్యలు చేపట్టింది.
ఇందులో భాగంగా రూ.70 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన రెండు నూతన 11 కేవీ ఫీడర్లను మంగళవారం (అక్టోబర్ 13, 2026) ఉదయం 10:10 గంటలకు విజయవంతంగా చార్జ్ చేసి అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ ఫీడర్లు హైదరాబాద్‌లోని 33/11 కేవీ అరుంధతి కాలనీ సబ్‌స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేయబడ్డాయి.
కొత్తగా ప్రారంభించిన ఫీడర్లలో అయోధ్య నగర్ 11 కేవీ ఫీడర్, బాలాగంజ్ 11 కేవీ ఫీడర్ ఉన్నాయి. 33/11 కేవీ కందికల్ గేట్ సబ్‌స్టేషన్ పరిధిలోని పటేల్ నగర్ 11 కేవీ ఫీడర్ను, 33/11 కేవీ అరుంధతి కాలనీ సబ్‌స్టేషన్ పరిధిలోని ఉప్పుగూడ 11 కేవీ ఫీడర్ను విభజించడం ద్వారా ఈ నూతన ఫీడర్లను ఏర్పాటు చేశారు.
ఈ ఫీడర్ల విభజనతో సంబంధిత ప్రాంతాల్లో విద్యుత్ లోడును సమతుల్యం చేయడంతో పాటు, ఇప్పటికే ఉన్న ఫీడర్లపై అధిక భారాన్ని తగ్గించేందుకు అవకాశం ఏర్పడుతుంది. తద్వారా విద్యుత్ పంపిణీ వ్యవస్థ సామర్థ్యం మెరుగుపడటంతో పాటు, విద్యుత్ సరఫరాలో అంతరాయాలను తగ్గించి వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు వీలవుతుంది.
ఈ కార్యక్రమంలో సౌత్ హైదరాబాద్ ఆపరేషన్స్ సూపరింటెండింగ్ ఇంజనీర్ టి. శ్రీనివాస్, చార్మినార్ ఆపరేషన్స్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్, ఫలక్‌నుమా ఆపరేషన్స్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ రాజు, మలక్‌పేట లైన్స్ ూాజు ఇమ్రాన్, ఫలక్‌నుమా జదీణ ూాజు, చార్మినార్ జదీణ ూాజు, ఛత్రినాక ఆపరేషన్స్ ూాజు తదితర అధికారులు పాల్గొన్నారు.
వినియోగదారులకు నాణ్యమైన, విశ్వసనీయమైన విద్యుత్ సరఫరా అందించేందుకు, పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా పంపిణీ వ్యవస్థను ఆధునీకరించేందుకు ు+ూాణజూ నిరంతరం చర్యలు చేపడుతోంది.

# టీజీఎస్‌పీడీసీఎల్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**హైదరాబాద్ అక్టోబర్ 13**



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్న మహిళా ఉద్యోగులు
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆడపడుచుల ఆత్మీయతకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని తెలంగాణ దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ (ు+ూాణజూ) ప్రధాన కార్యాలయం, మింట్ కాంపౌండ్‌లో మహిళా ఉద్యోగులు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, తెలంగాణ సంస్కృతి వైభవాన్ని చాటుతూ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.
ఈ వేడుకల్లో ు+ూాణజూ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జితేష్ వి. పాటిల్, ×ూూ పాల్గొని మహిళా ఉద్యోగులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ అస్తిత్వానికి, ప్రకృతితో మానవ సంబంధానికి, మహిళల ఐక్యతకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఉద్యోగులందరూ ఐకమత్యంతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇలాంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.
కార్యాలయ ప్రాంగణంలో మహిళా ఉద్యోగులు సంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మలను అలంకరించి, పండుగ పాటలు పాడుతూ వేడుకలను ఉత్సాహభరితంగా నిర్వహించారు. పూల పరిమళాలు, సంప్రదాయ గీతాలు, మహిళల సందడి మధ్య కార్యాలయ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. ఉద్యోగుల మధ్య స్నేహభావం, ఐక్యత, సాంస్కృతిక అనుబంధాలను మరింత బలోపేతం చేసేలా వేడుకలు సాగాయి.
బతుకమ్మ వేడుకలతో ు+ూాణజూ ప్రధాన కార్యాలయంలో పండుగ వాతావరణం నెలకొనగా, మహిళా ఉద్యోగులు సంప్రదాయ పరిరక్షణతో పాటు తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చాటుతూ వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.
తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ, ఉద్యోగులందరూ ఒకే కుటుంబంలా కలిసిమెలిసిమహిళా ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో ు+ూాణజూ డైరెక్టర్ (ఆపరేషన్స్) డాక్టర్ ఎన్. నరసింహులు, డైరెక్టర్ (కమర్షియల్) చక్రపాణి, డైరెక్టర్ (ఫైనాన్స్) కృష్ణారెడ్డి , చీఫ్ ఇంజనీర్ (ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్) రవికుమార్, చీఫ్ ఇంజనీర్ (రూరల్) గోపయ్య, మెదక్ జోన్ చీఫ్ ఇంజనీర్ రమేష్ తదితర ఉన్నతాధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.
మహిళా ఉద్యోగుల తరఫున జనరల్ సెక్రటరీ డాక్టర్ ఎం. తులసి నాగరాణి, ప్రెసిడెంట్ ఆసియా ముబీన్, వర్కింగ్ ప్రెసిడెంట్ మంజుల, ఆర్గనైజింగ్ సెక్రటరీలు త్రివేణి, సుజాత, ఉదయశ్రీ పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# “క్రేజీ కల్యాణం” యూనివర్సల్ ఎమోషన్స్ ఉన్న సినిమా. ప్రాంతాలకు అతీతంగా ప్రేక్షకులందరికీ నచ్చుతుంది - యంగ్ హీరో అఖిల్ రాజ్ ఉడ్డెమారి

‘నవరసరాయ’ డా. నరేష్ విజయ కృష్ణ, అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, రాజ్ వెడ్స్ రాంబాయి ఫేమ్ అఖిల్ ఉడ్డెమారి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా “క్రేజీ కల్యాణం”. ఈ చిత్రాన్ని యారో సినిమాస్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెం. 2గా ప్యాషనేట్ ప్రొడ్యూసర్ బూసం జగన్ మోహన్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు బద్రప్ప గాజుల రూపొందిస్తున్నారు. దసరా పండుగ సందర్భంగా ఈ నెల 16న “క్రేజీ కల్యాణం” సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో మూవీ హైలైట్స్ తెలిపారు యంగ్ హీరో అఖిల్ రాజ్.



- ప్రొడ్యూసర్ జగన్ మోహన్ రెడ్డి గారి నిర్మాణంలో విందు భోజనం అనే సినిమా చేశాను. అప్పటి నుంచి ఆ సంస్థతో, వారితో టచ్ లో ఉంటూ వచ్చాను. క్రేజీ కల్యాణం స్క్రిప్ట్ పనులు జరుగుతున్నప్పుడు పిచ్ డెక్ లో ఈ సినిమాలోని ఉదయ్ పాత్రకు నన్ను అనుకున్నారు. అప్పటికి ఇంకా ఈ సినిమా కాస్టింగ్ లోకి ఎవరూ కన్ఫర్మ్ కాలేదు. ఉదయ్ క్యారెక్టర్ నువ్వు చేస్తావా అని డైరెక్టర్, ప్రొడ్యూసర్ అడిగారు. చేస్తానని చెప్పాను. ఆ తర్వాత నరేష్ గారు, అనుపమ, తరుణ్ భాస్కర్..ఇలా వీళ్లంతా కాస్టింగ్ కన్ఫర్మ్ అయ్యారు. అప్పుడు ఫుల్ స్క్రిప్ట్ నాకు పంపారు. స్క్రిప్ట్ చదువుతూ ఫుల్ ఎంజాయ్ చేశాను. నరేష్ గారు, తరుణ్ భాస్కర్ గారి క్యారెక్టర్స్ నాకు బాగా నచ్చాయి. తరుణ్ భాస్కర్ చేసిన బాలరాజు క్యారెక్టర్ హిలేరియస్ గా అనిపించింది. నా క్యారెక్టర్ కు ఫన్ అండ్ లవ్ సీన్స్ ఉంటాయి. నరేష్, తరుణ్ భాస్కర్ క్యారెక్టర్స్ కు ధీటుగా నా క్యారెక్టర్ ను పర్ ఫార్మెన్స్ తో నిలబెట్టాలని అనుకున్నాను. నన్ను ఏం ఆశించి బద్రప్ప అన్న తీసుకున్నాడో గానీ వందశాతం ఉదయ్ గా కనిపించేందుకు ప్రయత్నించాను. రాజు వెడ్స్ రాంబాయి రిలీజ్ కు ముందే ఈ చిత్రంతో నరేష్ గారు, అనుపమ, తరుణ్ భాస్కర్ తో కలిసి నటించే అవకాశం రావడం హ్యాపీగా ఫీలవుతున్నా.

- నేనెప్పుడూ మంచి కథలో, మంచి సినిమాలో నటుడిగా భాగం కావాలని కోరుకుంటాను. నా క్యారెక్టర్ నిడివి ఎంత అనేది చూసుకోను. ఈ సినిమాలో నా పాత్రకు ఎంత ఎనర్జీ, పర్ ఫార్మెన్స్ కావాలో అంత ఇచ్చాను. రౌడీ బాయ్స్ సినిమాలో అనుపమ హీరోయిన్ గా నటించింది. నేను చిన్న రోల్ చేశాను. ఆ సినిమా చూస్తున్నప్పుడు నువ్వు హీరో అయ్యాక ఈ అమ్మాయితో కలిసి నటించు అని మా అమ్మ చెప్పింది. ఆమె కోరుకున్నట్లే అనుపమతో నేను ఈ సినిమాలో కలిసి నటించడం హ్యాపీగా ఉంది.

- రాజు వెడ్స్ రాంబాయి సినిమాతో నాకు గుర్తింపు రాకముందే క్రేజీ కల్యాణం సినిమాలో అనుపమతో హీరోగా నటించే అవకాశం కల్పించారు మా డైరెక్టర్, మా ప్రొడ్యూసర్. వారి డెసిషన్ ను వారు ఇచ్చిన అవకాశాన్ని నేను గౌరవిస్తాను. ఇలాంటి మంచి చిత్రంలో నటించే అవకాశం రావడం కూడా సంతోషంగా ఉంది. అనుపమ పాత్రకు నేను ఎంత సపోర్ట్ గా నిలబడతాను అనేది సినిమాలో చూడండి. ఈ సినిమాకు రియల్ హీరో నరేష్ గారు. ఆయన క్యారెక్టర్ మా అందరి కంటే ఎడ్జ్ తీసుకుంటుంది.

- అనుపమతో కలిసి నటించడం మొదట్లో భయమేసింది గానీ తను ఇచ్చిన సపోర్ట్ తో హాఫ్ డేలోనే కంఫర్ట్ గా ఫీలయ్యా. ప్రతి సీన్ చేసే ముందు నేను అనుపమ ఎవరెలా చేయాలనేది డిస్కస్ చేసుకునేవాళ్లం. మేము నటీనటులుగా కాకుండా ఆ క్యారెక్టర్స్ లా చూసుకున్నాం. నేను ఏ సినిమా చేసినా వందశాతం ఎఫర్ట్స్ పెడతాను. రాజ్ వెడ్స్ రాంబాయిలో రాజు గా ఎంత ఇన్వాల్వ్ అయి నటించానో ఈ సినిమాలో ఉదయ్ పాత్రలోనూ అంతే హోమ్ వర్క్ చేసి పర్ ఫార్మ్ చేశాను. రాజు వెడ్స్ రాంబాయి లాగే ఈ చిత్రంలో కూడా పక్కింటి కుర్రాడిలాగే కనిపిస్తా. డిగ్రీ పూర్తి చేసుకున్న ఉదయ్ జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలనే లక్ష్యాన్ని పెట్టుకుంటాడు. ఉదయ్ పాత్రను ప్రతి ఒక్కరూ రిలేట్ చేసుకుంటారు. ఉదయ్ అనే పాత్రలో ఒక ఎనర్జీ ఉంది. అది చాలా బాగుంటుందని నేను నమ్మాను.

- క్రేజీ కల్యాణం మన ఊరిలో జరిగే కథ, మన ఇంటిలో జరిగే కథ. అంతగా మన జీవితాలకు దగ్గరగా ఉంటుంది. బాగాలేని సినిమాలో మూడు గంటలు కనిపించే కంటే ఇలాంటి మంచి సినిమాలో బాగా కుదిరాడు, బాగా నటించాడనే పేరొస్తే చాలు కదా. మార్కెట్, కమర్షియాలిటీ వీటన్నింటి కంటే నాలాంటి నటులను ఒక మంచి సినిమానే ముందుకు తీసుకెళు ్తందని బలంగా నమ్ముతాను. నాకు అనుపమకు మధ్య అలసెంద్రవంక సాంగ్ ఉంటుంది. ఆ పాటను డా.గోరటి వెంకన్న గారు రాయడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఇది తెలంగాణ నేపథ్య, యాసతో సాగే సినిమా అయినా అన్ని ప్రాంతాల వారికి కనెక్ట్ అయ్యే ఎమోషన్స్ ఉన్నాయి. కంటెంట్ బాగున్న సినిమా విజయానికి యాస, ప్రాంతం అనే బేధాలు అడ్డురావు. పెళ్లిచూపులు సినిమా తెలంగాణతో పాటు ఏపీ ప్రజలు కూడా ఆదరించారు.

- మనం ఒక లక్ష్యాన్ని నమ్మి కష్టపడి పనిచేస్తే తప్పకుండా రీచ్ అవుతామని నా జర్నీలో తెలుసుకున్నాను. ఈ పండక్కి వచ్చే అన్ని సినిమాలు ఎంజాయ్ చేయండి. మా సినిమాను కూడా థియేటర్స్ కు వెళ్లి చూడండి. మా క్రేజీ కల్యాణం చూస్తూ మీ ఫ్యామిలీ అంతా ఎంజాయ్ చేస్తారు. మా సినిమా ఏ స్టార్ సినిమాకు పోటీ అనుకోవడం లేదు. వాళ్ల సినిమాలు బిర్యానీ అయితే మా సినిమా స్వీట్ లాంటిది. పండక్కి ఎన్ని సినిమాలైనా ఆదరణ పొందుతాయి. నా నెక్స్ట్ మూవీ శనార్తి. శనార్తి రూటెడ్ కోర్ కల్ట్ సినిమా అవుతుందని నమ్ముతున్నా.

## జీ5లో గ్రాండ్‌గా ప్రారంభమైన ‘జయమ్ము నిశ్చయమ్మురా’ సీజన్ 2.. మనసులోని మాటలను ఓపెన్‌గా చెప్పిన సాయి పల్లవి

**- అక్టోబర్ 16 నుంచి జీ5లో స్ట్రీమింగ్.. అక్టోబర్ 18 నుంచి జీ తెలుగు టెలివిజన్‌లో ప్రసారం**

మన మనసులో నిలిచిపోయే సంభాషణలు చాలాసార్లు మనకు తెలిసిన విషయాలను దాటి, ఒక వ్యక్తిలోని అసలైన మనిషిని పరిచయం చేస్తాయి. జీ తెలుగు పాపులర్ సెలబ్రిటీ టాక్ షో ‘జయమ్ము నిశ్చయమ్మురా విత్ జగపతి’ రెండో సీజన్ ప్రారంభం కానుంది. ఈ సీజన్ తొలి ఎపిసోడ్‌కు ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోన్న స్టార్ హీరోయిన్ సాయి పల్లవి అతిథిగా హాజరుకానున్నారు. సహజమైన నటనతో, ప్రత్యేకమైన స్క్రీన్ ప్రెజెన్స్‌తో, అన్ని వర్గాల ప్రేక్షకుల అభిమానాన్ని సంపాదించుకున్న సాయి పల్లవి.. ఈ షో గ్రాండ్ లాంచ్ ఎపిసోడ్‌లో సందడి చేయనున్నారు. మనసులోని మాటలను నిక్కచ్చిగా బయటకు తెలిజయేసే సంభాషణలు, వ్యక్తిగత జ్ఞాపకాలు, ఆసక్తికరమైన విషయాలు, వినోదభరితమైన విశేషాలతో ఈ కొత్త సీజన్ ప్రేక్షకులను అలరించనుంది.

ప్రముఖ నటుడు జగపతిబాబు హోస్ట్‌గా వ్యవహరిస్తున్న ‘జయమ్ము నిశ్చయమ్మురా’ షో.. వెండితెరపై కనిపించే తారల వ్యక్తిగత జీవితాల్లోని ఆసక్తికరమైన విషయాలను ప్రేక్షకులకు పరిచయం చేస్తూ తెలుగు ఎంటర్‌టైన్‌మెంట్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. తొలి సీజన్‌లో అక్కినేని నాగార్జున, శ్రీలీల వంటి ప్రముఖులు అతిథులుగా పాల్గొని, తమ వ్యక్తిగత జీవిత విశేషాలు, సినీ ప్రయాణం, అనుబంధాల గురించి పలు ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. హోస్ట్ జగపతిబాబు, సెలబ్రిటీల మధ్య జరిగే సహజమైన సంభాషణలే ఈ షోకు ప్రధాన ఆకర్షణ. తమ జీవితాలను మలుపు తిప్పిన అనుభవాలు, ఇప్పటివరకు పెద్దగా బయటకు రాని జ్ఞాపకాలు, తమ ఎదుగుదలలో కీలక పాత్ర పోషించిన వ్యక్తులు, మరచిపోలేని సంఘటనల గురించి సెలబ్రిటీలు మనసు విప్పి మాట్లాడే అవకాశం ఈ షో కల్పిస్తోంది. ఇప్పుడు రెండో సీజన్ కూడా ఇదే ప్రత్యేకమైన సంభాషణల శైలిలో మరిన్ని వ్యక్తిగత విశేషాలు, ఆసక్తికరమైన ముచ్చట్లతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.

ఆసక్తికరమైన విషయమేమంటే.. జయమ్ము నిశ్చయమ్మురా కొత్త సీజన్ సాయి పల్లవితో ప్రారంభం కానుంది. నటిస్తోన్న పాత్రల్లో సహజత్వానికి ప్రాధాన్యమిస్తూ, భావోద్వేగాలతో పాటు ప్రత్యేకమైన వ్యక్తిత్వం ఉన్న పాత్రలతో ఆమె ప్రేక్షకులకు దగ్గరయ్యారు. ముఖ్యంగా ‘సీత’ పాత్రతో ప్రేక్షకుల్లో ఆమెపై అభిమానం మరింత పెరిగింది. చాలామంది ఆమెను తమ ఇంటి అమ్మాయిలా భావిస్తూ ‘మా సీత’ అని ఆప్యాయంగా పిలుచుకుంటున్నారు. త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్న ‘రామాయణ’ చిత్రంలో సీతగా సాయి పల్లవి ఎలా కనిపించబోతున్నారనే ఆసక్తి నెలకొన్న నేపథ్యంలో ఈ ఎపిసోడ్‌కు మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. సినిమా టైటిల్‌ను ప్రకటించిన తర్వాత సాయి పల్లవి పాల్గొంటున్న తొలి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇదేనని నిర్వాహకులు చెబుతున్నారు. సినిమాలతో పాటు వ్యక్తిగత జీవితంలోనూ ఎంతో నిరాడంబరంగా ఉండే ఆమె, మనసులోని మాటలను ఉన్నది ఉన్నట్టుగా పంచుకునే విధానం సాయి పల్లవిని సమకాలీన భారతీయ చిత్ర పరిశ్రమలో ప్రత్యేకంగా నిలబెడుతోంది.

ఈ సీజన్ తొలి ఎపిసోడ్‌లో సాయి పల్లవి, జగపతిబాబుతో కలిసి ఆహ్లాదకరమైన, ఆసక్తికరంగా మాట్లాడబోతున్నారు. తన సినీ ప్రయాణం, వ్యక్తిగత జ్ఞాపకాలు, ఇప్పటివరకు ప్రేక్షకులకు పెద్దగా తెలియని పలు ఆసక్తికరమైన విషయాలను ఆమె ఈ సందర్భంగా తెలియజేయనున్నారు. ‘రామాయణ’ చిత్రంలో సీతగా సాయి పల్లవి ఎలా కనిపించనున్నారనే ఆసక్తి పెరుగుతున్న నేపథ్యంలో.. ఆమె వ్యక్తిత్వం, ఆలోచనలు, జీవితంలో ఎదురైన అనుభవాల గురించి తెలుసుకునే అవకాశం ఈ ఎపిసోడ్ ద్వారా ప్రేక్షకులకు లభించనుంది. జగపతిబాబు తనదైన శైలిలో సంభాషణను ముందుకు నడిపించనుండటంతో.. ఇద్దరి మధ్య జరిగే ఈ ముచ్చట్లు సహజమైన హాస్యం, ఆత్మీయతతో ప్రేక్షకులను అలరించనున్నాయి.

ఈ గ్రాండ్ లాంచ్‌తో రెండో సీజన్‌కు శ్రీకారం చుట్టడమే కాకుండా.. వెండితెరపై అభిమానించే తారల వ్యక్తిగత జీవితాలకు ప్రేక్షకులను మరింత దగ్గర చేసే ప్రయత్నం చేయనున్నారు. హాస్యం, పాత జ్ఞాపకాలు, మనసు విప్పి మాట్లాడుకునే సంభాషణలు, వ్యక్తిగత అనుభవాల కలయికగా ‘జయమ్ము నిశ్చయమ్మురా’ షో సాగనుంది. సాధారణ ప్రమోషనల్ ఇంటర్వ్యూలకు భిన్నంగా.. సినిమా విశేషాలకే పరిమితం కాకుండా, సెలబ్రిటీల వ్యక్తిత్వం, వారి జీవిత ప్రయాణం, అనుభవాలకు ఈ షో ప్రాధాన్యత ఇవ్వనుంది.

‘జయమ్ము నిశ్చయమ్మురా విత్ జగపతి’ రెండో సీజన్ అక్టోబర్ 16 నుంచి జీ5లో స్ట్రీమింగ్ కానుంది. అలాగే అక్టోబర్ 18, ఆదివారం సాయంత్రం 7:30 గంటలకు జీ తెలుగులో టెలివిజన్ ప్రసారం కానుంది. తొలి ఎపిసోడ్‌లో సాయి పల్లవి సందడి చేయనుండటంతో ఈ సీజన్‌పై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. తెరపై తారలుగా కనిపించే సెలబ్రిటీల వెనుక ఉన్న అసలైన వ్యక్తిత్వాన్ని, వారి జీవితంలోని ఆసక్తికరమైన కథలను ఆవిష్కరిస్తూ ఈ షో మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది.



## దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు చేతుల మీదుగా వరుణ్ సందేశ్, శ్వేతా బసుప్రసాద్ ఆహా ఒరిజినల్ “నా వైఫ్ మిస్సింగ్” నుంచి ‘అరెరే వినవా..’ సాంగ్ రిలీజ్

**ఈ నెల 22న ప్రీమియర్ కు వస్తున్న “నా వైఫ్ మిస్సింగ్” వెబ్ సిరీస్**

ఎప్పటికప్పుడు ఎగ్జైటింగ్ కంటెంట్ తో సబ్ స్క్రైబర్స్ ను ఎంగేజ్ చేస్తోన్న ఆహా ఓటీటీ ఇప్పుడు మరో ఎగ్జైటింగ్ సిరీస్ ను మన ముందుకు తీసుకొస్తోంది. వరుణ్ సందేశ్, శ్వేతా బసు ప్రధాన పాత్రల్లో ఆహా ఒరిజినల్ “నా వైఫ్ మిస్సింగ్” ఈ నెల 22వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కు రెడీ అవుతోంది. ఈ సిరీస్ తెలుగుతో పాటు తమిళంలోనూ సబ్ స్క్రైబర్స్ కు అందుబాటులో ఉండనుంది. “నా వైఫ్ మిస్సింగ్” సిరీస్ ను లైట్ హౌస్ సినీ మ్యాజిక్ బ్యానర్ పై శివ కంఠంనేని నిర్మించారు. స్వాతిప్రకాష్ మంత్రిప్రగడ దర్శకత్వం వహించారు.

ఈ రోజు దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు చేతుల మీదుగా “నా వైఫ్ మిస్సింగ్” నుంచి ‘అరెరే వినవా..’ సాంగ్ ను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా కె రాఘవేంద్రరావు మాట్లాడుతూ - నా వైఫ్ మిస్సింగ్ అనే టైటిల్ తోనే ఈ సినిమా చూడాలనే ఆసక్తి కలుగుతోంది. అరెరే వినవా పాట చాలా బాగుంది. సాయి కార్తీక్ ఈ పాటను ఆకట్టుకునేలా కంపోజ్ చేశారు. స్వాతి ఈ చిత్రంతో డైరెక్టర్ గా పరిచయమవుతోంది. ప్రొడ్యూసర్ శివకంఠంనేని ఆయన స్నేహితులు అందరికీ ఈ సినిమా పెద్ద విజయం అందివ్వాలని కోరుకుంటున్నా. అలాగే ఆహా కూడా ఇలాంటి మంచి కంటెంట్ ఉన్న మూవీస్ ను ఎంకరేజ్ చేయాలి. అన్నారు.

ఈ పాటకు సాయి కార్తీక్ బ్యూటిఫుల్ ట్యూన్ కంపోజ్ చేయగా, అనురాగ్ కులకర్ణి అంతే అందంగా పాడారు. శ్రీ సాయి కిరణ్ క్యాచీ లిరిక్స్ అందించారు. ‘అరెరే వినవా..’ ఎలా ఉందో చూస్తే - ‘అరెరే వినవా కదిలే కలవా ఏ పేరుతో నిన్ను పిలవాలమ్మా, జరిగే కథవా ఎదురే పడవా ఏ చోట నిన్ను వెతకాలమ్మా, నేనంటే నేను లేనంటే లేను తొలిసారి నిన్ను చూడంగానే, నా ఊహల్లోను నా ఆశల్లోను అందంగా దాచుకుంటున్నానే..’ అంటూ ఆకట్టుకునేలా సాగుతుందీ పాట.

నటీనటులు - వరుణ్ సందేశ్, శ్వేతా బసుప్రసాద్, ప్రవీణ్, సత్య శ్రీ, తదితరులు

టెక్నీషియన్స్

---------------------

ఎడిటర్ - సాయిబాబు తలారి
డీవోపీ - ఎన్.ఎస్. సతీష్ కుమార్
మ్యూజిక్ - సాయి కార్తీక్
స్టోరీ - ఉమర్జీ అనురాధ
క్రియేటెడ్ బై - శ్రీనివాస్ మండల
బ్యానర్ - లైట్ హౌస్ సినీ మ్యాజిక్
ప్రొడ్యూసర్ - శివ కంఠంనేని
డైరెక్టర్ - స్వాతిప్రకాష్ మంత్రిప్రగడ
పీఆర్ఓ - సురేష్ (ఎస్ కే మీడియా)



## ‘అది నేనేనా అనిపిస్తుంది’.. ఏఐ మార్ఫింగ్ ఫొటోలపై నటి శ్రియ

ఏఐ సాంకేతికతను దుర్వినియోగం చేస్తూ మహిళల అసభ్యకర ఫొటోలు, వీడియోలు సృష్టించడం ఇటీవల పెరిగిపోతోంది. పలువురు సినీ నటులు ఈ డీప్‌ఫేక్ బారిన పడిన సంగతి తెలిసిందే. ఈ డిజిటల్ వేధింపులపై నటి శ్రియ (రాష్ట్రీఱఅఝ ఝఱతీఝఱఅ) ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తాను కూడా ఇలాంటి మార్ఫింగ్ ఫొటోల బారిన పడ్డానని తెలిపారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ ఈ విషయాలను వెల్లడించారు.



“కొన్నిసార్లు ఆ ఫొటోలు చూస్తే అసలు అక్కడ ఉన్నది నేనేనా అనిపిస్తుంది. శరీరాకృతిని అసహ్యంగా మారుస్తారు. మనం వేసుకున్న దుస్తులను తీసేసి చూపిస్తారు. కొందరు దీన్ని చూసి నవ్వుకోవచ్చు. కానీ, ఇది ఎంతో బాధ కలిగిస్తుంది. ఏఐ సాంకేతికతతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నప్పటికీ.. బాధ్యత లేకుండా వాడితే అది తీవ్రమైన ప్రమాదాలకు దారితీస్తుంది. ఇలాంటి సాంకేతిక సవాళ్లను ఎలా ఎదుర్కోవాలో మనం నేర్చుకోవాలి” అని శ్రియ పేర్కొన్నారు.

‘జైలర్’ అప్పుడేం జరిగింది.. ఇప్పుడేం జరగబోతోంది.. ఆసక్తికర విషయాలివే!

సినీ రంగంలో తన 25 ఏళ్ల ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ శ్రియ ఆసక్తికర విశేషాలు పంచుకున్నారు. “2001లో ‘ఇష్టం’ సినిమాతో నా ప్రయాణం మొదలైంది. నా మొదటి మూడు సినిమాలకు అసలు కారవాన్లే లేవు. అందరం కలిసి చెట్టు కింద కూర్చుని భోజనాలు చేసేవాళ్లం. జీవితం, పుస్తకాలు, సంగీతం గురించి ఎన్నో కబుర్లు మాట్లాడుకునేవాళ్లం. టేప్ రికార్డర్ తెచ్చి అందరం కలిసి పాటలు వినేవాళ్లం. ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ప్రతి ఒక్కరూ ఇయర్‌ఫోన్లు పెట్టుకుని తమ సొంత లోకంలో ఉంటున్నారు. కథలు చెప్పే విధానం కూడా మారింది” అని ఆమె తెలిపారు.

సినిమా నిర్మాణంలో మహిళల ప్రాధాన్యంపై ఆమె మాట్లాడుతూ.. “స్క్రీన్ ముందు కంటే స్క్రీన్ వెనుక ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునే స్థానాల్లో మహిళలు ఉండాలి. కథల ఎంపిక, పెట్టుబడుల విషయంలో మహిళల భాగస్వామ్యం పెరగాలి. కేవలం మహిళా ప్రాధాన్య చిత్రాలు తీసినంత మాత్రాన సరిపోదు. ఆ సినిమా వెనుక పనిచేసే వాళ్లంతా పురుషులే అయితే, దాన్ని మహిళా చిత్రంగా ఎలా భావిస్తాం? పరిశ్రమలో మార్పు ఇప్పుడిప్పుడే మొదలైంది. ఇంకా ఎంతో దూరం ప్రయాణించాలి” అని ఆమె అన్నారు. సినిమాల విషయానికొస్తే, ఆమె ఇటీవల నటించిన ‘దృశ్యం: ది కన్‌క్లూజన్’ (సతీఱంష్ట్రఝఎ 3 ా్ట్రవ షశీఅష్ట్రబంఱశీఅ)లో అక్టోబరు 2న ప్రేక్షకుల ముందుకు వచ్చింది.

# అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి,

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,

గ్రామపంచాయతీలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మండలం బూదకలాన్ గ్రామపంచాయతీ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. గ్రామంలో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టేందుకు ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్‌ను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని, గ్రామ






పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. గ్రామపంచాయతీకి నూతన భవన నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన స్థల సేకరణపై మండల తహసిల్దార్, అధికారులతో సమీక్షించి స్థల సమస్యను పరిష్కరించారు. గ్రామంలో నిర్మించిన కల్వర్టును, అవెన్యూ ప్లాంటేషన్‌ను పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పచ్చదనం పెంపొందించడం, పారిశుధ్య నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామపంచాయతీల పరిధిలో అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టి నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని తెలిపారు.

ఈ పర్యటనలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రేణుకుంట్ల మహేందర్, మండల పంచాయతీ అధికారి కృష్ణవేణి, సర్పంచులు దాడి నగేష్, వంగ రాములు, సాగర్ల లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రీ-సర్వే,

**•భీమారం మండల తహసిల్దార్ ఎం. సదానందం,**

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,

భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడంతో పాటు భూముల హద్దులను పక్కాగా నిర్ధారించి, భూ రికార్డులలో పారదర్శకత లక్ష్యంగా ప్రభుత్వం రీ-సర్వే కార్యక్రమాన్ని చేపట్టిందని భీమారం మండల తహసిల్దార్ ఎం. సదా నందం అన్నారు, మంగళవారం భీమారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన ఆర్కపల్లి, గ్రామ సమగ్ర భూ సర్వే అవగాహన సదస్సుకు అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా భీమారం మండల తహసిల్దార్ ఎం. సదానందం, మాట్లాడుతూ రీ సర్వే లో భాగంగా , భీమారం మండలంలో నీ తొలి విడతగా 2 గ్రామాలను ఎంపిక చేసి ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పాత భూ రికార్డులలోని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, భూముల విస్తీర్ణం, హద్దులు, యాజమాన్య వివరాలకు సంబంధించి ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. కొన్ని సందర్భాలలో వాస్తవంగా ఉన్న భూమి కంటే రికార్డులలో ఎక్కువ విస్తీర్ణం నమోదవడం, భూమి ఎక్కువగా ఉన్నప్పటికీ రికార్డులలో తక్కువగా నమోదవడం, భూ ఆక్రమణలు, హద్దుల వివాదాలు, గ్రామాల సరిహద్దులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని. రీ-సర్వే ద్వారా ప్రతి భూమిని క్షేత్రస్థాయిలో కొలిచి, హద్దులను సాంకేతిక పరికరాల సహాయంతో వాస్తవ విస్తీర్ణాన్ని నిర్ధారించి సంబంధిత రికార్డులు, మ్యాపులను సిద్ధం చేయడం జరుగుతుందని





తెలిపారు. గ్రామాల సరిహద్దులలో ప్రభుత్వ భూములు, ఇతర భూముల ఆక్రమణలకు సంబంధించిన సమస్యలను రీ-సర్వే ద్వారా గుర్తించి, నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రీ-సర్వే నిర్వహించే తేదీకి సంబంధించి భూయజమానులకు ముందుగానే నోటీసులు అందజేయడం జరుగుతుందని, భూముల కొలతలు నిర్వహించే తేదీకి కనీసం వారం రోజుల ముందే సమాచారం అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నోటీసులో పేర్కొన్న తేదీన భూయజమానులు తప్పనిసరిగా తమ భూముల వద్ద అందుబాటులో ఉండాలని, వాస్తవ హద్దులను సర్వే సిబ్బందికి చూపించి, రికార్డులలో నమోదైన విస్తీర్ణం, క్షేత్రస్థాయిలో ఉన్న విస్తీర్ణాన్ని పరిశీలించుకోవాలని తెలిపారు. రీ-సర్వే పూర్తయిన అనంతరం ప్రతి భూమికి సంబంధించిన హద్దులు, విస్తీర్ణం, యాజమాన్య వివరాలతో మ్యాపులు రూపొందిస్తామని, భవిష్యత్తులో భూముల క్రయవిక్రయాలు జరిగినప్పుడు సంబంధిత రికార్డులు, మ్యాపుల ఆధారంగా భూమి బదిలీ వివరాలను నమోదు చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. తద్వారా భూముల హద్దుల విషయంలో తలెత్తే వివాదాలను తగ్గించడంతో పాటు, భూముల యాజమాన్య వివరాలను స్పష్టంగా నిర్వహించేందుకు వీలు కలుగుతుందని తెలిపారు. భూముల రికార్డుల నిర్వహణ మరింత పారదర్శకంగా మారుతుందని తెలిపారు. భూయజమానుల సహకారం ఉంటే నిర్ణీత సమయంలో సర్వే పూర్తి చేసి, సంబంధిత మ్యాపులను సిద్ధం చేయడంతో పాటు, నిబంధనల ప్రకారం కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల జారీకి చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. జిల్లాలోని నెన్నెల మండలంలోని 2 గ్రామాలలో, తాండూరు మండలంలోని రాంపూర్ గ్రామంలో రీ-సర్వే నిర్వహించగా, సుమారు 95 శాతం వరకు సమస్యలు పరిష్కారమయ్యాయని, వారసత్వంగా వచ్చిన భూముల పంపకం, కుటుంబ సభ్యుల మధ్య భూముల వాటాల విషయంలో ఒప్పందాలు లేకపోవడం వంటి కొన్ని సమస్యలు మినహా, అనేక భూ వివాదాలను పరిష్కరించేందుకు రీ-సర్వే దోహదపడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమారం మండల డిప్యూటీ అంజమ్మ, జి పీ వోలు, సాగే ఓంకార్, సత్యనారాయణ, పెరుగు లచ్చయ్య, స్థానిక నాయకులు పోడేటి రవి, జర్పుల రాజ్ కుమార్, రైతులు సూరం సంజీవ్, సందెల తిరుపతి, పాల్గొన్నారు

# పశువైద్య రంగంలో డా: సి. కృష్ణారావు స్మారక ప్రతిష్ఠాత్మక పురస్కారం అందుకున్న డా: మనీషా పటేల్

**•ఉత్తమ పశువైద్యురాలికి అవార్డు ప్రదానం**

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,

తెలంగాణ రాష్ట్ర పశువైద్య రంగంలో విశిష్ట సేవలందిస్తున్న జగిత్యాల జిల్లాకు చెందిన పశు వైద్యాధికారిణి డా: కె. మనీషా పటేల్‌కు ప్రతిష్ఠాత్మకమైన డా: సి. కృష్ణారావు స్మారక ఉత్తమ పశువైద్యురాలిగా పురస్కారం లభించింది. హైదరాబాద్‌లోని శాంతినగర్ వెట్స్ హోమ్‌లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథి మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా మనీషా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. పశు వైద్య సేవలకు గుర్తింపుగా పురస్కారం డా: కొమ్మెర మనీషా పటేల్ ప్రస్తుతం జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలోని మాదాపూర్ ప్రాథమిక పశు



వైద్య కేంద్రంలో సహాయ శస్త్ర చికిత్స అధికారిణిగా విధులు నిర్వహిస్తున్నారు. అదనంగా చౌలమద్ది పశువైద్య కేంద్రం బాధ్యతలను కూడా నిర్వర్తిస్తున్నారు.

పశువులకు అత్యవసర వైద్య సేవలు అందించడం పశువ్యాధుల నియంత్రణ టీకా కార్యక్రమాల నిర్వహణ పశుపోషకుల సంక్షేమం గ్రామీణ ప్రాంతాల్లో పశుసంపద అభివృద్ధికి ఆమె చేస్తున్న విశిష్ట కృషిని గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా డా: మనీషా పటేల్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పురస్కారం తనపై బాధ్యతను మరింత పెంచిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత అంకిత భావంతో పశువైద్య సేవలు అందిస్తూ పశుపోషకుల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. తన విజయానికి సహకరించిన కుటుంబ సభ్యులు పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారులు సహచర వైద్యులు సిబ్బంది పశు పోషకులు ప్రజాప్రతినిధులు ప్రజలు పాత్రికేయులకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రాజకీయ లబ్ధి కోసమే ఎస్ఐఆర్‌పై ఆందోళనలు : మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోలేటి భవాని శంకర్.

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,

ఎస్ఐఆర్ (ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ) ప్రక్రియపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆందోళనలు రాజకీయ లబ్ధి కోసమేనని, అధికారంలో ఉన్నవారిని అప్రతిష్టపాలు చేయడమే వాటి ప్రధాన ఉద్దేశమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన సీనియర్ నాయకుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోలేటి భవాని శంకర్ విమర్శించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

భారతదేశంలో ఎస్ఐఆర్ ప్రక్రియ కొత్తగా చేపట్టింది కాదని, సుమారు 20 సంవత్సరాల క్రితం కూడా ఇటువంటి ప్రక్రియ జరిగిందని పేర్కొన్నారు. అప్పట్లో సామాజిక మాధ్యమాలు నేటి స్థాయిలో ప్రాచుర్యంలో లేకపోవడంతో ఈ అంశం ప్రజల్లో విస్తృతంగా చర్చకు రాలేదని తెలిపారు. ఎక్కడైనా ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగినట్లు అనుమానం ఉంటే, సంబంధిత పోలింగ్ బూత్ వివరాలను సేకరించి ఎన్నికల



అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. అయితే, నిర్దిష్టమైన లోపాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లకుండా దేశవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునివ్వడం, కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేయడంతో పాటు ఎన్నికల కమిషన్, కమిషనర్ల తొలగింపును డిమాండ్ చేయడం సమంజసం కాదని అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల ప్రక్రియపై అభ్యంతరాలు ఉంటే వాటిని రాజ్యాంగబద్ధమైన మార్గాల్లో పరిష్కరించుకోవాలని సూచించారు.

గ్రామాల్లోని సామాన్య ప్రజలకు సైతం అర్థమయ్యే అంశాలు రాజకీయ పార్టీల నాయకులకు తెలియవని అనుకోవడం సరికాదని, రాజ్యాంగబద్ధమైన ఎన్నికల వ్యవస్థపై విమర్శలు చేసే ముందు తగిన ఆధారాలతో సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోలేటి భవాని శంకర్ కోరారు.

# కందుకూరులో ట్రాఫిక్ చలాన్లపై ప్రజల ఇబ్బందులు పరిష్కరించాలి

**•ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి దృష్టికి సమస్యలు తీసుకెళ్లిన సామ మహేందర్ రెడ్డి**

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,

కందుకూరు మండలంలో ట్రాఫిక్ చలాన్ల పేరుతో సామాన్య ప్రజలు, రైతులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని బీఆర్ఎస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ కార్యదర్శి సామ మహేందర్ రెడ్డి కోరారు. ఈ మేరకు మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు.

ఈ సందర్భంగా సామ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులు వ్యవసాయ అవసరాల కోసం యూరియా బస్తాలను తీసుకెళ్తున్న సమయంలో, తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలలకు తీసుకెళ్లి తిరిగి తీసుకొచ్చే క్రమంలో వాహనాల ఫొటోలు తీసి ట్రాఫిక్ చలాన్లు విధిస్తున్నారనే ఫిర్యాదులు ప్రజల నుంచి వస్తున్నాయని తెలిపారు. దీంతో ఇప్పటికే పలు సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సామాన్య ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడుతోందని పేర్కొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు రహదారి భద్రతను పెంపొందించేందుకు, ప్రమాదాలను నివారించేందుకు ఉపయోగపడాలని, వాటి అమలు సందర్భంగా ప్రజలు



ఎదుర్కొంటున్న వాస్తవ సమస్యలను కూడా సంబంధిత అధికారులు పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా రైతుల వ్యవసాయ అవసరాలు, పాఠశాలలకు పిల్లలను తీసుకెళ్లే తల్లిదండ్రుల పరిస్థితులను మానవీయ కోణంలో పరిశీలించాలని సూచించారు.

ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు ముందస్తు అవగాహన కల్పించడంతోపాటు, నిబంధనల అమలులో పారదర్శకత పాటించాలని, అనవసర ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సామ మహేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కందుకూరు మండల ప్రజలు ఎదుర్కొంటున్న ఈ సమస్యపై ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి స్పందించి పరిష్కారానికి కృషి చేయాలని కోరినట్లు తెలిపారు

# నవరాత్రి వేడుకల్లో భక్తిపారవశ్యం.. సాయిసన్నిధిలో విశేష పూజలు





**•అన్నపూర్ణాదేవిగా అమ్మవారు.. 108 కలశాల నెయ్యితో సాయినాథునికి అభిషేకం**

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,

చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ సాయిసన్నిధిలో నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు అమ్మవారిని అన్నపూర్ణాదేవి అవతారంలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ మంచికంటి ధనంజయ ఆధ్వర్యంలో జరిగిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఉదయం 10 గంటలకు కుంకుమార్చనతో పాటు లలితా సహస్రనామ పారాయణం నిర్వహించారు. అనంతరం సాయినాథునికి మధ్యాహ్న హారతి సమర్పించి, 108 కలశాల నెయ్యితో విశేష అభిషేకం చేశారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ అభిషేక కార్యక్రమం ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పూజలు, మంత్రోచ్చారణలు, పారాయణాలతో ఆలయ ప్రాంగణమంతా భక్తిమయంగా మారింది. అనంతరం శ్రీమతి వావిలాల నాగరాణి భాగవతారణి శివలీలలపై హరికథాగానం చేశారు. శివుడి మహిమలు, దైవభక్తి గొప్పతనాన్ని వివరిస్తూ సాగిన హరికథ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఆధ్యాత్మిక అంశాలను వివరిస్తూ భక్తుల్లో భక్తిభావాన్ని పెంపొందించారు. అన్నపూర్ణాదేవి అలంకరణ, కుంకుమార్చన, లలితా సహస్రనామ పారాయణం, 108 కలశాల నెయ్యితో సాయినాథునికి విశేష అభిషేకం, హరికథాగానంతో శ్రీ సాయిసన్నిధిలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సందడి నెలకొంది. ఈ ప్రత్యేక పూజల్లో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు పొందారు.

# తండ్రి ఆస్తిలో వాటా అడిగితే బెదిరింపులా?



**•కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని బాధితుడి ఆవేదన**

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం కోతులనడుమ గ్రామంలో పంచరాయి భూమికి సంబంధించి అన్నదమ్ముల మధ్య వివాదం నెలకొంది. తన తండ్రి ఎర్రోళ్ల దుర్గయ్యకు 1978లో కేటాయించిన 24 గుంటల భూమిలో తనకు రావాల్సిన వాటా ఇవ్వడం లేదని చిన్న కుమారుడు ఎర్రోళ్ల పోచయ్య ఆరోపించాడు. భూమిలో ప్లాట్లు ఏర్పాటు చేసి, ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారని, వాటా అడిగినందుకు తనను బెదిరిస్తున్నారని పోచయ్య పేర్కొన్నాడు. ఈ విషయంపై పలుమార్లు అధికారులకు, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా పరిష్కారం లభించలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. భూమి కేటాయింపు పత్రాలు, రెవెన్యూ రికార్డులు, రిజిస్ట్రేషన్ వివరాలను పరిశీలించి



వాస్తవాలను నిర్ధారించాలని అధికారులను కోరాడు. భూమి హక్కులపై నెలకొన్న వివాదాన్ని సమగ్రంగా విచారించి, చట్టప్రకారం చర్యలు తీసుకుంటేనే బాధితుడి ఫిర్యాదుకు పరిష్కారం లభించే అవకాశం ఉంది.

# మాచర్ల మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థిగా..





**యెనుముల కేశవరెడ్డి సతీమణి సుష్మా రెడ్డికి అవకాశం ఇవ్వాలి**

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, మాచర్ల,

వెల్దుర్తి, అక్టోబర్ 13;

మాచర్ల మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థిగా డైనమిక్ లీడర్ యెనుముల కేశవ రెడ్డి సతీమణి యెనుముల సుష్మారెడ్డి కి ఇవ్వాలని వారికి మద్దతు తెలుపుతూ మంగళవారం ఉదయం 11 గంటలకు వై కే ఆర్ ఆధ్వర్యంలో మాచర్ల నుండి వెల్దుర్తి వరకు నిర్వహించిన ర్యాలీలో పాల్గొని వెల్దుర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ని కలిసి మాట్లాడారు. మాచర్ల పట్టణంలో ప్రజాదరణ కలిగిన నాయకుడు, అందరికీ సుపరిచితుడు వైకేఆర్ అని, వారి సతీమణి సుష్మా రెడ్డి కి మాచర్ల మున్సిపల్ చైర్పర్సన్ అభ్యర్థిగా సీటు వచ్చే విధంగా సహాయ, సహకారాలు అందించాలని, వై కే ఆర్ తో కలిసి ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి కి విజ్ఞప్తి చేసిన టిడిపి సీనియర్ నాయకులు, దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ మరియు దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి, పొన్నాల ప్రవీణ్ కుమార్, ఎం నాగేశ్వరరావు, గురజాల అప్పారావు ఎమ్మెల్యే ని కలిసిన వారిలో ఉన్నారు.

# శ్రీవారి వాహనసేవలో భక్తి పరిమళాలు.. జానపద కళల సందళ్లు



















**తొమ్మిది రాష్ట్రాల నుంచి 17 కళాబృందాలు.. 489 మంది కళాకారుల ప్రదర్శనలు**

**తిరుమల, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 13:**
తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో రెండో రోజైన మంగళవారం ఉదయం శ్రీ మలయప్పస్వామివారు చిన్నశేష వాహనంపై తిరుమాడ వీధుల్లో వైభవంగా విహరిస్తూ భక్తులకు దివ్యదర్శనమిచ్చారు. గోవింద నామస్మరణలు, మంగళవాయిద్యాలు, భక్తిగీతాల నడుమ సాగిన వాహనసేవ భక్తులను భక్తిపారవశ్యంలో ముంచెత్తింది. ఆంధ్రప్రదేశ్‌తో పాటు తొమ్మిది రాష్ట్రాలకు చెందిన 17 కళాబృందాల్లోని 489 మంది కళాకారులు తమ ప్రాంతీయ సంప్రదాయ కళారూపాలను ప్రదర్శించి భక్తులను విశేషంగా ఆకట్టుకున్నారు.

ఆకట్టుకున్న సంప్రదాయ జానపద కళారూపాలు

**తప్పెటగుళ్ల నృత్యం:**
ఉత్తరాంధ్రకు ప్రత్యేకమైన తప్పెటగుళ్ల నృత్యం లయబద్ధమైన అడుగులు, తప్పెట వాయిద్యాల ధ్వనులతో అలరించింది. ఈ ప్రదర్శన ఉత్తరాంధ్ర సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని చాటిచెప్పింది.

**థింసా నృత్యం:**
అరకులోయ గిరిజన ప్రాంతానికి చెందిన థింసా నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భుజాలపై చేతులు వేసుకుని వృత్తాకారంలో లయబద్ధంగా నృత్యం చేసిన గిరిజన కళాకారులు తమ ఐక్యతను, ఆనందోత్సాహాలను ప్రతిబింబించారు.

**కురత్తి నృత్యం:**
తమిళనాడుకు చెందిన కురత్తి నృత్యం జానపద కథలు, హావభావాలు, సంభాషణలతో తమిళ సంప్రదాయ కళావైభవాన్ని ఆవిష్కరించింది.

**కర్ణాటక జానపద కళలు:**
ఉడిపి, దక్షిణ కన్నడ ప్రాంతాలకు చెందిన కళాకారులు పాటలు, నృత్యాల సమ్మేళనంతో తమ ప్రాంతీయ జానపద సంప్రదాయాలను ప్రదర్శించి భక్తులను అలరించారు.

భక్తి.. సంస్కృతి.. భారతీయ కళావైభవం
శ్రీవారి వాహనసేవలో వివిధ రాష్ట్రాల కళాకారులు తమ సంప్రదాయ కళారూపాలను ప్రదర్శించడం ద్వారా భారతీయ సంస్కృతిలోని వైవిధ్యం, ఐక్యత, భక్తి సంప్రదాయాల గొప్పతనం ప్రతిబింబించాయి. స్వామివారి సేవలో కళలను ప్రదర్శించడం కళాకారులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందించగా, భక్తులకు కనులవిందైన సాంస్కృతిక వేడుకగా నిలిచింది.

# ఎల్-నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు హైదరాబాద్ కోర్ ఏరియాలో తాగునీటి సరఫరాకు పటిష్టమైన చర్యలు

**ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు**
**నీటిని 20 శాతం పొదుపు చేస్తే రోజుకు 80 ఎంజీడీల నీరు ఆదా**
**నీటి పొదుపుపై 60 రోజుల పాటు విస్తృత ప్రజా చైతన్య కార్యక్రమాలు**
**మల్లన్నసాగర్ నుంచి నవంబర్‌లో అదనంగా 20 ఎంజీడీల నీటి వినియోగానికి ఏర్పాట్లు**
**తాగునీటి సరఫరాకు నిధుల కొరత లేదు: ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 13:**
ఎల్-నినో పరిస్థితుల నేపథ్యంలో తాగునీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా హైదరాబాద్ కోర్ ఏరియాలో అన్ని ముందస్తు చర్యలు చేపట్టామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తెలిపారు. అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకుంటూ, ప్రభుత్వ చర్యలకు ప్రజలందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని జీహెచ్ఎంసీ, మల్కాజిగిరి (ఎంఎంసి), సైబరాబాద్ (సిఎంసి) మున్సిపల్ కార్పొరేషన్లలో తాగునీటి సరఫరా సన్నద్ధతపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ స్పెషల్ సిఎస్ దాన కిషోర్, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, జీహెచ్ఎంసీ, మల్కాజిగిరి, సైబరాబాద్ కార్పొరేషన్ల కమిషనర్లు ఆర్.వి. కర్ణన్, వినయ్ కృష్ణారెడ్డి, సృజనతో పాటు నీటిపారుదల, గ్రామీణ నీటి సరఫరా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ఎల్-నినో ప్రభావంతో రిజర్వాయర్లలో నీటి లభ్యత తగ్గినప్పటికీ, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగిస్తూ నగర ప్రజలకు తాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
నగరానికి అదనంగా 60 ఎంజీడీల నీటి వినియోగానికి ప్రణాళిక హైదరాబాద్ కోర్ ఏరియాకు ప్రధానంగా ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్, మంజీరా, కృష్ణా, గోదావరి నదుల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నామని, ఈ నీటి వనరుల పరిధిలో ప్రస్తుతం 560 ఎంజీడీల నీటి లభ్యత ఉందని వివరించారు.
నగర తాగునీటి అవసరాలను తీర్చేందుకు కృష్ణా నది నుంచి అదనంగా 15 ఎంజీడీలు, మిషన్ భగీరథ ద్వారా 20 ఎంజీడీలతోపాటు అదనంగా మరో 20 ఎంజీడీలు, ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌ల నుంచి మరో 5 ఎంజీడీల చొప్పున మొత్తం 60 ఎంజీడీల అదనపు నీటిని వినియోగించుకునేలా ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. మల్లన్నసాగర్‌లో 5 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని, అక్కడి నుంచి నగరానికి నీటిని తరలించే పైప్‌లైన్ నిర్మాణం నవంబర్‌లో పూర్తికానున్నందున, ఆ వనరు ద్వారా అదనంగా 20 ఎంజీడీల నీటిని వినియోగించుకునే అవకాశం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. గత ఏడాదితో పోలిస్తే గత రెండు మూడు నెలలుగా నగరంలో భూగర్భ జలమట్టాలు గణనీయంగా పడిపోయాయని, ఫలితంగా నీటి ట్యాంకర్లకు డిమాండ్ పెరిగిందన్నారు. శుద్ధి చేసిన నీటిని గృహేతర అవసరాలకు వినియోగించాలి
నగరంలోని గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్ మెంట్లలో ఏర్పాటు చేసిన మురుగునీటి శుద్ధి ప్లాంట్లు (ఎస్‌టీపీలు) పూర్తి స్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సిఎస్ సూచించారు. శుద్ధి చేసిన నీటిని గార్డెనింగ్ నిర్వహణ, వాహనాల శుభ్రత, ఇతర గృహేతర అవసరాలకు వినియోగించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు. శుద్ధి చేసిన నీటిని వినియోగించేందుకు ప్రత్యేకంగా గ్రీన్ ట్యాంకర్లను ఏర్పాటు చేస్తున్నట్లు జలమండలి అధికారులు సమావేశంలో వివరించారు.
మంజీరా, సింగూరు పరిధిలోని జిల్లాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు
మంజీరా, సింగూరు రిజర్వాయర్ల ద్వారా నీటిని పొందుతున్న మెదక్, నిజామాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ ప్రణాళికను అమలు చేయనున్నట్లు సిఎస్ తెలిపారు. ఆయా జిల్లాల్లో ఇప్పటికే బోరుబావులు, ఇతర నీటి వనరులను గుర్తించినట్లు పేర్కొన్నారు. తాగునీటి సరఫరాకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, అవసరమైన నిధులకు ఎలాంటి కొరత లేదని స్పష్టం చేశారు. ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందించేందుకు సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.
20 శాతం నీటి పొదుపుతో రోజుకు 80 ఎంజీడీల ఆదా
గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని మూడు కార్పొరేషన్లలో ప్రజలు కేవలం 20 శాతం నీటిని పొదుపుగా వినియోగించినా రోజుకు 80 ఎంజీడీల నీటిని ఆదా చేయవచ్చని ప్రధాన కార్యదర్శి తెలిపారు.
జలమండలి సరఫరా చేసే తాగునీటితో వాహనాలను కడగడం, నీటిని వృథా చేయడం వంటి చర్యలను కట్టడి చేయాలని అధికారులను ఆదేశించారు. నీటి పొదుపు, వృథా నివారణపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు 60 రోజుల పాటు విస్తృత స్థాయిలో ప్రచార, ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో సినిమా నటులు, ప్రముఖులు, సెలబ్రిటీలను భాగస్వాములను చేసి ప్రజలను చైతన్యవంతం చేయాలని తెలిపారు.
ప్రతి నీటి చుక్కను విలువైన వనరుగా భావించి పొదుపుగా వినియోగించడం ద్వారా ఎల్-నినో పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనవచ్చని, ఈ ప్రయత్నంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు పిలుపునిచ్చారు.

# అన్నపూర్ణాదేవి అవతారంలో కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు

**నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్: విశ్వనాథ్**



పేరూరు: గ్రామంలోని శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు అమ్మవారిని అన్నపూర్ణాదేవి అవతారంలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా గణపతి పూజ, అభిషేకం, కుంకుమార్చన, హోమ కార్యక్రమాలను అర్చకులు రామలింగేశ్వర శర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. అమ్మవారి దర్శనం కోసం గ్రామ ప్రజలు, మహిళలు, చిన్నారులు, పెద్దలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ యువజన ఉపాధ్యక్షులు కొండూరు శోభన్ బాబు, ధర్మపత్రి లక్ష్మీప్రసన్న, కార్తీక్, ముఖేష్ తమ కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
కనకదుర్గమ్మ అనుగ్రహం పొందేందుకు గ్రామానికి చెందిన 17 మంది భక్తులు మాలధారణ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు, పూజలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో పశువుల ప్రసాద్, బైరబోని శంకర్, గుండెగోని అంజయ్య, బియ్య మధు, బైరు మహేందర్, మహి కోటయ్య, సందీప్, దారం లింగయ్య, కాళ్ల సైదులు, మణి, అశోక్, పవన్ తదితర భక్తులు పాల్గొన్నారు.

# ఈ--వ్యర్థాల నిర్వహణపై ఎంసీఎల్ ప్రత్యేక చర్యలు

**స్పెషల్ క్యాంపెయిన్ 6లో భాగంగా 73 ప్రదేశాల్లో పరిశుభ్రత పనులు**




**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 13:**
ఎలక్ట్రానిక్ వ్యర్థాలను బాధ్యతాయుతంగా సేకరించి, రీసైక్లింగ్‌కు తరలించేందుకు మహానది కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ (ఎంసీఎల్) ప్రత్యేక చర్యలు చేపట్టింది. దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంపెయిన్ 6లో భాగంగా సంస్థ ప్రధాన కార్యాలయంతోపాటు కార్యకలాపాలు నిర్వహించే అన్ని ప్రాంతాల్లో ఈ--వ్యర్థాల నిర్వహణ, పరిశుభ్రత, పర్యావరణ అవగాహన కార్యక్రమాలను అమలు చేస్తోంది. ఈ కార్యక్రమం అక్టోబర్ 31 వరకు కొనసాగనుంది. నిరుపయోగంగా మారిన ఎలక్ట్రానిక్ వస్తువుల సేకరణకు సంస్థ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ప్రత్యేక కియోస్క్‌లు ఏర్పాటు చేశారు. సేకరించిన వ్యర్థాలను అధీకృత రీసైక్లింగ్ సంస్థల ద్వారా శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రధాన కార్యాలయం, ఇతర కార్యక్షేత్రాల్లోని ఉద్యోగులు ఈ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈ--వ్యర్థాలను సక్రమంగా పారవేయకపోతే నేల, నీరు కలుషితమవడంతోపాటు మానవ ఆరోగ్యం, పర్యావరణానికి హాని కలుగుతుందనే అంశాలపై ఉద్యోగులు, సమీప సమాజాలకు అవగాహన కల్పిస్తున్నారు. కార్యక్రమం అమలు తొలి వారంలో గుర్తించిన 240 ప్రదేశాల్లో 73 ప్రదేశాలను శుభ్రపరిచారు. మొత్తం 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణాన్ని శుభ్రపరచాలనే లక్ష్యానికి గాను 3,06,663 చదరపు అడుగుల్లో పరిశుభ్రత పనులు పూర్తయ్యాయి. అలాగే 600 మెట్రిక్ టన్నుల స్క్రాప్‌ను తొలగించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. భారీ గనుల యంత్రాలకు సంబంధించిన 350 బ్యాటరీలను స్క్రాప్‌గా విక్రయించడం ద్వారా ఆదాయం సమకూరింది. కార్యాలయ పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, బాధ్యతాయుత ఈ--వ్యర్థాల నిర్వహణకు సంస్థ కట్టుబడి ఉందని ఎంసీఎల్ తెలిపింది. వనరులను సమర్థంగా వినియోగిస్తూ పరిశుభ్రమైన, సుస్థిర భవిష్యత్తు సాధించేందుకు ఈ కార్యక్రమం తోడ్పడుతుందని పేర్కొంది.

# విమాన ప్రయాణంలో పోస్టుకార్డుల పలకరింపు

**ఇండియా పోస్ట్, ఇండిగో సంయుక్తంగా 'డిజిటల్ డీటాక్స్' కార్యక్రమం**

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 13:**




డిజిటల్ ప్రపంచంలో చేతిరాత లేఖల ఆనందాన్ని మళ్లీ పరిచయం చేసేందుకు ఇండియా పోస్ట్, ఇండిగో విమానయాన సంస్థ వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించాయి. జాతీయ తపాలా వారోత్సవాల్లో భాగంగా అక్టోబర్ 12న తపాలా బిళ్లల సేకరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని 'డిజిటల్ డీటాక్స్' కార్యక్రమాన్ని చేపట్టాయి. సుమారు 30 వేల అడుగుల ఎత్తులో విమాన ప్రయాణం చేస్తున్న ప్రయాణికులను డిజిటల్ పరికరాలకు కొంత విరామమిచ్చి, తమ ఆలోచనలను పోస్టుకార్డులపై రాసేందుకు ప్రోత్సహించారు. ఆత్మీయులకు చేతిరాత సందేశాలు రాయడం ద్వారా అనుబంధాలను బలోపేతం చేసుకోవాలనే ఉద్దేశంతో కేంద్ర సమాచార మంత్రిత్వ శాఖ పరిధిలోని తపాలా శాఖ ఈ కార్యక్రమాన్ని ఇండిగో సహకారంతో నిర్వహించింది. తెరలతో గడిపే సమయానికి విరామమిస్తూ, మనసులోని భావాలను కాగితంపై వ్యక్తీకరించే అవకాశాన్ని ప్రయాణికులకు కల్పించారు. చేతిరాత లేఖల ప్రత్యేకతను గుర్తుచేస్తూ, మానవ సంబంధాల్లో ఆత్మీయతను పెంపొందించడం ఈ కార్యక్రమం లక్ష్యం. జాతీయ తపాలా వారోత్సవాలు అక్టోబర్ 9 నుంచి 15 వరకు కొనసాగుతున్నాయి.

# లలిత కళా తోరణంలో నాలుగో రోజు నానబియ్యం బతుకమ్మ వేడుకలు:

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 13:** తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న బతుకమ్మ వేడుకల్లో భాగంగా నాలుగో రోజు హైదరాబాద్‌లోని పబ్లిక్ గార్డెన్స్‌లో ఉన్న లలిత కళా తోరణంలో "నానబియ్యం బతుకమ్మ" వేడుకలను నిర్వహించారు.

ఈ వేడుకల్లో తెలంగాణ సమృద్ధమైన పుష్ప, సాంస్కృతిక వారసత్వం ప్రతిబింబించింది. మహిళలు సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం భక్తి, ప్రకృతి ప్రేమ, సామాజిక ఐక్యత స్ఫూర్తిని ప్రతిబింబించింది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ (నిథమ్ ) నిర్మాణ్ సంస్థ ప్రతినిధులు కూడా వేడుకల్లో పాల్గొని ఉత్సవ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు. తెలంగాణ ప్రత్యేక సాంస్కృతిక సంప్రదాయాలను పరిరక్షించి, ప్రోత్సహించడంతో పాటు, వాటిని రాష్ట్ర పర్యాటక అనుభవంలో అంతర్భాగంగా ప్రదర్శించేందుకు పర్యాటక శాఖ 2026 అక్టోబర్ 10 నుంచి 18 వరకు ఈ వేడుకలను నిర్వహిస్తోంది.









# రవీంద్రభారతిలో నాలుగవ రోజు 'నాన బియ్యం బతుకమ్మ' వేడుకలు











**తెలంగాణ జీవన విధానానికి, ప్రకృతి ఆరాధనకు నిదర్శనం బతుకమ్మ -**

**-శాఖ సంచాలకులు ఏనుగు నరసింహారెడ్డి**

**రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్ అక్టోబర్ 13 :** తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలు రవీంద్రభారతిలో మంగళవారం నాలుగవ రోజు నాన బియ్యం బతుకమ్మ పేరిట అత్యంత వైభవంగా సాగాయి. ఈ వేడుకల్లో మహిళలు డప్పులతో సప్పుడుతో పాల్గొని, రంగురంగుల తంగేడు, గునుగు పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ కోలాటాలు ఆడుతూ, సాంప్రదాయ పాటలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా.ఏనుగు నరసింహారెడ్డి ఐఏఎస్ హాజరై ప్రసంగించారు. ప్రకృతితో మమేకమై, పూలనే దైవంగా భావించి పూజించే అరుదైన సాంస్కృతిక మహోత్సవం బతుకమ్మ అని ఆయన కొనియాడారు. "మన సంస్కృతి, సాంప్రదాయాలు మరియు మానవీయ విలువలను తరతరాలకు అందించడంలో ఈ పండుగ కీలక పాత్ర పోషిస్తుంది. సమిష్టితత్వానికి, తెలంగాణ ఆత్మగౌరవానికి బతుకమ్మ వేడుకలు ప్రతీకగా నిలుస్తాయి" అని పేర్కొన్నారు.

నానబెట్టిన బియ్యం, బెల్లం నైవేద్యంగా సమర్పించే ఈ నాలుగో రోజు సంబరాల్లో మహిళలతో పాటు చిన్నారులు, కళాకారులు, వివిధ సేవా సంస్థల ప్రతినిధులు విశేషంగా పాల్గొని భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య వేడుకలను జరుపుకున్నారు.

ఈ కార్యక్రమంలో శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# రాధా రాణి బృందం మధుర గీతాల మాల



**హైదారాబాద్ , ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 13:** ప్రఖ్యాత సినీ గీత రచయిత డాక్టర్ సి నారాయణ రెడ్డి రచించిన ఎన్నో గీతాలను రాధా రాణి సహా గాయనీ గాయకులతో కలిసి పాడి శ్రోతల ను పులకితుల చేశారు శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై రాధా రాణి ఆర్ట్స్ అండ్ మ్యూజికల్స్ నిర్వహణలో వరాల తెలుగు ఒకటేనన్న శీర్షికన సినారె మధుర సినీ గీతాల మాల గా జరిగింది ముఖ్య అతిథిగా పాల్గొన్న వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు మాట్లాడుతూ రాధా రాణి గళం లో మాధుర్యం ఉందని ఆమె సుశీల జానకి లీల వంటి నేపథ్య గాయనీ మణులు స్వరం బాగా అనుకరించగలదు అని అభినందించారు ప్రముఖ గాయకుడు త్రినాథ రావు శుభాకాంక్షలు తెలిపారు

# కేంద్ర సమాచార ప్రసార శాఖ సహాయ మంత్రి ఎల్. మురుగన్ రాజీనామా



**ఊహాగానాలు ఊతం**

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 13 :** కేంద్ర మంత్రివర్గంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ

ఊహాగానాల నడుమ కేంద్ర సమాచార ప్రసార శాఖ సహాయ మంత్రి ఎల్. మురుగన్ తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. తమిళనాడులో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తనను పూర్తిగా రాష్ట్ర రాజకీయాలకే పరిమితం చేయాలని ఆయన ప్రధాని నరేంద్ర మోదీని కోరారు.

ప్రధాని మోదీకి తన రాజీనామా లేఖను సమర్పించిన ఎల్. మురుగన్.. కేంద్ర కేబినెట్‌లో తనకు అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తమిళనాడులో పార్టీని క్షేత్రస్థాయిలో సంస్థాగతంగా శక్తివంతం చేయడమే తన ముందున్న ఏకైక లక్ష్యమని స్పష్టం చేశారు. రాబోయే రాజకీయ పరిణామాలు, ఎన్నికల వ్యూహాల నేపథ్యంలో తమిళనాడులో బీజేపీ జెండాను ఎగరవేయడానికి, పార్టీని గ్రామస్థాయిలో ప్రజలకు చేరువ చేయడానికి రాష్ట్ర బాధ్యతలపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాలని ఆయన భావిస్తున్నట్లు సమాచారం. తనకు కేంద్ర కేబినెట్‌లో మంత్రిగా పనిచేసే అవకాశం ఇచ్చినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి, జాతీయ నాయకత్వానికి మురుగన్ ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో తాను సంతృప్తికరంగా పనిచేశానని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి పదవికి వీడ్కోలు పలికిన ఎల్. మురుగన్ త్వరలోనే పూర్తిగా తమిళనాడు రాష్ట్ర రాజకీయాల్లోకి వెళ్లి పార్టీ బలోపేతం కోసం సుడిగాలి పర్యటనలు చేయనున్నట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA. www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136